28-01Pg1exHMNWJQE.qxd:28-01Pg1exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 360 పేజీలు: 14 వెల: 6.50

సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం 5లో
15 గ్యారెంటీలతో ఆప్ తుది మేనిఫెస్టో

# ప్రజలే ముందు.. అదే ప్రభుత్వ ధ్యేయం

## పింఛన్ల పంపిణీ, 'దీపం' అమలు, అన్న క్యాంటీన్లు, ఇసుక సరఫరా, దేవాలయాల సేవలపై నేరుగా సమాచార సేకరణ

## పలు పథకాల్లో సిబ్బంది, ఉద్యోగుల నిర్లక్ష్యంపై సర్వేల్లో ఫిర్యాదులు

### ఆస్పత్రులు, వైద్యుల సేవపై 35 శాతం అసంతృప్తి: సమీక్షలో సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై సమీక్ష చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** 'ప్రజలే ముందు' (పీపుల్‌ఫస్ట్)అనే విధానంలో ప్రజల జన అభిప్రాయాలు, అంచనాలమేరకు ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రభుత్వ సేవలపై నేరుగా లబ్ధిదారులు ఏమంటున్నారు అనే అంశంపై ఐవిఆర్ఎస్‌తో పాటు వివిధ రూపాల్లో సర్వేలు నిర్వహించారు. ఈ సర్వే రిపోర్టుల ఆధారంగా సిఎం శాఖల వారీగా అధికారులతో చర్చించారు. నివేదికల పరిధిలో తీసుకున్న చర్యలపైన సిఎం చంద్రబాబు నివేదికల్లో సమగ్ర సమాచారం ఉండాలని వ్యాఖ్యానించారు.ఎవరు ఏం చెప్పినా లబ్ధిదారుల మాటే ఫైనల్ అని, ప్రజలు క్షేత్ర స్థాయి నుంచి ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌నే ప్రామాణికంగా తీసుకుంటామని అధికారులకు సిఎం స్పష్టం చేశారు. కొన్ని శాఖల్లో కింది స్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి వరకు విధానాల అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వడంపై సిఎం సంతోషం వ్యక్తం చేశారు. ఆ శాఖల్లో బెస్ట్ ప్రాక్టీసెస్ వల్ల ఈ ఫలితాలు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇదే సమయంలో కొన్ని శాఖల్లో 7 నెలల కాలంలో అనుకున్న స్థాయిలో మార్పు రాకపోవడంపై సిఎం లోతుగా సమీక్షించారు. కారణాలు తెలుసుకుని దానికి అనుగుణంగా మార్పులు తేవాలని అధికారులకు సూచించారు. మొత్తం 10 అంశాల్లో నిర్వహించిన సర్వేల ఆధారంగా సమీక్ష నిర్వహించిన సిఎం.. ప్రభుత్వ సేవల్లో వేగం, నాణ్యత పెరగాలని, పథకాల పంపిణీలో 1 శాతం కూడా అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు విషయంలో ప్రజల నుంచి సేకరించిన అభిప్రాయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకాల లబ్ధిదారుల నుంచి నేరుగా సేకరించిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల పనితీరుపై అధికారులతో సిఎం చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులపై వచ్చిన ఫీడ్ బ్యాక్‌పై అధికారులు చంద్రబాబుకు నివేదిక అందించారు. పింఛన్ల పంపిణీ, దీపం పథకం అమలు, అన్న క్యాంటీన్ నిర్వహణ, ఇసుక సరఫరా వంటి పథకాలు, పాలసీలపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపైనా చంద్రబాబు ఆరా తీశారు.

ప్రభుత్వానికి సంబంధించిన ఏడు శాఖల్లో >>2

# అమరావతిలో భారీ క్రికెట్ స్టేడియం!

## దేశంలోనే అతి పెద్దదిగా నిర్మాణం

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ - ఎసిఎ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈవార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోంది. ఎపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. >>2

# గిరిజన ప్రాంతాల్లో కొత్త సచివాలయాలు!

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గిరిజన ప్రాంతాల్లో కొత్త సచివాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గ్రామవార్డు సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా గిరిజన ప్రాంతాల్లో అవసరమైన చోట మిగులు సిబ్బందితో కొత్త సచివాలయాలు ఏర్పాటు చేయనున్నారు. 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలోని ఆవాస ప్రాంతాలను తొలగించి సమీప సచివాలయాల్లో చేర్చనున్నారు.జనాభా ఆధారంగా సచివాలయాలను ప్రభుత్వం మూడు విభాగాలుగా విభజించాలని నిర్ణయించింది. వీటిల్లో ఉద్యోగులు కనిష్ఠంగా ఆరుగురు, గరిష్ఠంగా ఎనిమిది మంది ఉండేలా హేతుబద్ధీకరించేందుకు సచివాలయాల శాఖ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన జీవో విడుదలైంది. హేతుబద్ధీకరణతో మిగులు ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖల అవసరాలను బట్టి వినియోగించుకుంటారు.జిల్లా స్థాయి కమిటీదే ఈ విషయంలో తుదినిర్ణయం. సచివాలయాల్లో సంక్షేమ పథకాల అమలును ఇప్పటివరకు పర్యవేక్షించిన డివిజనల్ స్థాయి అభివృద్ధి అధికారులకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్న అంశంపై మార్గదర్శకాలు విడుదల కానున్నాయి, నాలెడ్జి హబ్‌లుగా సచివాలయాలనుతీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. నైపుణ్య అభివృద్ధి, డిజి >>2



# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో లేను..

## -స్పష్టం చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** పార్టీ నియమావళిని అనుసరించి త్వరలోనే జాతీయ కార్యవర్గ ఏర్పాటు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీకి ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనకు ఏ బాధ్యతలు ఇచ్చినా, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పుకొచ్చారు. తాను పార్టీకి ఏ రోజు చెడ్డ పేరు తీసుకురాలేదని, పాదయాత్రలో కూడా పార్టీకి చెడ్డపేరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నానని లోకేష్ చెప్పారు. క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని తన లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు.

పార్టీని సంస్థగతంగా బలోపేతం >>2

# అప్పులన్నీ ఏమయ్యాయి?

> రుణాలు 16.5% పెరుగగా, ఆదాయం 9.8%కి తగ్గింది
>
> గత ప్రభుత్వం డబ్బంతా దుబారా చేసింది
>
> ఆర్థిక వనరులన్నీ నాశనం చేశారు.
>
> 22-23 నీతి ఆయోగ్ నివేదికపై చర్చించిన సిఎం చంద్రబాబు
>
> బీహార్ కంటే ఎపిని అధ్వాన్నం చేశారని వ్యాఖ్య

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయంలో ఇష్టం వచ్చినట్లు అప్పులు తెచ్చారని సిఎం చంద్రబాబు తీవ్ర స్దాయిలో ధ్వజమెత్తారు. తెచ్చిన ఆ రుణ మొత్తాలకు ఎక్కడికి పోయాయో లెక్కడొక్కాలేదని విమర్శించారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారంఎపి డెబిట్ సస్టెయినబిలిటీలో సున్నా స్థాయిలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో అప్పుల కోసం విశాఖలో ఎమ్మార్వో కార్యాలయం కూడా తాకట్టు పెట్టారని విమర్శించారు. నీతి ఆయోగ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కోసం రూపొందించిన నివేదికలో ఏపీ అట్టడుగు స్థానంలో ఉందన్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై సిఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025 నివేదికపైనా చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**అప్పులన్నీ ఏం చేశారో తెలియదు:**

2022-23లో రాష్ట్రంలో ఆర్థిక వనరులు దారుణంగా దెబ్బతిన్నాయని, అసలు మూలధన వ్యయం చేయలేదని ఆరోపించారు. ఆరోగ్యం, విద్య తదితర సామాజిక అంశాలలో ఎక్కడా మూలధన వ్యయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆర్థికాభివృద్ధిలోనూ ఆర్థిక వనరులు నాశనం చేశారని మండిపడ్డారు. తెచ్చిన అప్పులన్నీ ఏం చేశారో తెలియని పరిస్థితి ఉందన్నారు. 2022-23లో 67 వేల కోట్లు అప్పులు తెచ్చారని, కానీ ఆ రుణంలో కనీస స్థాయిలోకూడా అభివృద్ధి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదని విమర్శించారు. వచ్చిన డబ్బులతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం దుబారా మాత్రమే చేసిందని దుయ్యబట్టారు. రాష్ట్ర ఆదాయం కూడా 17.1 శాతం నుంచి 9.8 శాతానికి తగ్గిపోయిందని, అప్పులు 16.5 శాతం మేర పెరిగాయని చెప్పారు.

వడ్డీలు కట్టే మొత్తం కూడా 15 శాతం మేర పెరిగాయన్నారు. ఇవి కాకుండా వైఎస్సార్సీపీ హయాంలో ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా పెద్ద మొత్తంలో జరిగాయని తెలిపారు. ఎక్కువ వడ్డీకి అప్పులు తేవడం, మూలధన వ్యయం లేకపోవడం, పన్నులు పెంచడం లాంటి వివిధ అంశాల కారణంగా ఏపీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022-23లో కేవలం 7,244 కోట్లు మాత్రమే మూలధన వ్యయం చేశారని, జీఎస్‌డీపీలో ఇది కేవలం 0.5 శాతం మాత్రమే అని వివరించారు. ఒక్క జలవనరుల ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 2014-19తో పోలిస్తే గత ఐదేళ్లలో మూలధన వ్యయం 60 శాతం మేర తగ్గిపోయిందన్నారు. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్‌లో ఎపా 18వ ర్యాంకులో ఉందన్నారు. 2022- 23 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక పరిస్థితిపై నీతి అయోగ్ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. స్టేట్ ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025 నివేదికపై సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. తొలిసారిగా నీతి ఆయోగ్ నివేదిక ఇచ్చిందని తెలిపారు. నాయకుల అసమర్థత కారణంగా ప్రజలకు, రాష్ట్రానికి ఇబ్బందులు ఎదురవుతాయని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందని >>2

# ఆదాయం పన్నులో భారీ మార్పులు!



## కొత్త బడ్జెట్‌లో పాత పన్ను విధానాలకు స్వస్తి!

### వేతన జీవులకు ఊరట కలిగే అంశాలు ఉండొచ్చంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఫిబ్రవరి 1 సమీపిస్తున్న వేళ బడ్జెట్‌పై మధ్యతరగతిలో అంచనాలతో పాటు ఊహాగానాలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇచ్చేందుకు పన్ను మినహాయింపులు కల్పిస్తారని, తద్వారా వేతన జీవులకు ఊరటకల్పిస్తారన్న అంచనాలు ఉన్నాయి. అది శ్లాబుల రూపంలోనా? స్టాండర్డ్ డిడక్షన్ రూపంలోనా అన్నవి ప్రస్తుతానికి ఊహాగానాలు మాత్రమే. ఇదే సమయంలో ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త ప్రచారం ఒకటి తెరపైకి వచ్చింది. ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానం రద్దుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న ప్రచారం ఊపందుకుంది. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి.

వ్యక్తిగత ఆదాయపు పన్నుకుసంబంధించి ప్రస్తుతం కొత్త, పాత పన్ను విధానాలు అమలవుతున్నాయి. 2020 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. కొత్త విధానం తీసుకొచ్చినప్పటి నుంచి పాత పన్ను విధానంలో ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేపట్టలేదు. శ్లాబుల మార్పు, ప్రాథమిక పన్ను మినహాయింపు పరిమితి పెంపు, స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు వంటి మార్పులన్నీ కొత్త పన్ను విధానంలోనే చేపట్టారు. కొత్త పన్ను విధానంవైపు ఎక్కువ మందిని ఆకర్షించడం దీని ముఖ్య ఉద్దేశం. దీన్నిబట్టి ప్రభుత్వ వైఖరి ఏంటన్నది చూసేవారికి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలోనే ఈసారి బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మార్పులు చేయడంతోపాటు పాత పన్ను విధానానికి స్వస్తి పలికే విషయంపైనా ఏదో ఒక ప్రకటన ఉండవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

అయితే పాత పన్ను విధానం తొలగింపు అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్లు, నిపుణుల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమకేదీ సరైన విధానమో లెక్కించి ఎంచుకోవడం క్లిష్టతరమైన వ్యవహారమని, కాబట్టి సులువుగా లెక్కించి ఫైల్ చేసేందుకు వీలున్న కొత్త పన్ను విధానమే కొనసాగించడం మేలని టాక్స్ నిపుణుడొకరు అభిప్రాయపడ్డారు. కొత్త పన్ను విధానానికి మరల్చాలంటే ఇంకొన్ని మార్పులు అవసరం అని అభిప్రాయపడ్డారు. అయితే ఒకేసారి పాత పన్ను విధానం రద్దు చేస్తే రియల్ ఎస్టేట్ రంగంతో పాటు పన్ను ఆదా పథకాలపై ప్రభావం పడుతుందని >>2

# బిపిఎల్ కుటుంబాలకే ఉచిత ఇంటి స్థలం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు (బిపిఎల్)కే ఉచిత ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వివిధ అర్హత నిబంధనలు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. పదేళ్ల కాలపరిమితలో ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించేఆలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్లు తెలిపింది. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్లలోగా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. లబ్దిదారులకు రాష్ట్రంలో ఎక్కడా ఇంటిస్థలం, సొంతిల్లు ఉండకూడదని నిబంధన విధించింది. కేంద్ర, రాష్ట్ర గృహనిర్మాణ పథకాల్లోనూ లబ్దిదారుగా ఉండకూడదని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# వివాదాలు, విభేదాలు వద్దు



## జనసేన శ్రేణులకు డిప్యూటీ సిఎం పవన్ బహిరంగ లేఖ

### కూటమి అంతర్గత విషయాలపై ప్రతిస్పందించకండి

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బహిరంగ లేఖ రాశారు. పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో దాన్ని పోస్ట్ చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపిలతో కూడిన ఎన్డీయే సాధించిన ఘనవిజయం చరిత్రాత్మకమని చెప్పారు. ఇది కేవలం కూటమి బలం మాత్రమే కాదని, ఐదేళ్ల వైఎస్సార్సీపీ నిరంకుశ పాలనలో అవినీతి, సంఘ విద్రోహ చర్యలు, చట్టసభల్లో వారి జుగుప్సాకర వ్యవహార శైలి, శాంతిభద్రతల వైఫల్యం కారణమని అన్నారు. అదేవిధంగా అభివృద్ధికి తావులేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం పాల్జేసి అప్పుల ఎపిగా మార్చటం పట్ల ప్రజలు విసుగెత్తిన ఫలితమే ఈ విజయమని తెలిపారు. ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వం, స్థిరమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

రాష్ట్ర పరిపాలనను, అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అనుభవం కలిగిన, భావితరాల గురించి ఆలోచించే నేతలు కలిసి రావడంతో కూటమి పట్ల నమ్మకంతో ప్రజలు 164 స్థానాల్ని ఎన్డీయేకు ఇచ్చారన్నారు. ఈ విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతగా భావించామని చెప్పారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో, సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎపి సర్కార్ అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని వెల్లడించారు. గత 7 నెలల్లో రూ.3 లక్షల కోట్లకు పైగా >>2

# వచ్చే 3న మునిసిపల్ చైర్‌పర్సన్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఖాళీగా ఉన్న ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, డిప్యూటీ మేయర్ల ఎంపిక కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 30లోగా ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. వచ్చే నెల మూడో తేదీన పరోక్ష పద్ధతిలో ఎన్నిక జరగనుంది. తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, పార్వతీపురం పాలకొండ మున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్‌ల కోసం ఎన్నిక చేపట్టనున్నారు.శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం, ఏలూరు జిల్లా నూజివీడు, కాకినాడ జిల్లా తుని, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ ఛైర్ పర్సన్‌ల కోసం ఎన్నిక జరగనుంది. అయితే నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో రెండు వైస్ చైర్మన్లకు ఎన్నిక జరుగుతుంది.ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేశారు.

# జగన్‌కు 'సుప్రీం'లో స్వల్ప ఊరట

## రఘురామ పిటిషన్ డిస్మిస్



**విజయవాడ,జనవరి 27,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనపై ఉన్న కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జగన్ >>2

# రాజధాని గ్రామాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంపులేదు

## - మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



**సచివాలయం,జనవరి 27,ప్రభాతవార్త :** ఫిబ్రవరి 1నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమల్లోకి వస్తాయని,దీనికి సంబంధించి ఇప్పటికే సుదీర్ఘ కసరత్తు చేశామని రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెలిపారు. రాష్ట్రంలో గ్రోత్ సెంటర్లుగా ఉండి మార్కెట్ విలువ 10రెట్లు ఆదనంగా ఉన్న ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయని చెప్పారు.భూవివాదాలకు సంబంధించి సమగ్రంగా అధ్యాయనం చేసేందుకు 22ఏ భూములు,596 జీవోలతోపాటు మరో నాలుగు అంశాలపై కలెక్టర్లతో కమిటీలు నియమించనున్నట్లు చెప్పారు.యువగళం ప్రభావంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా లోకేష్ సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ నాయకులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.గత 7నెలల కాలంలోనే ఆరు లక్షల కోట్ల రూపాయల >>2

అందరికీ ఇళ్లు కార్యక్రమంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల 2లో

28-1pg2exHMNWJQE.qxd:28-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:21 AM Page 1





రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 'ఎట్‌హోం'లో ముర్ముతో పాటు ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ తదితరులు

# వివాదాలు, విభేదాలు వద్దు

>> పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని పవన్ కల్యాణ్ వివరించారు. మారుమూల గ్రామాల్లో నాణ్యమైన రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. ఎన్నికల హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. వీటన్నింటికీ కారణం 5 కోట్ల ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు 25 ఏళ్ల భవిష్యత్ అందించాలనే సంకల్పమేనని స్పష్టంచేశారు. ఐదు కోట్ల మంది ఆశల్ని నెరవేర్చాలనే లక్ష్యంతో, 2047 నాటికి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనలో 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా కలిసికట్టుగా పనిచేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ చేయిచేయీ కలిపి నడవాల్సిన అవసరముందని పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఏ రోజూ పదవుల కోసం రాజకీయం చేయలేదని చెప్పారు. భవిష్యత్‌లోనూ చేయనని స్పష్టంచేశారు. కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడవడం, వారికి అండగా నిలబడడం, పుట్టిన నేలను అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రమే తనకు తెలుసని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. మార్చి 14న జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్ లక్ష్యాలను గురించి సమగ్రంగా చర్చించుకుందామని పవన్ కల్యాణ్ లేఖలో తెలిపారు.

# ఫిబ్రవరి 2న తెలుగు గజల్ రచన- సవాళ్లపై జూమ్ అంతర్జాల సదస్సు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** గజల్ సాహితీ ప్రక్రియ తెలుగు గజల్ రచన- సవాళ్ళు జూమ్ అంతర్జాల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఫిబ్రవరి2న నిర్వహిస్తున్నట్లు ఆంధ్రసారస్వత పరిషత్.గజల్ ,చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.మధ్యాహ్నం 3గంటలకు జూమ్ విధానంలో ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు. గజల్ కవులు కోరుప్రోలు మాధవరావు,ఆర్వీఎస్ఎస్ శ్రీనివాసరావు (మహారాష్ట్ర), మేఘాలయకు చెందిన ప్రముఖ హిందీ.ఉర్దూ గజల్ కవిరవికాంత్ అన్‌మోల్ ఈ సదస్సులో కవులతో ముఖాముఖి సంభాషణ చేస్తారు.గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సును డాక్టర్ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు ప్రారంభిస్తారు. డాక్టర్ తటవర్తి రాజగోపబాలం, రసరాజు, డాక్టర్ ఎంబిడి శ్యామల.డాక్టర్ ముకుంద సుబ్రమణ్యశర్మ గౌరవ అతిధులుగా పాల్గొంటారు.వివరాల కోసం 9247272066ను సంప్రదించాలి.

# యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం: మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ 2019లో బ్లూమీడియా పత్రిక సాక్షిలో తనపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. దీనిపై తాను సాక్షి పత్రిక యాజమాన్యానికి లీగల్ నోటీసులు ఇచ్చానన్నారు. సాక్షి పత్రిక పదేపదే అబద్దాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నానని లోకేష్ తెలియజేశారు. ఎన్నిసార్లైనా తాను కోర్టుకు వస్తానని, మంత్రి హోదాలో వచ్చిన తాను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, తన సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వ డబ్బుతో కొనలేదని, ప్రభుత్వంపై ఆధారపడకూడదని తన తల్లి నేర్పించారుని లోకేష్ వివరించారు. ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను. అని లోకేష్ స్పష్టం చేశారు. తాను ప్రజలకు దగ్గరగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నానని, యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటానని లోకేష్ తెలియజేశారు. అమర్ నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. చంద్రబాబు 1997 నుంచి దావోస్‌కు వెళ్తున్నారు. దావోస్‌లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలైర్ మిట్టల్‌తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు.. డైరెక్ట్‌గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారికి అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలియజేశారు. గతంలో దావోస్‌లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారు అంటే గత ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం లేదని అర్థం అవుతోందని లోకేష్ అన్నారు. ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్‌ను వారి పెవిలియన్‌కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుందని మంత్రి లోకేష్ వివరించారు. విశాఖలో టీసీఎస్‌కు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్‌లో హామీ ఇచ్చాను. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వలన తాము మాట్లాడగలుగుతున్నామని లోకేష్ చెప్పారు.

# కృతిమ మేధో సంపత్తిని ప్రజలందరికి అందుబాటులోకి తెస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నింటిని గమ నించాల్సిన అవసరం ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఇందుకు అనుగుణంగా సాంకేతికంశాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను వినియోగించుకోవాలన్నారు.దీనిని అతి కీలకంశంగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధో) ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సచివాలయంలో ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్దఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించ వచ్చున్నారు ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగాచేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా... ఉంటే ఎందుకున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి రియల్ టైమ్ లో విశ్లేషించాలన్నారు.

15 నుంచి 20 శాతం మధ్య వృద్ధి సాధనే కీలకంగా ప్రభుత్వ శాఖలన్నీ పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖలు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుని పనితీరు మెరుగుపరచుకోవడం ద్వారా ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. గూగుల్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, ప్రభుత్వ శాఖలు ఆర్టీజీఎస్‌తో తమ డేటాను అనుసంధానం చేస్తే దాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా విశ్లేషించి ఆయా ప్రభుత్వ శాఖల్లో అమలు చేయదగ్గ విషయాలను గూగుల్ సంస్థ సూచిస్తుందని తెలిపారు.

# అప్పులన్నీ ఏమయ్యాయి?

>> వ్యాఖ్యానించారు. అభివృద్ధికి నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక సామాజిక విధ్వంసంపై 7 శ్వేతపత్రాలు కూడా విడుదల చేశామన్నారు. స్వర్ణాంధ్ర 2047 గమ్యాల్లో భాగంగా 15 శాతం వృద్ధిరేటు కోసం ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. తద్వారా 2047 నాటికి తలసరి ఆదాయం 58,14,916కు చేరుతుందని చెప్పారు. ఫైనాన్స్ కమిషన్ నిధులు 1400 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. ఇప్పటి వరకూ 6,33,568 కోట్ల రూపాయలు మేర పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 4.10 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. గత ఐదేళ్లలో తాము ఊహించిన దానికంటే ఎక్కువ విధ్వంసం జరిగి, రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. తాము గతంలో చెప్పిందే ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించిందన్నారు. నష్ట పోయిన రాష్ట్రానికి వెంటిలేటర్ తీసినా ఇంకా గాడిన పడలేదన్నారు. వృద్ధిరేటు సాధిస్తే ఆదాయం పెరుగుతుంది, అప్పులు తగ్గించుకునే పరిస్థితి ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తెచ్చారని, అందుకే డెబిట్ రీ షెడ్యూల్‌కు వెళ్తున్నట్లు తెలిపారు. ఆర్థిక రంగంలో సుస్థిరత వస్తేనే రాష్ట్రం గాడిన పడుతుందన్నారు.

దేశంలోని 18 పెద్ద రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను నీతి ఆయోగ్ నివేదిక విశ్లేషించింది. 2022-2023 నాటికి ఉన్న ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ఆర్థిక ఆరోగ్య సూచీ2025ను వెలువరించింది. కొన్ని ఆర్థిక ప్రమాణాలను ఎంచుకుని వివిధ విభాగాల్లో రాష్ట్రాలకు మార్కులు ఇచ్చింది. ఐదు కీలకాంశాలు, మరో తొమ్మిది సంక్షేమ అంశాలను లోతుగా పరిశీలించి ఈ మార్కులు కేటాయించింది. వాటి సగటు ఆధారంగా ర్యాంకులివ్వగా, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో నిలిచింది.

**బిహార్ కన్నా ఎపి పతనం**

ఆర్థిక ఆరోగ్య సూచీ2025లో ఒడిసా 67.8 స్కోర్‌తో మొదటి స్థానంలో ఉంటే ఎపి 20.9 స్కోర్‌తో అట్టడుగున ఉంది. మన రాష్ట్రం కంటే ఒడిస్సా 3 రెట్లు అధికంగా ఉంది. గతంలో బీహార్‌తో పోల్చేవాళ్లం... కానీ బీహార్ కూడా ఎపి కంటే ఆర్థికంగా బాగుంది. గత ప్రభుత్వం అప్పు తీసుకుని తిరిగి చెల్లించే పరిస్థితి రాష్ట్రానికి లేకుండా చేసింది. బ్యాంకులు, రుణాలిచ్చే సంస్థలు రాష్ట్రానికి డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే గత ప్రభుత్వం ఎమ్మార్వో కార్యాలయాలు, ప్రభుత్వ భూములు తనఖా పెట్టింది. మద్యం ఆదాయాన్ని చూపించి అప్పులు తీసుకొచ్చింది. ప్రజల ఆస్తులను ఇష్టానుసారంగా తాకట్టు పెట్టారు. నీతి ఆయోగ్ ఈ సర్వేను మన రాష్ట్రాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేయలేదు, దేశ ఆర్థిక స్థితిని తెలుసుకునేందుకు చేసింది.

# అమరావతిలో భారీ క్రికెట్ స్టేడియం!

>> గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా వనరుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.

దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఎసిఎ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బిసిసిఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన.. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి విశేష చర్యలు తీసుకుంటామని ప్రకటించిన ఎంపీ కేశినేని.. క్రికెట్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా మూడు అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల క్రికెట్ అభిమానులకు అందుబాటులో ఉండేలా.. ఉత్తరాంధ్ర, విజయవాడ, రాయలసీమలో ఈ అకాడమీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే.. వీటిన నిర్వహణకు మిథాలీ రాజ్, రాబిన్ సింగ్ వంటి ప్రముఖుల్ని తీసుకు వస్తామని తెలిపారు.వారి ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.



సోమవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభ్ పుణ్యస్నానాలాచరిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, యుపి సీఎం ఆదిత్యనాథ్ తదితరులు

# డిసెంబరు 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేస్తాం

## - జవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** డిసెంబర్2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చుతామని జవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 70 శాతం పూర్తయిన పోలవరం పనులను గత ప్రభుత్వం నిలిపివేసి ప్రాజెక్టును అటకెక్కించిందని మండిపడ్డారు. ఇకపై ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పరుగులు పెట్టించేలా సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించారని తెలిపారు. రెండో దశలో నిధుల కోసం కూడా కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని వివరించారు. 2026 నాటికి పునరావాసం కూడా పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులపై విజయవాడ జలవనరుల క్యాంపు కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, ఆర్అండ్ఆర్ కమిషనర్, అధికారులు, ప్రాజెక్ట్ సిఇ, ఎస్ఇలు, ఆయా ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.పోలవరం లెఫ్ట్ కెనాల్ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ. 960 కోట్లతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తైంది. ఈ ఏడాది జూలై నాటికి పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా, గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు తరలించాలనే చంద్రబాబు లక్ష్యంకు వీలుగా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. భూసేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారంపై సమగ్రంగా చర్చించారు. రూట్ మ్యాప్ ప్రకారం పోలవరం పనులు చేస్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. కేంద్రం అండదండలతో శరవేగంగా పోలవరం పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తిచేసి వారి రుణం తీర్చుకుంటామని అన్నారు.

గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో పోలవరం లెఫ్ట్ కెనాల్‌లో ఒక్క తట్ట మట్టి కూడా తవ్వలేదని మండిపడ్డారు. పోలవరం నిర్వాసితులకు ఒక్క రూపాయి నష్టపరిహారం కూడా అందించలేదని ఆక్షేపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు చేపట్టకపోగా, నాటి జగన్ ప్రభుత్వం పనులను ప్రీ క్లోజర్ చేసిందని దుయ్యబట్టారు. ఆర్థిక సమస్యలున్నా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.1,600 కోట్లు కేటాయించారని తెలిపారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని సీఎం బావిస్తున్నారని నిమ్మల తెలిపారు.పోలవరం రాష్ట్రానికి జీవనాడి తెలిపారు. పోలవరం వల్ల 7 లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగా వాట్ల విద్యుదుత్పత్తి అవుతుందని వెల్లడించారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని సీఎం చంద్రబాబు చెప్పారన్నారు. ఆ దిశలో పనులు జరుగుతున్నాయన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్ల ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు.

# ప్రభుత్వ ధ్యేయం

>> పథకాలు, కార్యక్రమాలపై సేకరించిన సర్వే ఫలితాలపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐవీఆర్ఎస్‌తోపాటు ఇతర రూపాల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయగా.. ప్రజల సంతృప్తి అంశంలో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ముందుకెళ్లాలని సిఎం ఆదేశించారు. ప్రజలే ఫస్ట్ అనే విధానంలో ప్రజల అభిప్రాయాలు, అంచనాల మేరకు పనిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# సచివాలయాలు!

>> టల్ లిటరసీ, కృత్రిమ మేధ అనుసంధానంతో సూక్ష్మ చిన్న తరహా పారిశ్రామిక వేత్తలుగా ప్రజలను ప్రోత్సహించడంతోపాటు ఉపాధి కల్పన తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నారు. ఇందుకోసం ఉద్యోగుల్లో ఆసక్తి, విద్యార్హత కలిగిన వారికి శిక్షణ ఇచ్చి వీటిలో ఆస్పిరేషనల్ ఫంక్షనరీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# భారీ మార్పులు!

>> మరో నిపుణుడు మరో నిపుణులు ఒకరు అభిప్రాయపడ్డారు. అంతేకాదు పాత పన్ను విధానం ఎంచుకున్న వారు ఇప్పటికే దీర్ఘకాలానికి పన్ను ప్రణాళిక వేసుకుని ఉంటారని, కాబట్టి కనీసం మూడేళ్ల వ్యవధి ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికిప్పుడు రద్దు చేయకపోయినా, పాత పన్ను విధానానికి ముగింపు పలుకుతామన్న సంకేతాన్నయితే ఇవ్వవచ్చని మరికొందరు నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రస్తుతానికి ఇవన్నీ ఊహాగానాలు మాత్రమే. నిజంగానే కేంద్రం ఆ దిశగా నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# పెంపులేదు

>> పెట్టుబడులు వచ్చాయన్నారు.దావోస్ పర్యటన ద్వారా సిఎం చంద్రబాబు,నారా లోకేష్ ప్రపంచ పారి శ్రామికవేత్తలతో భేటి అయ్యి రాష్ట్రానికి ఉన్న అవకాశాలను వవిరించి బ్రాండ్ ఏపిని పునఃప్రతిష్టించారని చెప్పారు. 20 లక్షల యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.కానీ ప్రస్తుతం వసు_న్న పెట్టుబడుల ప్రవాహం చూస్తుంటే అంతకుమించి ఉపాది కల్పనే జరిగే అవకాశ ముందన్నారు.

త్వరలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని,కేంద్రప్రభుత్వం తదుపరి తమ వాటాను విడుదల చేయగానే రైతులకు ఏడాదికి రూ.20వేలు ఇచ్చే పథకాన్ని కూడా ప్రారంభిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# 'సుప్రీం'లో స్వల్ప ఊరట

>> కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్ కేసుల బదిలీకి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో జగన్ అక్రమాస్తుల కేసు పర్యవేక్షణ నేపథ్యంలో వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేశారు. అలాగే జగన్ బెయిల్‌ను రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని చెప్పింది.

గతంలో సుప్రీంకోర్టు ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో ఇచ్చిన తీర్పు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. ట్రయల్ కోర్టులో రోజు వారీ విచారణకు తీసుకోవాలని, హైకోర్టు కూడా పర్యవేక్షణ చేయాలని అందువల్ల మరో రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం తేల్చిచెప్పింది.

అక్రమాస్తుల కేసులో జగన్ బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు తెలంగాణ సిబిఐ కోర్టులో జరుగుతున్న కేసుల విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన రెండు పిటిషన్‌లపై ఈరోజు (సోమవారం) సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర మిశ్రా ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. జగన్ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. జగన్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై కూడా సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా విచారణ అవసరం లేదని ధర్మాసనం చెప్పడంతో రఘురామ తరపు న్యాయవాది ఆ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. దీనికి ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఎంపీ, ఎమ్మెల్యేల కేసులను ప్రత్యేక కోర్టులు రోజు వారీగా చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని కోర్టుకు జగన్ న్యాయవాది ముకుల్ రోహత్గి చెప్పారు. జగన్ అక్రమాస్తుల కేసుల ట్రయల్ మాత్రం జరగడం లేదని రఘురామ కృష్ణ రాజు న్యాయవాది వాదించారు. కేవలం శుక్రవారం, శనివారం మాత్రమే తీసుకున్నారని తెలిపారు. గత 10 ఏళ్లుగా ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ కూడా పరిష్కారానికి నోచుకోలేదని రఘురామ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేసులు వేగంగా ట్రయల్ సాగడం లేదని బదిలీ కోరడం జరిగిందన్నారు. పదేళ్ల క్రితం తెలంగాణ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేసులో ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదని.. డిశ్చార్జ్ పిటిషన్‌ల విషయంలో ఆర్డర్ రిజర్వ్ చేసిన తర్వాత కూడా తీర్పు రాకుండానే జడ్జీలు ఆరు సార్లు బదిలీ అయ్యారని రఘురామ న్యాయవాది తెలిపారు. హైకోర్టు కూడా పర్యవేక్షణ చేస్తున్న నేపథ్యంలో ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సి అవసరం లేదని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. త్వరగతిన ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సి అవసరం ఉందని సుప్రీం కోర్టు పేర్కొంది.

# అందరికీ ఇళ్లు కార్యక్రమంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ.జనవరి27.ప్రభాతవార్తప్రతినిధి:** అందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చే అంశంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. అందరికి ఇళ్ల ప్రాతిపదికన కేటాయించిన స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడించారు. 10 ఏళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులను కల్పించేలా ఈ కన్వేయన్స్ డీడ్ ఉంటుందని స్పష్టం చేశారు.

**రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాలి :**

జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉచిత ఇళ్ల పట్టా ఇచ్చేలా విధివిధానాలు రూపొందించారు. ఇంటి పట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉందని తెలిపారు. దారిద్ర్య రేఖ(తీశిలి) దిగువన ఉన్నకుటుంబాలకు మాత్రమే ఉచిత ఇంటి స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకున్నారు. లబ్దిదారుకు ఏపీలో ఎక్కడా నివాస స్థలం, లేదా సొంత ఇల్లు ఉండకూడదని నిబంధనల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఏ గృహ నిర్మాణ పథకంలోని లబ్దిదారులు దీనికి అర్హులు కాదని తెలిపింది.

**సమన్వయం కోసం అధికారుల కమిటీ :**

దీంతో పాటు వివిధ అర్హతా నిబంధనల్ని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసారు. రెవెన్యూ శాఖ మంత్రి చైర్మన్‌గా, పురపాలక, హౌసింగ్ మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం కూడా అధికారుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# 'స్వచ్ఛాంధ్ర సాధనకు అన్ని శాఖల సహకారం కీలకం'

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్ర కోసం అన్ని శాఖల భాగస్వామ్యం అవసరమనే ఉద్దేశ్యంతో రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిల్లో నోడల్ ఆఫీసర్ల నియామకం జరిగిందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం అన్నారు. సోమవారం నోడల్ ఆఫీసర్లతో ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్రకు ఇస్తున్న ప్రాధా న్యతను దృష్టిలో వుంచుకుని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవంగా ప్రకటించి స్వచ్ఛ సాధనకోసం ప్రభుత్వ ఉద్యోగుల్ని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేస్తున్నారని దానికోసం నోడల్ ఆఫీసర్లను సిఎం చంద్రబాబు నాయుడు నియమించారని , నోడల్ ఆఫీసర్లు వారికున్న వినూత్న ఐడియాలతో ముందుకొస్తే వాటి ప్రకారం ప్రణాళికలు రచించి అమలు చేస్తామన్నారు.

# రేసులో లేను..

>> చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నానని, ఈ నేపథ్యంలో తాను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో ఉండబోనని లోకేష్ స్పష్టం చేశారు. త్వరలోనే పొలిట్ బ్యూరోలో కూడా ఈ అంశాన్ని తీసుకువస్తానని, తన స్థానంలో వేరే వారికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని నారా లోకేష్ వివరించారు. పార్టీలో గ్రామస్థాయి నాయకులు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలన్నది తన ఆకాంక్ష అని లోకేష్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.7.36
పూర్వాషాఢ ఉ.8.58
వర్జ్యం సా.4.45-6.18
దు.ఉ.9.05-9.50,
2) రా.10.40-11.25
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** చట్టవరమైన చిక్కులలో చిక్కుకున్న మీవారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**వృషభం :** పిల్లలలో ఏర్పడుతున్న మొండితనాన్ని నివారించడానికి గాను కొత్త మార్గాలను అన్వేషిస్తారు.

**మిథునం:** కొంతమంది ప్రబుద్దులు స్వార్థ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని మీతో స్నేహం కలుపుతారు.

**కర్కాటకం:** చాలా సందర్భాలలో మీ మంచితనమే మీ శ్రీరామ రక్ష అవుతుంది.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దశకు చేరుకుంటాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** పారిశ్రామిక, వైద్య కళారంగం లోని వారికి కూడా బాగానే ఉంటుంది. ఉద్యోగులకు అనుకూలం.

**తుల :** నూతన ఒప్పందాలు, అనివార్య కారణాల వలన వాయిదాపడుతాయి. స్థాన మార్పులు ఉండవచ్చు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలు తీసు కోవడానికి శ్రేయోభిలాషులతో సలహాలు సంప్రదింపులు జరుపుతారు.

**ధనుస్సు:** జమా ఖర్చులను ఎప్పటి కప్పుడు సరిచూసుకోండి తద్వారా లాభపడతారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థిక విషయ వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగం లభిస్తుంది.

**కుంభం:** అవకాశాలను అందిపుచ్చుకునే విషయమై సందిగ్ధత లభించదు. సోదరుల కలయిక.

**మీనం:** ఎవరు మంచివారో! ఎవరు చెడ్డవారో గుర్తించడం కష్టతరంగా పరిణమిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-1Pg3exHMNWJQEL.qxd:28-1Pg3exHMNWJQEL.qxd 1/1/02 6:51 AM Page 1



## తిరుమల సమాచారం

## యువగళం పాదయాత్ర చరిత్రాత్మకం

### రెండేళ్లు కావడంతో తిరుమలలో 226 కొబ్బరికాయల మొక్కులు



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో టిడిపి యువనేత,రాష్ట్ర ఐటి,విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ గతంలో చేపట్టిన యువగళం పాదయాత్ర ఓ ప్రభంజనమని, విజయవంతం అయ్యిందని శాప్‌ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు.యువగళం వాలంటీర్ల కో ఆర్డినేటర్‌గా కూడా పనిచేసిన తనకు లోకేశ్ పాదయాత్రలో ఆయన ఓపిక, నాయకుడుగా ఎదుగుదల ఆదర్శమన్నారు. యువగళం పాదయాత్రతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటుకావడానికి దోహదపడిందన్నారు. రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం ఉదయం శాప్ ఛైర్మన్ రవినాయుడు ,టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, తిరుపతి నగరప్రధాన కార్యదర్శి మహేశ్‌యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు హేమంత్‌రాయల్, తిరుమల ప్రధాన కార్యదర్శి శివషణ్ముగం, తెలుగుయువత అధ్యక్షుడు రాఘవ, యువగళం వాలంటీర్లు తిరుమలకు చేరుకున్నారు. సోమవారం ఉదయం శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద 226 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. రెండు సంవత్సరాల క్రిందట ఇదేరోజన కుప్పంలో యువగళం పాదయాత్రకు అడుగులు పడ్డాయన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో 226 రోజులు, 3,123కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతమైందన్నారు. అప్పట్లో యువగళం వాలంటీర్లు, సభ్యులుపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావాలని ఏడుకొండల స్వామికి మొక్కుకున్నామన్నారు. స్వామివారిని వేడుకున్న విధంగా అన్నీ సవ్యంగా జరగడంతో ఆ మొక్కులు నేడు తీర్చుకోవడం జరిగిందన్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించినా, చివరకు ప్రస్తుత సిఎం, అప్పట్లోకుప్పం ఎమ్మెల్యే అయిన నారాచంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టుచేసి జైల్లోపెట్టినపుడు లోకేశ్ పార్టీ నాయకులను ఏకతాటిపై నడిపించిన నాయకుడు అని రవినాయుడు కొనియాడారు. కూటమి విజయంలో పాదయాత్ర కీలకంగా నిలిచిందన్నారు.

## యువగళం పాదయాత్ర జీవితాంతం మర్చిపోలేను: మంత్రి లోకేష్



**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అత్యంత ప్రాధాన్యతతో కూడిన జ్ఞాపకమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. నియంతృత్వాన్ని నిర్బంం దాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2097 గ్రామాలు మీదుగా 226 రోజుల పాటు 3132 కిలోమీటర్లు సాగిన చరిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు. నాటి పాలకులు దీన్ని ఆపేందుకు చేయని ప్రయత్నం లేదు. మైక్ వెహికల్ సీజ్ చేయడం నుంచి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు. నాటి పాలకులు ఎన్ని అడ్డంకులుపెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశాను. ఆరోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ గుర్తున్నాయి. ఇచ్చిన ప్రతీ హామీ గుర్తుంది. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. హామీలు అన్ని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నాం. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికి, నన్ను ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని లోకేశ్ పోస్టు పెట్టారు. అరాచక పాలన అంతానికి లోకేశ్ పాదయాత్ర నాంది పలికిందని మంత్రి నారాయణ అన్నారు.యువగళం పాదయాత్రతో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చి వేశారన్నారు. ఇక యువగళానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వ హించారు.టీడీపీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిల బెట్టుకునే పనిలోనే లోకేశ్ ఉన్నారని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు. కార్యకర్తలకు తానున్నానని భరోసా ఇస్తున్నారని చెప్పారు.

## సంక్షేమ ఫలాలు అర్హులకు చేరాలి

### రెండు నెలల్లో బిసి సంక్షేమ పథకాల యూనిట్లు వంద శాతం గ్రౌండింగ్ చేయండి: మంత్రి సవిత

**విజయవాడ. జనవరి27, ప్రభా తవార్తప్రతినిధి:** ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆలోచ నలకు అనుగుణంగా బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న పథకాలను సకాలంలో అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే 2 నెలల కాలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అందజేసే యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఇటీవల రిటైరయిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ స్థానంలో సత్యనారాయణను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పలుపథకాల అమలు తీరు తెన్నులపై చర్చించారు. రాబోయే రెండు నెలల కాలం ఎంతోవిలువైనదని, లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా వివిధ స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రుణాలు త్వరితగతిన మంజూరు చేయించి, యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి ఇంటిలోనూవ్యాపారవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యసాధనలో భాగంగా కిందిస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని, స్వయం ఉపాధి కింద యూనిట్లు వంద శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణకు మంత్రి సవిత సూచించారు.



మంత్రిని సవితను మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ

## రాజధాని యాద్గీర్‌లో హాల్టింగ్

**గుంతకల్లు రైల్వే,జనవరి 27,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ మీదుగా బెంగళూరు-హజరత్ నిజాముద్దీన్-బెంగళూరు మధ్య తిరిగే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యద్గీర్‌స్టేషన్‌లో హాల్టింగ్/స్టాపింగ్ కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరునుంచి హజరత్‌నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 22691రాజధాని ఎక్స్‌ప్రెస్ ఈనెల 27నుంచి తెల్లవారుజామున యాద్గీర్ స్టేషన్‌కు 03-03/05లకు బయలు దేరుతుంది.హజరత్ నిజాముద్దీన్‌కు రాత్రి 08-38/40లకు బయలుదేరుతుంది.

# సూర్యజయంతికి సప్తగిరులు సిద్ధం

### ఒకేరోజు ఏడువాహనాలపై శ్రీవారి కటాక్షం

### ఆ రోజు అన్ని దర్శనాలు రద్దు

### ఫిబ్రవరి 3నుండి 5వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. 4వతేదీ రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.4వతేదీ పూర్తిగా భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లోఅవసరమైన ప్రాంతాల్లో కూల్‌పెయింటింగ్ ,ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు.

**అన్ని దర్శనాలు రద్దు:** 4వతేదీ మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం ఉంటుంది. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

**ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభ వాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటలనుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు అధిరోహించి ఊరేగనున్నారు.

# 2025-26 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి దృష్టి!

### మార్చి మొదటివారంలో టిటిడి బోర్డు బడ్జెట్ సమావేశం!?



**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్ రూపకల్పనపై టిటిడి అధికారులు దృష్టి సారించారు. గత ఏడాది మార్చినెల నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి హుండీద్వారా రాబడిన ఆదాయాన్ని పరిగణనలోనికి తీసుకుని బడ్జెట్ తయారుచేయడం షరామామూలే. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గత ఏడాది ఫిబ్రవరి ఆఖరులోనే వార్షిక బడ్జెట్‌ను 5,141.74కోట్ల రూపాయల అంచనాతో టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించిన విషయం విదితమే. ఈ ఏడాది అంతేస్థాయిలో కొంచెం ఇంచుమించుగా 5,200కోట్ల రూపాయల వరకు అంచనా ఉండవచ్చునేది టిటిడి వర్గాల్లో చర్చనీయాంశం.మార్చినెల మొదటివారంలో వార్షిక బడ్జెట్ ఆమోదించే బోర్డు సమావేశం జరగడానికి వీలుగా టిటిడి ఉన్నతాధికారులు వార్షిక గణాంకాలు ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించి ,తుదిమెరుగులు దిద్దనున్నారు. 2024-25 వార్షిక బడ్జెట్‌లో అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు,శ్రీవేంకటేశ్వరస్వామికి ఆదాయం 5,141 కోట్లు సముపార్జించుకునే రీతిలో రూపొందించారు. వడ్డీకాసులవాని దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి సమర్పించే ఆదాయం రూపేణా 1,611కోట్లు రూపాయలుగా అంచనా వేశారు. స్వామివారి ప్రసాదాల విక్రయం ద్వారా 600కోట్ల రూపాయలు, ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేకప్రవేశదర్శనాలు ద్వారా 338కోట్లు, ఆర్జితసేవల ద్వారానే 150కోట్లు, కల్యాణమండపాల అద్దెరూపంలో 147కోట్లు రూపాయలు, భక్తులు సమర్పించే తలనీలాల ద్వారా కల్యాణకట్టనుండి 151.50కోట్ల రూపాయలు, వివిధ బ్యాంకుల్లో దేవుని డిపాజిట్లు ద్వారా 1,167కోట్ల రూపాయలు వడ్డీరూపంలో ,ఇతరత్రా రూపేణా 129కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఆదాయం 5,141కోట్లు సముపార్జించుకునేలా అంచనా వేశారు. 2023-24 సంవత్సరానికి దేవుని వార్షిక బడ్జెట్ 4,411కోట్ల రూపాయలుగా అంచనా వేసిన టిటిడి అధికారులు అందుకు అనూహ్యంగా రెట్టింపుస్థాయిలో 5,122.80కోట్లు రూపాయలు ఆదాయం గడించింది. దాదాపు 711 కోట్ల రూపాయలు ఆదాయం వడ్డీకాసులవాడికి అదనంగా చేకూరడంతో ఈ ఏడాది బడ్జెట్ తయారీలో కూడా పెరుగుదల ఉంటుందనే సమాచారం. 2024 ఏడాది బడ్జెట్‌లో అంచనాల కంటే హుండీ ద్వారా ఆదాయం, ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా గణనీయంగా ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్‌లో బ్యాంకు ఖాతాల నిల్వలరూపంలో 347.10కోట్లుగా వెల్లడించారు. హుండీ కానుకల రూపంలో 1,611 కోట్లు చేకూరుతుందని రూపొందించారు. ఇలా గత మార్చినెల నుండి 2024డిసెంబర్ నెలాఖరు వరకు నెలనెలా హుండీ ఆదాయం 130కోట్ల రూపాయలకు ఏ మాత్రం తగ్గలేదు. హుండీ ఆదాయం 2024 మార్చిలో 118.49కోట్లు, ఏప్రిల్‌లో 101.63కోట్లు, మేనెలలో 108.28కోట్లు, జూన్‌లో 113.64కోట్లు రూపాయలు,జులైలో 125.35కోట్లు రూపాయలు, ఆగస్టులో 125.67కోట్లు, సెప్టెంబర్‌లో 114.11కోట్లు రూపాయలు, అక్టోబర్‌లో (వార్షిక బ్రహ్మోత్సవాల సమయం)107.30కోట్లు, నవంబర్‌నెల్లో 111.30 కోట్లు, డిసెంబర్‌లో 111.27కోట్లు ఇలా వరుసగా వందకోట్లుపైగానే ఆదాయం లభించింది. ఈ నేపథ్యంలో ఇక రానున్న మూడునెలల్లో కూడా 130కోట్లకు తక్కువలేకుండా హుండీ కానుకల ఆదాయం రావచ్చని భావించి బడ్జెట్ తయారు చేయనున్నారు. 1,600-1,700కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయం అంచనా వేసే పరిస్థితులు ఉన్నాయి.

పపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా వడ్డీకాసుల వేంకన్న ఇప్పటికే ఖ్యాతిచెందాడు. దేవునికి ఆదాయం రూపంలో వచ్చే కానుకలను భక్తుల సౌకర్యాలకు, భద్రతకు, వసతి కల్పనకు సద్వినియోగం చేసేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉంటాయి. వార్షిక బడ్జెట్ రూపకల్పనలో టిటిడిలోని ముఖ్య విభాగాలు నిమగ్నమయ్యాయి.

## మంత్రి లోకేష్ కుమారుడు దేవాన్ష్‌కు పవన్ ప్రశంసలు





**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ బ్రాహ్మణి కుమారుడు నారా దేవాన్ష్ పై డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రశంసలు కురిపించారు. చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ తాజాగా చదరంగం క్రీడల్లో వేగంగా పజిల్స్ పరిష్కరించి వరల్డ్ రికార్డు సృష్టించారు. 175 క్లిష్టమైన చెస్ పజిల్స్‌ను రికార్డు స్థాయిలో 11 నిమిషాల 59 సెకన్లలోనే పూర్తిచేసి ఖిఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్‌ఖిగా నారా దేవాన్ష్.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసి న 5,334 సమస్యలు, కలయికలతో ఏర్పాటు చేసిన కాంపిటీషన్‌లో దేవాన్ష్ విజయం సాధించి ధృవపత్రం అందుకున్నాడు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో ఈ పోటీ జరగగా.. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దేవాన్ష్ కు సర్టిఫికెట్ ఇచ్చింది.దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలస్యంగా స్పందించారు. దీంతో నేరుగా పవన్ ట్వీట్ చేయకుండా ఏపీ డిప్యూటీ సీఎంవో ఎక్స్ హ్యాండిల్ నుంచి ఈ ట్వీట్ పెట్టారు. మంత్రి నారా లోకేష్ తనయుడు, సీఎం చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ కేవలం 11 నిమిషాల 59 సెకండ్లలో 175 చెస్ పజిల్స్ పూర్తి చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అంటూ పవన్ ట్వీట్‌లో తెలిపారు. పిన్న వయసులోనే చెస్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన దేవాన్ష్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులు నెలకొల్పి, గ్రాండ్ మాస్టర్ స్థాయికి ఎదగా లని ఆకాంక్షిస్తున్నాను అంటూ ముగించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత డిప్యూటీ సీఎం అయ్యారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో అన్ని విధాలా సమన్వయంతో పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారు.సందర్భం వచ్చినప్పుడు ఆయన్ను, ఆయన కుటుంబ సభ్యుల్ని ప్రశంసిస్తూనే ఉన్నారు. ఇదే క్రమంలో తాజాగా దేవాన్ష్‌ను ఆయన అభినందించారు.

## పద్మ పురస్కారాలకు ఎంపికైనవారికి హృదయపూర్వక అభినందనలు: డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** అయిదు దశాబ్దాలపైబడి తెలుగు చలనచిత్ర సీమలో తన అభినయంతో ప్రేక్షకుల మెప్పు పొందిన నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక కావడం సంతోషదాయకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.వెండి తెరపై విభిన్న పాత్రలు పోషించిన బాలకృష్ణ హిందూపురం శాసన సభ్యుడిగా, బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఎన్నో సేవలందిస్తున్నారు. ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రముఖ వైద్యులు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో పలు పరిశోధనలు చేసిన డా.డి.నాగేశ్వర్ రెడ్డి.పద్మ విభూషణ్ కు ఎంపికైనందుకు అభినందనలు. ప్రజా ఉద్యమాల్లో మంద కృష్ణ మాదిగ గారికి ప్రత్యేక స్థానం ఉంది. ఎం.ఆర్.పి.ఎస్. ద్వారా మాదిగలకు రిజర్వేషన్ కోసం పోరాడారు. అనారోగ్యంతో బాధపడే పిల్లలకు ప్రభుత్వ వైద్య సహాయం కోసం, వికలాంగుల కోసం ప్రజా పోరాటాలు చేశారు. మంద కృష్ణ మాదిగ పద్మశ్రీకు ఎంపికైనందుకు అభినందనలు. పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన సహస్రావధాని, కవి మాడుగుల నాగఫణి శర్మ. సాహిత్యంవిద్య విభాగంలో ఎంపికైన కె.ఎల్.కృష్ణ., వి.రాఘవేంద్రాచార్య పంచముఖి గారికి అభినందనలు. మట్టిలో మాణిక్యాలాంటి వారికి పద్మ పురస్కారాలు అందిస్తోంది ప్రధానమంత్రి నరేంద్ర మోదీనేతృ త్వంలోని కేంద్ర ప్రభుత్వం. ఈ ఏడాది 30మంది ఈ విధంగా ఎంపికైనవారు ఉండటం సంతోషాన్ని కలిగిం చింది. మన రాష్ట్రానికి చెందిన బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావు మరణానంతరం పద్మశ్రీకి ఎంపికయ్యారు. వారి కళా సేవకు తగిన గుర్తింపు దక్కింది.

### పుంగనూరులో ఘరానా మోసం..

## కనకదుర్గ లోన్ బ్యాంకులో మూడు కోట్లు గోల్‌మాల్

### నకిలీ బంగారుతో నిధులు కాజేసి సిబ్బంది పరార్

**పుంగనూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:** పుంగనూరు పట్టణం కనకదుర్గ గోల్డ్ లోన్ బ్యాంక్‌లో ఘరానా మోసం చోటు చేసుకుంది. కనకదుర్గ లోన్ బ్యాంక్ స్థానిక శాఖ ఏర్పాటయింది. ఇందులో సిబ్బందిని మెయిన్ బ్రాంచ్ వాళ్ళు ఏర్పాటు చేశారు. ఈ బ్రాంచ్‌లో పనిచేస్తున్న కొంతమంది వ్యక్తులు కుమ్మక్కై నకిలీ బంగారు చూపించి దాదాపు 3 కోట్ల రూపాయల డబ్బులులోన్లుగా తీసుకుని పరారైపోయారు. పల మనేరు మదనపల్లి చిత్తూరు తిరుపతితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ బ్యాంకులో ఉద్యోగులుగా చేరి నకిలీ గోల్డ్ పెట్టి దాదాపు మూడు కోట్ల రూపాయలు దండుకుంటున్నారని తెలిసింది. కనకదుర్గ గోల్డ్ లోన్ వ్యవస్థాపకులు ఆలస్యంగా ఈ కుంభకోణాన్ని తెలుసుకొని పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే, అప్పటికేబ్యాంకు శాఖ నిర్వహిస్తున్న ఐదుమంది సిబ్బంది పరారైనట్లు తెలిసింది.

## హత్యాయత్నంపై న్యాయం చేయండి

### తిరుపతి ఎస్పీకి దళితసంఘాల వినతి



**తిరుపతి,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో చిరువ్యాపారం చేసుకుని జీవిస్తున్న బోయన బాబుపై కొందరు ప్రత్యర్థులు హత్యాయత్నం చేస్తే వారిపై సరైన కేసులు నమోదు చేయలేదని దళిత సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. హత్యాయత్నం చేసిన నిందితులు తప్పించుకోవచ్చన్నట్లు కేసులు నమోదు చేయడం సరికాదని, బాధితుడికి న్యాయం చేయాలని సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును దళితసంఘాల నాయకులు గౌడపేరచిట్టిబాబు, కె. మధు, శివశంకర్, పెంచలయ్య, కాళయ్య, గోపి, మునిరాజ తదితరులు బాధితుడు బాబు భార్య యశోధతో కలసి విన్నవించారు. తిరుమలలో వైసిపి యువనేత ప్రవీణ్ అనే ప్రవీణ్‌రాయల్ బాబు మధ్య వర్తిత్వంలో హోటల్ నిర్వహణకు 30లక్షల రూపాయలు అప్పుతీసిస్తే, దాన్ని అడిగినందుకు కక్షకట్టి అంతం చేస్తామని ప్రవీణ్‌రాయల్, అతని అనుచరులు రాడ్‌లతో బాబుపై దాడిచేసి హత్యాయత్నం చేశారన్నారు. దీనిపై అలిపిరి పోలీసులు శిక్ష తక్కువ పడేలా నిందితులపై కేసులునమోదు చేశారని, న్యాయం చేయాలని ,హత్యాయత్నం క్రింద కేసు మార్పుచేయాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. దీనిపై కేసు పూర్వాపరాలు పరిశీలించి న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని దళితనేతలు తెలిపారు.


NOTICE

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 08-27-22 | NPK 09-08-28 | NPK 10-22-20 | NPK 13-12-19 | NPK 13-40-13 | NPK 14-26-13 | NPK 8-44-7 | NPK 10-34-7 | NPK 15-28-6 | NPK 17-14-9 | NPK 19-19-19 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 8 | 9 | 10 | 13 | 13 | 14 | 8 | 10 | 15 | 17 | 19 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 27 | 8 | 22 | 12 | 40 | 26 | 44 | 34 | 28 | 14 | 19 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 22 | 28 | 20 | 19 | 13 | 13 | 7 | 7 | 6 | 9 | 19 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

| Sr. No. | Particulars / Grade | NPK 20-20-20 | NPK 6-34-17 | NPKS 10-0-39-8 | NPKS 07-0-40-12 | NPKS 15-25-10-8 | NPKS 5-10-35-8 | NPKS 6-0-37-16 | NPKS 9-27-18-7.5 | NPKS 23-8-6-8 | NPKS 23-0-10-9 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 20 | 6 | 10 | 7 | 15 | 5 | 6 | 9 | 23 | 23 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 20 | 34 | 0 | 0 | 25 | 10 | 0 | 27 | 8 | 0 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 20 | 17 | 39 | 40 | 10 | 35 | 37 | 18 | 6 | 10 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 0 | 8 | 12 | 8 | 8 | 16 | 7.5 | 8 | 9 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium (as NaCl) per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.
www.mahadhan.co.in


మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలిసొస్తుంది.

-జాకబ్ బ్రౌడీ

# తీరం దరి చేరే తీరు

ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంతం దేశంలోనే రెండో పొడవైన తీర ప్రాంతం . రాష్ట్ర తీర ప్రాంతంలో 972 కిలోమీటర్ల అధికారిక తీర ప్రాంతం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ వరంగా భావించి ఉమ్మడి రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసిన కోస్తా తీర రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రరాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విశేషంగా అవకాశాలు కల్పి స్తోంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 6 పోర్టులను అభివృద్ధి చేస్తూ 8 పారిశ్రామిక క్లస్టర్లను సమకూరుస్తోంది. కాగా తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో 1024 కిలోమీటర్లు ఉన్నట్లు తేలింది. కోస్తా తీర ప్రాంతానికి ఉత్తరాన ఒరిస్సా, దక్షిణాన తమిళనాడు, పశ్చిమాన బంగాళా ఖాతం విస్తరించి ఉంది. ఈ తీరమే ఇప్పుడు అభివృద్ధికి ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. ఆ ప్రాంతానికి వనరులు ,వసతులు సౌలభ్యం చాలా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో పారిశ్రామిక వాణిజ్య సంస్థలు రవాణా సౌకర్యాలను కోస్తా తీర ప్రాంతమే తీర్చేది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద రాష్ట్ర రవాణా అవసరాలు తీర్చగా, విడిపోయాక కూడా. ఈ సౌకర్యాలు అలానే ఉన్నాయి. తీర ప్రాంతం పెరగడంతో మరిన్ని సౌకర్యాలు ఉన్నట్లే. ఈ తీర ప్రాంతంలో మరింత అభివృద్ధి జరిగితే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనేక రకాల ప్రయోజనాలను కల్పిస్తుంది. తీర ప్రాంత వాణిజ్య మార్గాలలో ముఖ్యమైన కేంద్రంగా ఉంది. ప్రధానంగా, విశాఖపట్నం , కృష్ణపట్నం వంటి పోర్టుల ద్వారా సరుకు రవాణాకు సహాయం చేస్తుంది. ఈ పోర్టుల ద్వారా దిగుమతులు, ఎగుమతులు పెరుగుతాయి, ఇది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. రాష్ట్రంలో పోర్టులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలను నిర్మించే దిశలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్య మంత్రి వివరించగా, హైదరాబాద్లో డ్రైపోర్ట్ నిర్మించి మచిలీ పట్నానికి అనుసంధానిస్తామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఆయా అంశాలలో వారు దృఢ నిశ్చయంతో ఉన్నారు. ఇక కార్యచరణలోనే తరువాయి. పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయడ మంటే ఆర్థికంగా మంచి ఆదాయవనరులు లభ్యానికేసన్న మాట. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఆ పరిధిలోనే నగరాల అభివృద్ధి జరుగుతుంది. పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలో మీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సల్టెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. ఇవే ప్రణాళికలు అనుకున్నవి అనుకున్నట్లుగా అమలైతే రాష్ట్రానికి సర్వ విధాలా మంచి ఒనగూరనుంది! ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధి ద్వారా పట్టణీకరణ బాగా జరుగుతుందని అంచనా. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరణ చేయడం వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. ఇవన్నీ ( పీ4 ) పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ ,పార్టనర్షిప్ విధానంలో అభివృద్ధి చేస్తారు. మొత్తం ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి అవకాశం, తద్వారా రాష్ట్ర ప్రగతి విశేషంగా కనపడుతుంది. తీర ప్రాంతంలోఉన్న సుందరమైన బీచ్లు, కృష్ణ, గోదావరి నదులు, పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను ఆకర్షించాయి. విశాఖపట్నం, చొప్పదండి , కాకినాడ వంటి ప్రదేశాలు విదేశీ, దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తాయి. పర్యాటక రంగం అభివృద్ధి తీర ప్రాంతంలో పోర్టులు, మత్స్యకారులు, పర్యాటక రంగాలు విస్తృత స్థాయిలో పెరుగుతున్నప్పుడు, ఉద్యోగ సృష్టి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి. ఈ రంగాలలో నైపుణ్యంతో కూడిన శక్తివంతమైన ఉద్యోగావకాశాలు ఉత్పత్తి చేయబడతాయి. రాష్ట్రంలో ఆర్థిక ప్రాంతానికి వ్యాపించిన ఒడిశా, తమిళనాడు బంగాళాఖాతం నుండి వస్తున్న , భద్రత మరియు ఉత్పత్తి ఉన్నాయి. ఈ వనరులను వినియోగించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం అంతర్జాతీయ సరుకు మార్పిడి కోసం ముఖ్యమైన కేంద్రంగా ఉంది. విదేశీ వ్యాపార సంబంధాలను పెరుగుతున్నాయి, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితంచేస్తుంది. ఈ విధంగా, ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం రాష్ట్ర అభివృద్ధికి అనేక రంగాలలో సహకరించింది, ఆర్థిక, సాంస్కృతిక మరియు సామాజిక ప్రగతికి దోహదం చేస్తుంది. గతంలో పోర్టుల అభివృద్ధి చేపట్టాలనుకున్నప్పుడల్లా సరైన అభివృద్ధి ప్రణాళికలు లేక స్థానికుల నుండి వ్యతిరేకత వంటి అంశాలు కోస్తా తీరాన్ని అభివృద్ధి పథం వైపు సాగనీయ లేదు. తాజా ప్రణాళికలు నిర్దిష్టంగా ఉన్నందున తక్షణమే తీరవాసుల కలలు నిజమయ్యే పరిస్థితి ఏర్పడింది.ఈసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పటిష్ట ప్రణాళికలు అమలు చేసే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. సస్యశ్యామలమైన కృష్ణ గోదావరి ప్రాంత వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల రవాణాకు మరింతగా ఉపయోగపడగలదు. ఈ నేపథ్యంలో తీరప్రాంత అభివృద్ధి ఉభయతారకం కాగలదు.

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పరమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### వేతన జీవులకు ఈ సారైనా ఊరట లభిస్తుందా!

ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ను పార్లమెంటులో ఆర్థికమంత్రి ప్రవేశపెట్టబోతున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కల్పించే విషయాలను ఆర్థికమంత్రి ప్రకటిస్తారని ఈసారి కూడా కోటిఆశలతో ఎదురుచూస్తున్నారు.ప్రధానంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చి గతేడాది బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిటెక్షన్ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచుతారని వేతన జీవులు ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం రూ.15లక్షలు పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి30శాతం పన్ను వర్తిస్తుంది. ఈ మొత్తాన్ని రూ.18లక్షలు,రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింప చేయాలని అలాగే పాత పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్సె శ్లాబులను కూడా సవరిస్తారని వేతన జీవులు అంతా ఎదురు చూస్తున్నారు.

-దాసం, వెంకటరెడ్డి, బెంగుళూరు

### డిఎలను పెంచాలి

కేంద్ర బడ్జెట్ వచ్చేసింది. కేంద్ర పే కమిషన్ వచ్చేసింది. అని ఇంక పేపర్లలో, ఇన్స్టాగ్రాములలో భారీగా పెరిగిన ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు అని భజనలే భజనలు. ఇంత హంగామావల్ల పెరిగింది చాలా చిన్న మొత్తాలు అయినా అదిఆసరాగా ధరలు విపరీతంగా పెరిగి మరలా డిఏఅనౌన్స్ చేసేనాటికి చక్కగా తగ్గి డిఏలను అతి తక్కువగా ఇవ్వడంవల్ల పెరిగిన ధరలతో సతమతమవుతుండగా పెరిగినధరలతో వ్యాపారవేత్తలుబస్తాలు నింపుకుంటున్నారు.వాజపాయి హయాంలో ధరలను చక్కగా అరికట్టి డిఏ ప్రస్తావనే లేని పరిస్థితులను పాలకులు గర్తించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటం కోసం ఏర్పడిన మొట్టమొదటి అవినీతి నిరోధకసంస్థ లోక్పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇది తన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈవిషయాన్నివెల్లడిస్తున్నది.దీంతో లోక్పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

- సింగు లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### ఆరోగ్యశ్రీ పై అశ్రద్ధ ఎందుకు?

పేదలకు ఉచితంగావైద్యం అందించేఉద్దేశంతో ఆరోగ్యశ్రీ పథకం అమలుచేయడం జరిగింది.ఇందులో ఎందరో సామాన్య ప్రజల పేద మధ్య తరగతి ప్రజలకు ఉపకారం లభించింది. కానీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి కనుమరుగు కానుంది. బిల్లుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతుందనేసాకుతో ప్రయివేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సి నిలిపి వేయాలని నిర్ణయించారు. ఇది ముమ్మాటికీ శోచనీయం. పేదలకు కేవలం కార్డు ద్వారా అన్నీ రకాల వైద్యసేవలుఅందించారు.ఇన్స్యూరెన్స్ ఆరోగ్యశ్రీ ఉందంటే ప్రయివేటు ఆసుపత్రుల వారు చిన్న జబ్బులకు కూడా భారీ బిల్లులువేస్తున్నాయి.అటువంటి సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వంకూడావారువేస్తున్న బిల్లులను మళ్లీపరిశీలించాలి.ప్రభుత్వం తక్షణం వారికిచెల్లించాల్సిన బకాయిలుచెలించాలి. అలాగే ఇష్టానుసారంగా బిల్లులువేస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### వలసదారులపై ట్రంప్ ప్రభావం

అమెరికాలో ట్రంప్ ఆగమనంతో ఆయన అనుసరించే విధానాలపైన సర్వత్రా ఆసక్తి నెలకొంది. వలస జీవుల బతుకులు ఏ దారిలో ప్రయాణం చేస్తాయో ఏసరిహద్దులు కంచెలు తొడుక్కుంటాయో తెలియని పరిస్థితి. అధికారమే పరమావధిగా తన అనుచరులను వైట్హౌస్ మీదికి ఎగదోసిన ట్రంప్ అమెరికాను మళ్లీ గొప్పస్థాయిలో నిలబెడుతామని జాతీయవాదాన్ని రెచ్చగొట్టి అధికారం చేపట్టిన ట్రంప్ భారత్తో సంబంధాలు ఎలా నెరపుతారు అనేదివేచి చూడాల్సి ఉంది. మనదేశ రాజ్యాంగానికి మూలస్తంభంగా నిలిచిన ప్రాథమిక హక్కు లనుఅరువు ఇచ్చిన అమెరికాలో ముళ్ల కంచెలు మీదుగా పాలన సాగబోతోందని ట్రంప్ అడుగులు పడుతుండడమే విచారకరం.

-భారత అవినాష్, జనగామ

### స్టీలు ప్లాంటుకు పునాది

ఎన్నో త్యాగాల తరువాత విశాఖపట్నంలో స్టీలు ప్లాంటుకు పునాదిపడింది.మొదట్లో లాభాలబాటపట్టినా తరువాత నష్టాల బారినపడిన కారణంగా దాన్ని ప్రయివేటీకరణ చేయాలనే సంకల్పం కేంద్ర ప్రభుత్వానికి కలగగానే ఉద్యోగులు అనేక ఆందోళనలను చేయవలసి వచ్చింది. ఇప్పుడు నడుస్తున్న కూటమి ప్రభుత్వం కంకణంగట్టుకుని కేంద్రాన్ని ఒప్పించి 11,440 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త హంగులతో పునరుజ్జీవం చేయడానికి పూనుకోవడం ఉద్యోగులు ఆనందిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


# నైపుణ్యాల సాధనలో జాతీయ కరికులం పాత్ర

**కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తర గతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటి ష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం.**



మల్లాడి శ్రీనగేష్

దేశంలో నాణ్యమైన విద్యకు వెన్నెముక కరికులం, పాఠశాల లేదా ఏ స్థాయి విద్యకైనా ఓ మార్గదర్శి. పాఠ్యంశాల బోధనలో అనుసరించాల్సిన వివిధ బోధనా పద్ధతులు, మదింపు మెలకువలు, శాస్త్రీయ బోధనా శాస్త్ర నేపథ్యం వంటి కీలకాంశాలతో కరికులం ముడిపడి ఉంది. దేశ విద్యావిధాన లక్ష్యాలకు అనుసరించాల్సిన ప్రమాణాలను క్రమబద్ధీకరించే ప్రక్రియలో కరికులం ఓ ప్రధాన భూమిక వహిస్తుంది. ఈ కరికులం కనబరిచే మార్గదర్శకత్వం వల్లనే విద్యార్థుల సమగ్రాభివృద్ధి సంతరించుకుంటుంది. పాఠశాల విద్య మొదలుకొని ఉన్నత స్థాయి విద్యవరకు అందర్నీ సంపూర్ణ విజ్ఞానం విషయ పరిజ్ఞానం తోబాటు విద్యార్థులకు సాధికారత చేకూర్చే ఓ కొలమానం కరికులం. కరికులం దాని పటిష్ట రూపకల్పన, నాణ్యతా ప్రమాణాలే భవిష్యత్ తరాలను శాసిస్తాయనేది సత్యం. జాతీయ విద్యా చట్రంలో పొందుపరిచిన మూల సూత్రాలపైనే పాఠ్యపుస్తకాలు, బోధన, విద్యార్థి మూర్తిమత్వం, విద్యావ్యవస్థ ఆవిష్కరించే సమూల సంస్కరణలస్వరూపం. విద్యార్థులు సాధించాల్సిన అభ్యసనతోబాటు సంతరించుకొనే విలువైన జీవన నైపుణ్యాలు, జ్ఞానం, నేర్పరితనం తద్వారా విద్యార్థి తనకు తాను భవిష్యత్తు ప్రణాళికను నిర్ణయించుకునే స్థాయిని అందుకోవడం వంటి కీలకాంశాలు ప్రభుత్వం రూపొందించి ఆమోదించే జాతీయ కరికులం పొందుపరిచే ఫ్రేమ్ వర్క్పైనే ఆధారపడి ఉంటుంది. ఈ దృక్కోణంలో నూతన విద్యా విధాన ప్రక్రియ ఆధారపడి ఉంటుంది. అందుకే అమలులో కీలకమైన జాతీయ విద్యా చట్రంమరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఎందుకనగా పిల్లల చదువు ప్రాథమిక స్థాయినుండి ఎలాఉండాలి. ఏ ఏ అంశాలు పాఠ్యంశాలలో పొందుపరచాలి. విజ్ఞానంతో బాటు పిల్లలకు ఎటువంటి నైపుణ్యాలను అందించాలనే ప్రధాన సూత్రాన్ని జాతీయ కరికులం ఫ్రేమ్వర్క్ విశదీకరిస్తుంది. దీనితోబాటు పాఠశాల సంస్కృతి తమ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎటువంటి స్నేహపూరిత వాతావరణాన్ని అందించాలి వంటి విషయాలతోబాటు విద్యార్థులలో ఏర్పరచవలసిన విలువలు, నీతినియమావళి వంటి విషయాలు కూడా కరికులంలో పొందుపరచబడతాయి. ఈ విషయ నేపథ్యంతో యెన్.సి.ఆర్.టి రాష్ట్ర పరిశోధనా విద్యా శిక్షణా సంస్థలకు ఎస్.సి.ఆర్.టి లకు మార్గదర్శకత్వం వహించేలా కరికులంలో కొన్ని కీలకమైన విషయాలను పొందుపరచేలా నూతన విద్య విధానం ప్రత్యేకించి ఓ పరిష్టమైన ఒక ఫ్రేం వర్క్ను అందించి ఆయా విభాగాలకు తగిన జాగ్రత్తలను తీసుకొనేలా ప్రణాళికలను రచించింది. నూతన విద్యా విధానం 2020 దేశంలో ఒక సమగ్ర విద్యావిధానంగా ఆవిర్భవించి అందుకు కావలసిన నైపుణ్యాలను మెరుగుపరచడానికి నూతన విద్యావిధానం 2020 కరికులం వాటి ప్రాధాన్యతను పెద్దపీట వేసింది. ఎందుకనగా ఈ విధానం విద్యార్థి జ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వ శతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ, అనుభవాత్మక విద్య, సృజనాత్మకత వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యా విధానరూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది.అనగా ఈ విద్యావిధాన ప్రక్రియ ద్వారా భారతీయ విద్యావ్యవస్థలో ఒక ప్రత్యేక సంస్కరణలకు నాంది పలికే అవకాశాలు చాలా మెండు. దీనికి అనుగుణమైన ప్రత్యేక కరికులం తయారీ బోధనా శాస్త్రస్వరూపాన్ని సంస్కరించి విద్యార్థి తాను చదివే చదువులో తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాల సాధనయేకాక, సంపూర్ణ వికాసం సాధించేలానూతన విద్యావిధానం ఒక ప్రత్యేక వెసులుబాటు కల్గించింది. ఈవిధానంవలన విద్యార్థి తనకు తానువ్యక్తిగత విషయ పరిజ్ఞానాన్ని పొందడం తద్వారా తాను సాధించాల్సిన జీవిత లక్ష్యాలను సులభంగా చేరుకోవడానికి సమపాళ్లలో విజ్ఞానం, నైపుణ్యం, జీవన నైపుణ్యాలతో నిర్ధారించుకొనేలా పాఠ్యాంశ బోధన దాని పరిణామ క్రమం ఒక దానికొకటి సమ్మిళితమై విద్యార్థి ప్రగతికి దోహదపడేలా బోధనా వ్యూహాలను రచించుకొనేలా ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన భూమిక.



మరొక దృక్కోణంలో విద్యార్థి సమగ్ర అభివృద్ధి, హేతుబద్ద ఆలోచనతోబాటు నీతి, జీవన నైపుణ్యాలను, విలువలను పెంపొందించి ఒక ప్రజాస్వామిక వాతావరణంలో బాలలు పరిపూర్ణ స్థాయిలో ఎదిగినిజమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ఈ విద్యావిధాన ప్రధాన ఉద్దేశ్యం. ఎందుకనగా, వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల భాష,సంస్కృతి, జాతి, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు,లింగ, పేద, ధనిక వంటి సామాజిక విషయాలను పరిగణలోనికి తీసుకొని అందరికీ సమానమైన నాణ్యమైన విద్యనందించేలా కరికులం రూపొందించబడేలా కేంద్రప్రభుత్వం కసరత్తు చేసింది. కరికులం పాఠ్యంశాలతోబాటు ప్రతి పాఠశాల నాణ్యమైన విద్యనందించడంలో పాఠశాల యాజమాన్యం ప్రతి పౌరుడు తన భాగస్వామ్యాన్ని ఎలా అందించాలి అనగా సమాజం తలిదండ్రులు తమ తమ బాధ్యతలను పిల్లలకు నాణ్యమైన నిజమైన విద్యనందించడానికి పిల్లలను విలువలు గుణాత్మక విద్యవైపు నడిపించడానికి పోషించాల్సిన పాత్రను ప్రధానంగా నూతన విద్యా కరికులం ప్రస్తావించింది. పాఠశాల ప్రాంతీయతను, స్థానిక అంశాలను పాఠ్యంశాలలో చేర్చడం, సంగీతం, సాహిత్యం, కళలు, సంస్కృతి, వృత్తి విద్య, సాంఘిక సామాజిక శాస్త్రాలపట్ల సమగ్ర విజ్ఞానాన్ని అందించేలా కరికులం ఫ్రేంవర్క్ పొందుపరచబడింది. ఈ విద్యావిషయాలు విద్యార్థికి చేరడానికి ఉపాధ్యాయుల పాత్ర వారి నైపుణ్యం తరగతి నిర్వహణలో వారు కనబరచవలసిన నేర్పరితనం, దానికి తోడు కరికులం ఆధారంగా విషయాన్ని తయారుచేసే విషయ నిపుణుల సబ్జెక్టుపరమైన పూర్తి పరిజ్ఞానం,పాఠ్యపుస్తక రచయితల నేర్పరితనం పాఠ్యంశాల బోధనకు అవలంభించాల్సిన వ్యూహాలు ఈ విషయాలన్నీ ఒకదానికొకటి పరస్పర సంబంధం వున్నది గనుక ఈ అంశాలను జోడించి ఉపాధ్యాయులకు నిరంతర వృత్తి విద్యా నైపుణ్యాల మెరుగుదలకు (సిపిడి) కార్యక్రమాన్ని కూడా విద్యవిధాన అమలులో ప్రత్యేకంగా పొందుపరిచారు. ఈ కరికులం నూతన విద్య విధానంలో పొందుపరచినకీలక సూత్రాలకు అద్దం పట్టేలా పాఠశాలల ప్రయత్నం ఉండాలని నిపుణులు ప్రయత్నిస్తున్నారు. ఒకవైపు మాతృభాష ఇతర భారతీయ, పాశ్చాత్య భాషలలో ప్రావీణ్యం, స్టెమ్ విద్య అనగా సైన్స్, ఇంజనీరింగ్, మాథ్స్,టెక్నాలజీ రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి ప్రాధాన్యతా అంశాలకు జాతీయ విద్యా విధానం పెద్దపీట వేయడం వలన ఇప్పుడు రూపొందించబడే కరికులం ఒకప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనితో బాటు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ప్రధానంగా సంఖ్యాశాస్త్రం,అక్షరాస్యతతో బాటు తగ్గిన విద్య ప్రమాణాలను పునరుద్ధరించడం కూడా ఒక ప్రధాన భూమికగా అనేక వ్యూహాలను కూడా ప్రభుత్వం సూచించింది. పూర్వ ప్రాథమిక విద్యను 35వ తరగతి వరకు సంసిద్ధతా దశగా 6, 8వ తరగతి వరకు మధ్యస్థాయి దశగా 9,12వ తరగతి వరకు సెకండరీ స్థాయిగా నూతన విద్యా విధానం రూపకల్పన చేసింది. దీనిద్వారా పిల్లలను పూర్వ ప్రాథమిక విద్యద్వారా వారిని సంసిద్ధపరచడం దీనిద్వారా ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో సులభంగా ప్రగతిని సాధించేలా నూతన విద్యా విధానం ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. అంతేకాక కరికులం ముఖ్యంగా పాఠ్య పుస్తకాల్లో రాసిన సబ్జెక్టు విషయాల కన్నా వాటి బోధనలో పిల్లలకు అనుభవాత్మక విద్యను అందించడం, ఎక్కువ సాధనకు విద్యార్థులను ప్రోత్సహించడం దానికన్నా ముఖ్యంగా బోధనా శాస్త్ర పటిష్టత, బోధనా విధానం, ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలకు ఒక సుదీర్ఘ ప్రణాళికవంటి కీలకాంశాలు జోడించి నూతన విద్యా కరికులంను తయారు చేసారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధత చాలా అవసరం. పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్యవరకు పిల్లలకు ఒక బలమైన పునాదిని ఏర్పరచి విద్యార్థులు వయసు, తరగతి వారీ అభ్యసనా సామర్థ్యాలు సాధనకు మార్గాన్ని పటిష్టపరచడం వలన రాబోవు కాలంలో విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉన్నత విద్యకు సులభంగా చేరుకొనే వెసులుబాటు ఉంటుందనేది వాస్తవం. ●

# ప్లాస్టిక్‌తో మానవాళికి పెను ముప్పు


బుగ్గన మధుసూదనరెడ్డి

ఇప్పుడు దేశవ్యాప్తంగా,ప్రపంచ వ్యాప్తంగా అందరి నోట ఒకటే మాట. అదేమంటే ప్లాస్టిక్ వాడకానికి చరమ గీతం పాడాలి అని. ముఖ్యంగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేయడం ద్వారా జపాన్ దేశం అత్యంత విజయవంతం కావడాన్ని మనదేశ వాసులు,కేంద్ర ప్రభుత్వంవారు తప్పనిసరిగా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఎందుకంటే టోక్యో 2020 ఒలింపిక్స్లో ఆ దేశానికి చెందిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి ఒలింపిక్ విజేతలకు పతకాలు తయారు చేసింది అంటే ఆ దేశ ప్రభుత్వం ప్లాస్టిక్కు ముకుతాడు వేసేందుకు ఎంతటి పక్కా ప్లానింగ్తో ముందుకు వెళ్లిందో మనం ఇట్టే ఊహించవచ్చు.అంతేకాదు ఒలింపిక్స్ లో పాల్గొనే అథ్లెట్లకు పడుకునేందుకు కార్డ్ బోర్డ్ మంచాలను,వాటిపై పరుపులను సైతం రీసైక్లింగ్ ద్వారా తయారు చేసింది అంటే వారి గొప్ప ప్రయత్నానికి హ్యాట్సాఫ్ చెప్పి తీరాల్సిందే. ఎందుకంటే ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్లో కేవలం గరిష్టంగా పది శాతమే రీ సైక్లింగ్ అవుతుండగా మిగిలినది చెత్త కుప్పల్లో చేరుతున్నది. అంటే అలా చేరిన చెత్త కుప్పల వల్ల వాతావరణం కలుషితం అయ్యి అవిగాలి, నీరు, ఆహారం రూపంలోచేరి అవి వివిధ వ్యాధులకు అలంబనగా మారి యావత్తు మానవాళిని కోలుకోలేని విధంగా కాటువేస్తున్నది అనే మాట సత్య దూరం కాదు. అంతేకాదు మనం ప్లాస్టిక్ను విపరీతంగా, విచ్చలవిడిగా వాడటం మూలాన ముంచుకొచ్చే భూతాపోన్నతి, వాతావరణ మార్పుల ముప్పును ఎదుర్కోవాల్సిందే అనేదానికి ప్రత్యేక్ష ఉదాహరణ ఇటీవల తీవ్రమైన వరదలు పాకిస్తాన్ను పలకరించడం,ఈ ఏడాది మొదట్లోను వందేళ్లలో కనివినీ ఎరుగని రీతిలో అమెరికా మంచులో కూరుకుపోయి ఆస్తి, ప్రాణ నష్టం భారీ ఎత్తున సంభవించింది అంటే ఈ అనారోగ్య పరిణామం మూలాననే అనే మాట అక్షర సత్యం. ఒక విధంగా చెప్పాలంటే రీ సైక్లింగ్ చేయడం అంటే అదేమీ పెద్ద పని ఏమి కాదు. అసాధారణ బ్రహ్మవిద్య అంతకన్నా కాదు.ఒక ప్లాస్టిక్ వస్తువు ద్వారా వచ్చే వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి వేరే వస్తువుగా మనం వాడుకోవడమే. ముఖ్యంగా మన దేశం విషయానికి వస్తే 250 రీ సైక్లింగ్ కేంద్రాలు అవసరం కాగా ప్రస్తుతం దేశంలో దాదాపు 16 ప్లాంట్లు మాత్రమే ఉండటం అవి హైదరాబాద్, అహ్మదాబాద్,సూరత్, థానే, ముంబై, ఢిల్లీ, చండీగడ్, ఇండోర్, విశాఖపట్నం,విజయవాడ తదితర నగరాల్లో మాత్రమే ఉండటం మన దేశానికి సంబంధించి ఒక తీవ్ర లోటుగానే చెప్పాలి. కాబట్టి దేశవ్యాప్తంగా మరి కొన్ని పెద్ద, చిన్న నగరాలలో,మున్సిపాలిటీలలో సైతం రీ సైక్లింగ్ ప్లాంటులు ఏర్పాటుచేస్తే ఈ ప్లాస్టిక్ ద్వారా ఉత్పన్నమయ్యే వ్యర్థాల బెడదతొలగి యావత్ మానవాళి ఉన్నంతలో ఆరోగ్యకరమైన, సుఖప్రదమైన జీవితం గడి పేందుకు నూటికి నూరుపాళ్ల అవకాశం ఉంటుంది. ప్లాస్టిక్ భూతానికి సంకెళ్లు వేయాలంటే ముందు కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు యావత్ దేశ ప్రజానీకంలో ఈ ప్లాస్టిక్ మహమ్మారికి పూర్తి స్థాయిలో గుడ్ బై చెప్పేలా ఒక యుద్ధప్రాతిపదికన చైతన్యం తీసుకురావాలి. ●

# నదుల అనుసంధానమే నీటి సమస్యకు పరిష్కారం

ఎన్. సీతారామయ్య

ఆంధ్రప్రదేశ్ను అన్నపూర్ణ అనే పేరును సార్థకం చేయడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. కరవు రక్కసి నుండి రైతులను కాపాడే రక్షణ కవచం నదుల అనుసంధానం. విలువైన గోదావరి నదీ జలాలు సముద్రం పాలవుతున్న పరిస్థితుల్లో నదుల అనుసంధానం ద్వారా కృష్ణాకు గోదావరి జలాలు మళ్లించి వృథా జలాలను సద్వినియోగం చేసేందుకు చేస్తున్నా కార్యక్రమం జలహారతి పేరిట భారీ నీటి పారుదల ప్రాజెక్టు ప్రారంభంలో గోదావరిలో ఉన్న నీటి లభ్యతను ఉపయోగించుకుని 300 టిఎంసిల నీటిని కృష్ణా నదికి తీసుకుని రావడం ద్వారా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇటు కోస్తా జిల్లాలు, అటు రాయలసీమకు పుష్కలంగా నీరు లభిస్తుంది. కృష్ణాలో 2000 టిఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. ఈ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయని భావించి గోదావరి నీటి మళ్ళింపునకు ఉద్దేశించిన ఈ పథకానికి తెలుగుతల్లికి జలహారతి అని పేరు పెట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టిసీను వద్ద ప్రాజెక్టు కట్టిగోదావరి నీటిని కృష్ణానదిలోరి మళ్ళించే కార్యక్రమాన్ని అమలు చేశారు. దానివల్ల కృష్ణా, గుంటూరు జిల్లాల్లో నీటి పారుదల సమస్యలు తీరాయి. అలాగే, ఇప్పుడు గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న కృతనిశ్చయంతో చంద్రబాబు ఈ భారీ ప్రాజెక్టు ప్రతిపాదన చేశారు. ఇది పూర్తి అయితే, రాయలసీమ జిల్లాలకేకాకుండా నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు పుష్కలంగా నీరు లభిస్తుంది. ఇప్పటికే మూడు వంతులు పైగా పూర్తి అయిన పోలవరం కాలువల ద్వారా ఉత్తరాంధ్రకు నీటిని మళ్ళించవచ్చు. బనకచర్ల కర్నూలు జిల్లాలోనిది. ఇది బాగా వెనుకబడినప్రాంతం. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా బనకచర్లకు గోదావరి నీటిని మళ్లించవచ్చని, నిధులుంటే మూడేళ్ళలో దీనిని పూర్తి చేయవచ్చని పేర్కొంటున్నారు. అంతేకాక, ఈ ప్రాజెక్టు మూడు దశల్లో ఉంటుందనీ, దీని పరిధిలోకి వెలిగొండ ప్రాజెక్టు కూడా వస్తుందని చంద్రబాబు నాయుడు చెప్పారు.వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఇప్పటికి ఎన్నో దశాబ్దాల నుంచి పాలకులు ఊరిస్తున్నారు. అలాగే, కృష్ణా నది నుంచి రాయలసీమకు రావాల్సిన వాటా సక్రమంగా రావడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. బనకచర్లకు గోదావరి నీటిని తరలించినట్టయితే, రాయల సీమ కరవు శాశ్వతంగా తీరిపోతుందని భావిస్తున్నారు. బనకచర్ల ద్వారా రాయలసీమకు నీటిని మళ్ళించడం బృహ త్తర కార్యక్రమం. పోలవరం ప్రాజెక్టుకు ఇటీవల భారీగా నిధులు కేటాయింపులు జరిగాయి. దాంతో ఆ ప్రాజెక్టు పనులు వేగాన్ని పుంజుకున్నాయి. ఆ ప్రాజెక్టు ద్వారా కోస్తా జిల్లాలకే కాకుండా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నీరు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే 80లక్షల మందికి



తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగు నీరు అందుతుందని, 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చునని, పరిశ్రమలకు దాదాపు 20టిఎంసిల నీటిని వినియోగించవచ్చని అంచనా. రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో కూడిన ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టనున్నారు. మొదటి దశలో రూ.13,511 కోట్లతో 187 కిలోమీటర్ల మేర పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీలోకి ఎత్తిపోసి ఇందుకోసం కుడికాలువను 38,000 క్యూసెక్కుల స్థాయికి విస్తరించాలని, మార్గమధ్యంలో ఒక లిఫ్ట్ను ఏర్పాటు చేసి పదిసారంగాల ద్వారా రెండో దశలోరూ.28,360 కోట్ల అంచనా వ్యయంతో బొల్లా పల్లి రిజర్వాయరులోకి 150 టీఎంసీలు ఎత్తిపోయాలని, ఇందుకోసం కాలువను 24 వేల క్యూసెక్కుల సామర్థ్యంలో విస్తరించి ఆరు లిఫ్టులు ఏర్పాటు చేసి తరలించనున్నారు. మూడో దశలో రూ. 38,014 కోట్లతో బొల్లాపల్లి నుంచీ బనకచర్ల రెండు టీఎంసీల చొప్పున 300 టీఎంసీలు ఎత్తిపోసి మూడు లిఫ్టులతో 108.4 కిలోమీటర్ల మేర నీటిని తరలించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. కృష్ణా గోదావరి నదులు కలిస్తే తెలుగు రాష్ట్రాలకి కాదు పొరుగు రాష్ట్రాలకు సైతం సాగునీరు, మంచినీరు అందించే సామర్థ్యం మనకు దక్కుతుంది. అలా సాధిస్తే జలహారతి సార్థకం అవుతుంది. తెలుగు రాష్ట్రాలకు నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోగల శక్తి సామర్థ్యాలు కూడా ఉన్నాయి. ఇటీవల వరదల్లో ఎన్ని లక్షల క్యుసెక్కుల నీరు సముద్రం పాలైందో చూశాం. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి ప్రాజెక్టులకు మళ్లిస్తే కరవు పారిపోతుంది. మన వ్యవసాయిక దేశం దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానమనే ఆదర్శాన్ని నిజం చేసిన అపర భగీరథుడు చంద్రబాబు. వర్షాధారంపై ఆధారపడి తల్లడిల్లుతున్న రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయానికి ఎంతో స్వాంతన ప్రసాదించగల నిర్ధాయక చొరవ ఇది. ఏటా వ్యవసాయ రంగాన్ని, అన్నదాతలను అనావృష్టి అతలాకుతలం చేస్తున్న దురవస్థ నుండి దూరం చేయాలంటే, ఆంధ్రప్రదేశను అభ్యుదయ పదంలో నడిపించాలి అంటే నదుల అనుసంధానం తప్ప మరో మార్గం లేదని గుర్తించిన సియం చంద్రబాబు అందుకు అనుగుణంగా అపర భగీరథుడు అవతారం ఎత్తారు. రాష్ట్రంలో వ్యవసాయమే జీవనాధారంగా 60 శాతం పైగా ఉన్న గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే బృహత్తర లక్ష్యంతో అనుసంధానానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు.. రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రతి ఎకరానికి నీటి భద్రత కల్పించి రైతుకి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఆ లక్ష్య సాధన కోసం సంక్లిష్టమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి భారీ సాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ భారీ నీటి ప్రాజెక్ట్ పూర్తి అయితే రైతుల జీవితాల్లో స్పష్టమైన మార్పు వస్తుంది. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృతస్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలు, పరిశ్రమలకు మేలు జరగనుంది. పంటల దిగుబడి, ఆదాయంలో వృద్ధితో పాటు, రైతులు ప్రకృతి ఆధారిత సమస్యలను అధిగమించగలసమర్ధతను పొందుతారు. పర్యావరణంతో సమతుల్యంగా వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ ప్రాజెక్టుల పాత్ర అపారమని చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తున్నది అని ఆశిద్దాం. ●

# సెంచరీ రాకెట్ ప్రయోగానికి అంతా సిద్ధం

### ఇస్రో నూతన ఛైర్మన్ నారాయణన్ షార్‌లో పర్యటన, నావిగేషన్ సేవల కోసం ఎన్‌విఎస్ 02 ఉపగ్రహం రోదసిలోకి





శ్రీహరికోటలో సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై గగనానికి గురిపెట్టిన జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్, ఇస్రో కొత్త ఛైర్మన్ వి.నారాయణన్, అంతరిక్షంలోకి ఇస్రో ప్రవేశపెట్టనున్న నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 02

**శ్రీహరికోట (తడ),జనవరి 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అత్యంత ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. శ్రీహరికోట దీవిలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ల సంఖ్య 100కు చేరనుంది. ఈ కీలక ప్రయోగం ఈ నెల 29న ఉదయం 6.23 గంటలకు జరగనుంది. జిఎస్ఎల్‌వి-ఎఫ్15పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించారు. భూ, జల, వాయు మార్గాలలో వాహన చోదకులకు ఉపయోగపడేందుకు నావిక్ రెండవ సిరీస్‌లో ఎన్‌విఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. 2,250 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి జిపిఎస్ తరహా సేవలను మన దేశానికి అందించనుంది. కేవలం మన భూభాగంలోనే కాకుండా చుట్టుపక్కల 1500 కిలోమీటర్ల దూరం ఈ సేవలు అందుతాయి. భూమి నుంచి 170 కిలోమీటర్ల పెరిజి, 36,577 కిలోమీటర్ల అపోజిల జియో స్టేషనరి ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహం చేరి దేశానికి సేవలు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

**17వ జిఎస్ఎల్‌వి ప్రయోగం:** భారత శాస్త్రవేత్తలు ప్రారంభంలో జిఎస్ఎల్‌వి తరహా రాకెట్ల నిర్మాణానికి ఎంతో కష్టపడ్డారు. ముఖ్యంగా ఈ రాకెట్‌లోని కీలక దశ క్రయోజనిక్‌పై అమెరికా, రష్యా వంటి దేశాలు ఆంక్షలు విధించాయి. అవాంతరాలను తట్టుకొని స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని ఇస్రో సొంతంగా జిఎస్ఎల్‌వి రాకెట్లను ప్రయోగిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న జిఎస్ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ఈ సిరీస్‌లో 17వది. అభివృద్ధి చెందేటప్పుడు మూడు రాకెట్లు డి సిరీస్‌లో ప్రయోగించగా, 13వ నంబరును తప్పించి మరో 14 ఎఫ్ సిరీస్‌లో ప్రయోగించి ఉన్నారు. ప్రస్తుతం ఈ రాకెట్‌ను పూర్తి స్వదేశీసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఈవిధంగా 8వసారి మన సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ ఎత్తు 50.9 మీటర్లు కాగా, 420.7 టన్నుల బరువు ఉంటుంది. మూడు దశలతో ఈ రాకెట్‌ను ఇస్రో రూపొందించింది.

**కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో...**ఇటీవల ఇస్రోకు నూతన ఛైర్మన్‌గా నియమితులైన వి.నారాయణన్ ఆధ్వర్యంలో జిఎస్ఎల్‌వి-ఎఫ్15 ప్రయోగం జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక 100వ రాకెట్ ఆయనకు ఛైర్మన్‌గా తొలి రాకెట్ ప్రయోగం కావడం విశేషం. సోమవారం చెన్నై నుంచి శ్రీహరికోటకు చేరుకున్న వి.నారాయణన్ వివిధ అంతరిక్ష కేంద్రాల సందర్శనలు, గగన్‌యాన్ క్రూ మాడ్యూల్ పరిశీలన, భవిష్యత్ ప్రయోగాలపై సమీక్షలతో క్షణం తీరిక లేకుండా గడిపారు. అనంతరం మిషన్ రెడినెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాల్లో పాల్గొన్నారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్‌కు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్,ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు స్వాగతం పలికారు. మరో రెండురోజుల పాటు ఆయన ఇక్కడే ఉండి రాకెట్ ప్రయోగాన్ని మిషన్‌కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షిస్తారు. శ్రీహరికోట నుంచి వందవ ప్రయోగం జరుగుతున్న కారణంగా షార్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోనూ ఆసక్తి నెలకొంది. 5దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనలో ఇది ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నారు. ఇటీవల రాకెట్ల ప్రయోగాలు వేగం పుంజుకున్నాయి. ఎన్నో విభిన్న తరహా రాకెట్లను ఇస్రో రూపొందించి షార్ నుంచి ప్రయోగిస్తున్నారు. 100వ రాకెట్ కూడా విజయవంతమయితే శ్రీహరికోటకు ప్రపంచ వ్యాప్తంగా మరింత గుర్తింపు వస్తుందని నమ్ముతున్నారు. ఇప్పటివరకు జరిగిన 99 రాకెట్ ప్రయోగాల్లో ఏకంగా 89 ప్రయోగాలు విజయవంతం కావడం ఒక చరిత్ర. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలతో పాటు వివిధ ప్రైవేటుసంస్థలు, యూనివర్శిటీల విద్యార్థులు రూపొందించిన 592 ఉపగ్రహాలను ఇప్పటికి అంతరిక్షంలోకి అలవోకగా చేర్చి ఉన్నారు. ఇందులో 9రీఎంట్రీ ఉపగ్రహాలు కూడా ఉండటం ఒకవిశేషం. వీటిలో చంద్రయాన్-1, మంగళయాన్-1, చంద్రయాన్-2లతో ఒకే రాకెట్‌తో 104ఉపగ్రహాలను ప్రయోగించడంతో శ్రీహరికోట ప్రపంచప్రఖ్యాతిపొందింది. కమర్షియల్‌గా నుడాలర్లపంటపండిస్తోంది. 37దేశాలకు చెందిన 433విదేశీ ఉపగ్రహాలను పంపించి కమర్షియల్ లాభాల ఆర్జనకు షార్ పునాదిగా నిలిచింది.



# 15 గ్యారెంటీలతో ఆప్ మేనిఫెస్టో

### డ్రైవర్ల కుమార్తెల పెళ్లికి రూ.లక్ష, ఉచిత ప్రయాణం

### నిరుద్యోగులు లేని రాజధానిగా ఢిల్లీ

### 60యేళ్లు నిండిన వారికి ఉచిత వైద్యం

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను ప్రకటించింది. విద్యార్థులు, మహిళల ప్రయోజనాలే లక్ష్యంగా ఆప్ హామీల వర్షం కురిపించింది. పార్టీ జాతీయ కన్వీనర్ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దీనిని విడుదల చేశారు. ఉద్యోగాల కల్పన, మహిళా సమ్మాన్ యోజన, సంజీవని పథకం సహా తదితర హామీలు ఇందులో ఉన్నాయి. వృద్ధులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలను కల్పిస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వీటితోపాటు పలు సంక్షేమ పథకాలను కొనసాగిస్తామన్నారు. మొత్తం 15 గ్యారెంటీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఐదేళ్లలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని అన్నారు.

**ఇవీ ఆప్ గ్యారెంటీలు..** 1.నిరుద్యోగులకు లేని రాజధానిగా ఢిల్లీని మార్చడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు ఉద్యోగాల కల్పన. 2.మహిళా సమ్మాన్ యోజన పథకం కింద అర్హులైనమహిళలకు నెలకు రూ. 2,100. 3. సంజీవని పథకం కింద.. 60 యేళ్లు నిండిన వారికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఉచిత వైద్యం, నీటి సరఫరా బిల్లులు మాఫీ. 4. 24 గంటల నీటి సరఫరా, యూరప్‌లో మాదిరిగా రోడ్ల నిర్మాణం, యమునా నది శుభ్రం చేయడం. 5. డా. అంబేద్కర్ స్కాలర్‌షిప్ స్కీమ్, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఢిల్లీ మెట్రో ప్రయాణంలో 50 శాతం రాయితీ. 6. పూజారులు, గ్రంథీలు ఒక్కొక్కరికి రూ. 18 వేలు, కౌలుదారులకు ఉచిత కరెంటుతోపాటు ఉచిత నీటి సౌకర్యం, మురుగు నీటి వ్యవస్థను పరిష్కరించడం, రేషన్‌కార్డులు మంజూరు చేయడం. 7. ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్ల కుమార్తెల వివాహాలకు రూ. లక్ష అందజేత, వారి పిల్లలకు ఉచిత కోచింగ్, జీవిత బీమా. 8. రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యుఎ)లకు ప్రైవేటు గార్డులను ఆప్ అందించనుంది.

# మహాకుంభమేళాలో ఇప్పటి వరకు 14 కోట్ల మంది భక్తుల పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్, జనవరి 27:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. గంగా, యమున, సరస్వతీ నదులు కలిసే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 14 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 26వ తేదీ వరకూ త్రివేణి సంగమంలో 13.21 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించింది. అందులో పది లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు పేర్కొంది. ఇక సోమవారం ఉదయం 8 గంటల వరకూ దాదాపు 46.64 లక్షల మంది స్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.



సంక్రాంతి రోజున ప్రారంభమైన మహా కుంభమేళా వచ్చే 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యుపి సర్కారు అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

**కుంభమేళాలో కేంద్రమంత్రి అమిత్‌షా పుణ్యస్నానం**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భారీగా భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, యోగా గురు బాబారామ్‌దేవ్ కూడా పుణ్యస్నానమాచరించారు. కాగా, విదేశాల నుంచి కూడా భక్తులు అధికసంఖ్యలో పోటెత్తుతున్నారు. ఈ నెల 29న మౌని అమావాస్య కావడంతో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు (అమృత స్నానం) ఆచరించే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తంగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం వల్ల 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించిందని అంచనా. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడికల్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు లభించాయి.

### వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఆమోదం

# 29న ఓటింగ్.. 31న లోకసభకు తుది నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 27:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపిలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపిలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జెపిసి సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.





# ముడా స్కాంలో ఇడి దూకుడు..

### సిఎం సిద్దరామయ్య భార్యకు, మరో మంత్రికి నోటీసులు

**బెంగళూరు, జనవరి 27:**మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కామ్‌లో కర్ణాటక సిఎం సిద్ధరామయ్య కుటుంబ సభ్యులు కూడా ఇరుక్కునేలా కనిపిస్తోంది.

ఈ కేసులో తాజాగా సిద్ధరామయ్య భార్య పార్వతి, కర్ణాటక మంత్రి భైరాతి సురేష్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇడి గతేడాది అక్టోబర్‌లో దర్యాప్తు ప్రారంభించింది. ముడా భూముల కేటాయింపు అక్రమాల్లో మనీ లాండరింగ్ కోణంలో ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో సిద్ధరామయ్యతో పాటు ఆయన భార్య పార్వతి, ఆమె సోదరుడు బిఎం మల్లికార్జున స్వామి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇడి ఇదివరకే సిఎం సిద్ధరామయ్యకు నోటీసులు జారీ చేయడమే కాకుండా ఆయన సన్నిహితుల ఇళ్లలో సోదాలు కూడా నిర్వహించింది. ఈ కేసులో ఇడి గతంలో లోకాయుక్తకు లేఖ రాయడం వివాదాస్పదమైంది. ముడాకు చెందిన రూ.700 కోట్ల భూమిని అక్రమంగా డీ నోటిఫై చేశారని ఆరోపించింది. ఇందులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించింది.

దీనిపై సిఎం సిద్ధరామయ్య మండిపడ్డారు. ఇడి రాజకీయ దురుద్దేశాలతో తన పరిధి దాటి వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ముడా స్కాం వ్యవహారంపై డిప్యూటీ సిఎం డికె శివకుమార్ కూడా స్పందించారు. ఒకే కేసులో లోకాయుక్త, సిబిఐ ఎలా విచారిస్తాయని ప్రశ్నించారు. దీని వెనుక కేంద్రం రాజకీయ దురుద్దేశం ఉందని ఆరోపించారు. ఏ కేసులోనూ రెండు దర్యాప్తు సంస్థలు అవినీతి అంశంపై విచారించకూడదని ఆయన తెలిపారు.

# మారాల్సింది సమాజమే.. ఏమీ చేయలేం!

### గృహహింస చట్ట సవరణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** వరకట్నం, గృహహింస చట్టాల్లో సంస్కరణలు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమాజమే మారాలని.. అందులో ఏమీ చేయలేమని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న వరకట్న, గృహహింస చట్టాలు దుర్వినియోగమవుతున్నాయని వాటిని సంస్కరించాలని పిటిషన్‌లో కోరారు. చట్టాలను సమీక్షించేందుకు ఓ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ టెకీ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. చట్టబద్ధంగానే తన భార్య వేధింపులకు గురి చేస్తుందంటూ చట్టంలోని లొసుగులను బయటపెట్టాడు. టెకీ ఆత్మహత్య తర్వాత వరకట్నం, గృహహింస చట్టాల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున చర్చ ప్రారం భమైంది. ఈ క్రమంలోనే చట్టంలో సంస్కరణ తీసుకురావాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను సమీక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయనిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రలతో కూడిన ధర్మాసనం తిరస్కరించింది. సమాజమే మారాలని.. ఇందులో కోర్టులు ఏం చేయలేమని బెంచ్ స్పష్టం చేసింది. వివాహ నమోదు సమయంలో ఇచ్చిన కానుకలను సైతం నమోదుచేయాలని తివారీ డిమాండ్ చేశారు. దాంతోపాటు ఐపిసి సెక్షన్498ఏకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను అమలు చేయాలని కోరారు. చట్టాల్లో సం స్కరణలు తీసుకురావడం ద్వారా అమాయక వ్యక్తుల ప్రాణాలను కాపాడవచ్చని, చట్ట ఉద్దేశం సైతం నెరవేరుతుందని పిటిషనర్ పేర్కొన్నారు.



# అక్రమ వలసదారులు వేగంగా బయటకు

### గురుద్వారాల్లో చేపడుతున్న తనిఖీలు

**వాషింగ్టన్, జనవరి 27:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలను వదలడంలేదు. హెమ్‌ల్యాండ్ సెక్యూరిటీకి చెందిన అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీల్లోని ఈ ప్రార్థనా మందిరాల్లోనూ తనిఖీలు చేయడంపై సిక్కు సంస్థలు మండిపడుతున్నాయి. గురుద్వారాల పవిత్రతకు ఈ చర్య ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేర్పాటువాదులు, అధికారిక పత్రాలు లేని వలసదారులు వీటిని ఉపయోగించుకోవచ్చంటూ అమెరికా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకు వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ తాను ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు అని ఇదివరకు వైట్ హౌస్ వెల్లడించింది. మరోవైపు, అక్రమవలసలకు తాము వ్యతిరేకమని, ఎందుకంటే అది పలు రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది. అయితే వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికా, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసు కువచ్చే వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. సంబంధిత డాక్యుమెంట్లను తమతో పంచుకుంటే వాటిని పరిశీలించి స్వదేశానికి తీసుకువస్తామని పేర్కొంది.



### అంతరిక్షంలో తాను గుర్తించిన గ్రహశకలానికి

# పేరు పెట్టే అవకాశాన్ని దక్కించుకున్న భారత విద్యార్థి

**న్యూఢిల్లీ, జనవరి 27:**ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన విద్యార్థి దక్ష్ మాలిక్ (14)కు అరుదైన ఘనతను సాధించాడు. తాను కనుగొన్న గ్రహశకలానికి తనే పేరు పెట్టే అవకాశాన్ని నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ అతడికి ఇచ్చింది. నాసాతో భాగస్వామి అయిన ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2023లో దక్ష్ మాలిక్ తన స్నేహితులతో కలిసి ఓ గ్రహశకలాన్ని గుర్తించాడు. ఇంటర్నేషనల్ ఆస్టరాయిడ్ డిస్కవరీ ప్రాజెక్ట్ కింద దక్ష్ తన ఇద్దరు స్నేహితులకు 2022లో గ్రహశకలాన్ని కనుగొనేందుకు అవకాశం లభించింది. వారి స్కూల్‌కు చెందిన ఆస్ట్రోనమీ క్లబ్ నాసా ఆధ్వర్యంలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రోనమికల్ సెర్చ్ కొలాబరేషన్‌కు మెయిల్ పంపడంతో వారికి ఈ అవకాశం లభించింది. దీంతో ఏడాదిన్నరపాటు అంతరిక్షాన్ని శోధించి 2023లో ఈ గ్రహశకలాన్ని కనుగొన్నారు. నాటి నుంచి దాని పేరు 2023 ఒజి 40గా కొనసాగుతోంది. ప్రస్తుతం దానికి శాశ్వత పేరును పెట్టే అవకాశాన్ని నాసా కల్పించింది. దీనిపై దక్ష్ మాలిక్ స్పందిస్తూ చిన్ననాటి నుంచి తనకు అంతరిక్షం గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండేదన్నారు. గ్రహాలు, సౌరవ్యవస్థకు సంబంధించిన నేషనల్ జియోగ్రాఫిక్ డాక్యుమెంటరీలు తరచూ చూసేవాడినని పేర్కొన్నారు. తాను ఎన్నాళ్లగానో కన్నకల ఇప్పుడు సాకారం అయిందని ఆనందం వ్యక్తం చేశాడు. దీన్ని కనుగొనడానికి పనిచేస్తున్న క్రమంలో తాను నాసాలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలా ఊహించుకునేవాడినని తెలిపాడు. ప్రస్తుతం తమ మనసులో డిస్ట్రాయర్ ఆఫ్ ది వరల్డ్, కౌంట్‌డౌన్ వంటి పేరు ఉన్నాయని తెలిపాడు.



# ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి..

**డెహ్రాడూన్, జనవరి 27:** బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి వచ్చింది. దానిలోని విధివిధానాలకు సంబంధించిన పోర్టల్‌ను ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు. ఉమ్మడి పౌరస్మృతి ద్వారా పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి వెల్లడించారు. ఈ రోజు ఉత్తరాఖండ్‌కే కాకుండా యావత్ దేశానికి చారిత్రాత్మకమైన రోజని దేశంలో యూసిసిని అమలుచేసిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచిందన్నారు. ఉమ్మడి పౌరస్మృతి అమలుతో నిజమైన మహిళా సాధికారత కనిపిస్తుందని పేర్కొన్నారు. వారి హక్కులను కాలరాసే బాల్య వివాహాలు, ట్రిపుల్ తలాక్, విడాకులు, ఆస్తుల వారసత్వం, బహుభార్యత్వం వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి యుసిసి తోడ్పడుతుందని దామి తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి ఏ మతానికి, వర్గానికి వ్యతిరేకం కాదనే విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 కింద పేర్కొన్న పలుషెడ్యూల్డ్ తెగలను దీనినుంచి దూరంగా ఉంచామని, తద్వారా ఆ తెగలు వారి హక్కులను పరిరక్షించుకోవచ్చని అన్నారు. యూసిసిలోని కీలక అంశాలు: వివాహం, విడాకులు, ఆస్తుల వారసత్వం, ఆస్తి వీలునామాల రూపకల్పన వంటి అంశాల్లో లింగసమానత్వాన్ని సాధించేలా ఉంటుంది. మతాలతో సంబంధం లేకుండా ఉత్తరాఖండ్‌లో లింగ సమానత్వాన్ని సాధించేందుకు దోహదం చేయనుంది. సహ జీవన సంబంధాలను క్రమబద్ధీకరించే నిబంధనను యూసిసిలో పొందుపరిచారు. సహజీవనం చేస్తున్నవారు ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం తరఫున ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసారు. సైనికులు, వాయుసేనలో పనిచేస్తున్నవారు, యుద్ధంలో నిమగ్నమై ఉన్నవారు, నౌకాదళంలో ఉన్నవారికోసం ప్రివిలేజ్డ్ విల్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వారు అత్యవసర పరిస్థితుల్లో ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని వీలునామాను వేగంగా, సులభంగా తయారు చేయించవచ్చు. అన్ని మతాలకు చెందిన స్త్రీ, పురుషులకు కనీస వివాహ వయస్సు ఒకేలా ఉంటుంది. అన్ని మతాల్లో బహుభార్యత్వాన్ని నిషేధించారు. హలాల్ విధానంపై నిషేధం విధించారు.





# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబంపై యూనస్ సర్కార్ చర్యలు..

**ఢాకా, జనవరి 27:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టేందుకు అక్కడి ప్రభుత్వం వెనుకాడటంలేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన యూనస్ సర్కార్ తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె ఢిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు. వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా నాడీ సంబంధ రుగ్మతలపై పనిచేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరెప్షన్ కమిషన్ సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇకచర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. ఆమెను డబ్ల్యుహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఎసిసి ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులో భాగంగా ఎసిసి దేశంలోని వైద్య, విదేశాంగశాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం అని ఓ అధికారి పేర్కొన్నారు. మరోవైపు షేక్ హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమయితే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూఢిల్లీకి పలు మార్లు లేఖలు రాసింది. హసీనా ప్రభుత్వం అనంతరం అధికారం చేపట్టిన మహ్మద్ యూనస్ హయాంలో భారత్‌తో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాదు పాక్‌తో ఢాకా అంటకాగుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

28-1Pg6exHMNWJQE.qxd:28-1Pg6exHMNWJQE.qxd 1/1/02 7:22 AM Page 1





సీఎం చంద్రబాబును కలుసుకుని కృతజ్ఞతలు తెలుపుతున్న ఆర్యవైశ్యసంఘాలు

## అధికారికంగా వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినం

### సీఎం చంద్రబాబుకు ఆర్యవైశ్య సంఘాల కృతజ్ఞతలు

**విజయవాడ., జనవరి 27, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ విదియ తిథి నాడు రాష్ట్ర కార్యక్రమం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 181 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఆర్యవైశ్యులు ఎంతో పవిత్రంగా భావించే అమ్మవారి ఆత్మార్పదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వైశ్యసంఘాలు కోరుతున్నాయి.ఈ క్రమంలో ప్రభుత్వం ఈ దినాన్ని అధికారికంగా నిర్వహణకు ఉత్తర్వులు ఇవ్వడంపై ఆర్యవైశ్య సంఘాలు సీఎం చంద్ర బాబుకు ధన్యవాదాలు తెలిపాయి. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి(పారేపల్లి) రాకేష్ ఆధ్వర్యంలో సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన ఆర్యవైశ్య సంఘాల ప్రతి నిధులు కలుసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును అధికారికంగా నిర్వహించాలని ఎన్నికల ప్రచార సమయంలో చంద్రబాబును ఆర్యవైశ్య సంఘాలు కోరగా మేనిఫెస్టోలో ఈ మేరకు హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుతూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఇరు కుల రామకృష్ణ,ఆరవీటి నిర్మల, సేగు షణ్ము ఖం, ఎంవీబీ,గురు బ్రహ్మం తదితరులు ఉన్నారు.




సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

## పాఠశాలలపై పర్యవేక్షణకు క్లస్టర్ విధానం

### విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే సమీప పాఠశాలల్లో విలీనం

### రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు

**తిరుపతి కలెక్టరేట్, జనవరి 27 ప్రభాతవార్త:** పాఠశాలలపై పర్యవేక్షణ పెంచేందుకు క్లస్టర్ విధానాన్ని తీసుకుని వచ్చినట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మహతి ఆడిటోరియంలో పాఠశాల విద్య బలోపేతం, నూతన విద్యావిధానంపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు తిరుపతి, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, సుమిత్ కుమార్, తిరుపతి, చిత్తూరు జిల్లాల విద్యాశాఖాధికారులు కె.వి ఎన్ కుమార్, వరలక్ష్మి, ఎంఈవోలు, క్లస్టర్ హెచ్ఎంలతో కలిసి ప్రాంతీయ సదసఉ్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో తీసుకొస్తున్న మార్పులు, జీవో 117 రద్దు, నూతనంగా తీసుకొచ్చిన క్లస్టర్ విధానంతో కలిగే ప్రయోజనాలు తదితర వాటి గురించి వివరించారు. స్కూల్ క్లస్టర్ విధానంలో ఆ క్టసర్ పరిధిలోని స్కూళ్ళపై మండల స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తున్నారని, దీని వలన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అందుకే క్లస్టర్ విధానాన్ని తీసుకొచ్చామని, దీని వలన ఆయా క్లస్టర్ పరిధిలోని స్కూళ్ళపై ఆ క్లస్టర్ హెచ్ఎం ప్రతి రోజు పర్యవేక్షణ చేయడంతో ప్రయోజనం ఉంటుందన్నారు. అయితే ఇక్కడ ఎంఈవోలకు ఎలంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు ఉంటాయని, ఎవరూ ఆందోళన చెందకూడదని, ఎంఈవోల పవర్స్ వారికే ఉంటాయని చెప్పారు. ఇకపై మండల విద్యాధికారుల బదిలీలకు కౌన్సిలింగ్ ఉండదని, తహశీల్దార్లు, ఎంపీడీవోల బదిలీల మాదిరిగానే ఉంటాయన్నారు. స్కూళ్ళ ఎన్‌రోల్‌మెంట్‌ల్లో తప్పులు ఉంటున్నాయని, వాస్తవమైన వివరాలు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి పంచాయతీని ఓ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలల బలోపేతానికి నిరంతర కృషి జరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్య బలోపేతాన్ని లక్ష్యంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర, మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్‌రెడ్డి, కడప ఆర్‌జేడీ శ్యాముల్, డెప్యూటీ డీఈవోలు, ఎంఈవోలు, క్లస్టర్లు, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ప్రపంచశ్రేణి ఇంధన పరివర్తన కేంద్రం

### బ్యూరో ఆఫ్ ఎనర్జీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మధ్య ఎంఒయు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** దేశంలో తొలిసారిగా ఇంధన పరివర్తనపై ప్రపంచ స్థాయి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. వాతావరణ మార్పులను సమర్థవంతంగా ఎదుర్కోవడమే లక్ష్యంగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, ఇంధన పరిశోధన సంస్థతో కలిసి దీన్ని చేపట్టింది. దీనికి సంబంధించి ఈ రెంటి మధ్య హైదరాబాద్‌లో సోమవారం హైదరాబాద్‌లో అవగాహనా ఒప్పందం కుదిరింది. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం ఉద్గారాల తగ్గింపు మార్గాలు, కీలకమైన రంగాల్లో గ్రీన్ హౌస్ ఉద్గారాల ప్రాథమిక అంచనా సహా ఇంధన పరివర్తన మార్గాలపై పరిశోధలు, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ సామర్థ్యాలు పెంచడం, వీలైనంత నష్టాలను తగ్గించడం, రియల్ టైం ఇంధన పర్యవేక్షణ కోసం ఏఐ, ఐవోటీ వంటి విధానాలను అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలు, పర్యావరణ ప్రయోజనాలు సహా ఇంధన పరివర్తన వల్ల కలిగే సామాజిక, ఆర్థిక ప్రభావాలను మదింపు చేయడం, పరిశ్రోధనా అధ్యయనాల ద్వారా పరిపూర్ణ ఆర్థిక విధానాలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఖట్టర్ మాట్లాడుతూ ఈ కేంద్రం ఏర్పాటు నిర్ణయం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో దేశ చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు.

స్వచ్ఛ ఇంధనానికి మారే విషయంలో అత్యాధునిక పరిశోధనలు, సహకారం, నవీన ఆవిష్కరణలకు ఈ కేంద్రం ఉత్ప్రేరకంలా పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర విద్యుత్ శాఖ అదనపు కార్యదర్శి నాగులపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించకుంటే సిఎం, మంత్రుల నివాసాలను ముట్టడిస్తాం

### తెలంగాణ సర్పంచుల సంఘం జెఎసి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఫిబ్రవరి 5న ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని తెలంగాణ సర్పంచుల సంఘం జెఎసి అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకాలంలో బిల్లులు పలువురు సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. ఒక్క స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారానే రూ.650కోట్లు రావాల్సి ఉందని, ఆర్థిక శాఖలో ఓఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి కమిషన్లు ఇచ్చిన కాంట్రాక్టర్లకే బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఏసీబీతో పాటు ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు.

ఫిబ్రవరి 5న జరిగే ముఖ్యమంత్రి, మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచ్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు గుంటి మధు సూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాంపాక నాగయ్య, నర్సింహనా యక్, సహాయ కార్యదర్శి మేడబోయిన గణేశ్ ముదిరాజ్, పూర్ణచందర్‌గౌడ్, జూలకంటి మమత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అవకాశాలను వినియోగించుకోవాలి

### పర్యాటక అభివృద్ధికి కొన్ని నిబంధనలు సడలించాలి : శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేక పోతున్నామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. సోమవారం నగరంలో జరిగిన రీజనల్ ఇన్వెస్టర్ సమితిలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు పర్యాటకానికి అనువుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు లేక పోవడం వల్ల పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. లంబసింగి భద్రాచలం మధ్య దట్టమైన అటవీ ప్రాంతం ఉందని ఈ ప్రాంతానికి అనుకూలంగా పర్యాటక ప్రాజెక్టను రూపొందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాగా గిరిజన ప్రాంతాలలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటుకు కేవలం గిరిజన ప్రజలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని, వివిధ కారణాలవల్ల వారు ప్రాజెక్టు చేయలేకపోతున్నారని, దీనికి సంబంధించి ఉన్న చట్టాన్ని సవరిస్తే గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని స్పీకర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు చేసుకుంటే వాటిని అధికారులు సంవత్సరం వరకు పరిష్కరించడం లేదని, ఇకపై అలా కాకుండా నెల రోజుల్లో ఆ ప్రాజెక్టుకు అనుమతి వస్తుందో, రాదో తేల్చి చెప్పాలని అధికారులను ఆదేశించారు. అలాగే విశాఖ బీచ్ లో బీచ్ కబడ్డీ బీచ్ వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షించేందుకు కొన్ని నిబంధనలను సడలించాలని సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా విశాఖలో ప్రాంతీయ పర్యాటక సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని మంత్రి దుర్గేష్ చెప్పారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 825 రూమ్‌లు ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని తద్వారా టూరిజం రంగంలో 2,567 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సదస్సులో రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టుల ఎంవోయూలపై సంతకం చేశామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటు చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఐదేళ్లలో రాష్ట్రంలో 50,000 రూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా నేడు కుదుర్చుకున్న విలువైన 6 ఎంవోయూలను తొలిమెట్టుగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఇటీవలే నూతన పర్యాటక పాలసీ 2025-29 తీసుకువచ్చామని మంత్రి దుర్గేష్ తెలియజేశారు దరఖాస్తులు సమర్పించిన నెలరోజుల్లోనే సాధ్యాసాధ్యాలను పూర్తిగా పరిశీలించి ఎస్ ఆర్ నో చెప్పేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.



సోమవారం విశాఖలో పర్యాటక బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్. చిత్రంలో శాసనసభ స్పీకర్ అయ్యనపాత్రుడు తదితరులు

**పీ4 విధానంలో పర్యాటకాభివృద్ధి**

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాల వల్ల పర్యాటక రంగ అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి ఆదాయం వచ్చే హోటళ్లను కూలగొట్టి స్వంత అవసరాల కోసం రాజప్రసాదాల్లాంటి ప్యాలెస్‌లు నిర్మించడం దారుణం అన్నారు. పర్యాటక అభివృద్ధిలో మంత్రి కందుల దుర్గేష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని పర్యాటక సెక్రటరీ అజయ్ జైన్ అన్నారు. పర్యాటక శాఖ, కార్పొరేషన్ కు మంత్రి దుర్గేష్ అద్భుతమైన సహకారం అంది స్తున్నారని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ చెప్పారు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అరకు చలి ఫెస్టివల్ బ్రోచర్ విడుదల చేశారు.

కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారా యణ మూర్తి, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్రప్రసాద్, అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జీసీసీ ఎండీ, హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరాస్వామి, గిరిజన కో - ఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కల్పన కుమారి, ఏపీ ట్రావెల్ అండ్ టూర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, ఏపీటీడీసీ బోర్డు మెంబర్స్, టూరిజం ఈడీ పద్మావతి, ఏపీటీడీసీ, ఏపీ టూరిజం అథారిటీ అధికారులు, ఇన్వెస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మన్నవరానికి పూర్వ వైభవం: ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు, ఉద్యోగవకాశాల కోసం నిరీక్షిస్తున్న యువతీ యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సోమవారం తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటును పరిశీలించిన ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది మహాశివరాత్రికి రూ.5 కోట్లు ఖర్చు చేసినట్లు రికార్డులు చెబుతున్నాయని ఇందులో సగానికి పైగా అప్పటి పాలకులు పప్పు బెల్లాల్లా పంచుకున్నారని తమ అనుచరులకు కట్టబెట్టారని సుధీర్‌రెడ్డి ఆరోపించారు.

**మన్నవరం పరిశ్రమలకు పూర్వ వైభవం:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ప్రత్యేక్షంగా పరోక్షంగా సుమారు పది వేల మందికి ఉపాధి కల్పించుటకు ఆరువేల కోట్లతో ఎన్‌టిపిసి కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి కారకాల తయారికి భారీ పరిశ్రమను తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 2009లో సాధించారన్నారు.కానీ ఆచరణలో అది అమలు జర గలేదు. ఈ పరిశ్రమకు ప్రభుత్వం ఎకరా రూపాయి లెక్కన సుమారు 800 ఎకరాలను కేటాయించి రిజిస్ట్రేషన్ చేసారన్నారు. అయితే ఎన్‌టిపిసి,కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన భెల్ ప్రాజెక్టు అటకెక్కింది. గతంలో (2014-19) తాము పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కోసం వత్తిడి తెచ్చామన్నారు.ఈ ప్రాజెక్టుకు రాజకీయ గ్రహణంతో ముందుకుసాగ లేదన్నారు.ఈ పరిశ్రమకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారాలోకేష్ దృష్టికి తెచ్చామని ఒరెండేళ్ళ క్రితం నారాలోకేష్ యువగళం పాదయాత్రలో శ్రీకాళహస్తికి వచ్చినపుడు కూడా ఆయన దృష్టికి తెచ్చామన్నారు. ఈ పరిశ్రమ ముందుకు సాగలేదు కాబట్టి 40 ఎకరాలు వారికి కేటాయించి మిగిలిన భూములను స్వాధీనానికి కలెక్టర్‌కూడా పరిశీలించారన్నారు. ఇక్కడ భూములను స్వాధీనం చేసుకొని పరిశ్రమలకు కేటాయించనున్నట్లు వివరించారు.ఇప్పటికే ఒరెండు భారీ పరిశ్రమలు ఇక్కడకు రావటానికి సుముఖంగా ఉన్నారన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాలను ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా అనుమతిస్తామన్నారు.ఇక్కడ పరిశ్రమలు వస్తే ఇటు శ్రీకాళహస్తి, అటు వెంకటగిరి నియోజకవర్గ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని సుధీర్‌రెడ్డి వివరించారు. శాసనసభ్యులు సమన్వయంతో పని చేస్తామన్నారు. మన్న వరానికి పూర్వ వైభవంతో పాటు ఈ మండలంలో అపాచి పరిశ్రమ పునాదులకే పరిమితమై ఉందని ఆ పారిశ్రామిక వెత్తలతో చర్చిస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామని సుదీర్‌రెడ్డి వివరించారు.



## యుజిసి మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

### వాటిని వ్యతిరేకిస్తున్నాం: తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్తగా ప్రతిపాదించిన వీసీ నియామకాలతో పాటు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి వ్యతిరేకించింది. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా యూజీసీ వ్యవహరిస్తోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి తెలిపారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ లోని కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి కలిసిన మీడియాతో మాట్లాడారు.ప్రభుత్వ యూనివర్సిటీ లకు రూపాయి ఇవ్వరు కానీ రెగ్యులేషన్స్ పేరుతో పెత్తనం చెలాయించడమేంటనీ బాలకిష్టారెడ్డి యూజీసీని ప్రశ్నించారు. ఫ్యాకల్టీ, వైస్‌చాన్సలర్ల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత దెబ్బతిం టుందన్నారు. కొత్త మార్గదర్శకాలతో వీసీల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళుతుందన్నారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామన్నారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని.. త్వరలోనే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖరాస్తారని తెలిపారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని రాష్ట్రంలోని యూనివర్సిటీలకు చెబుతామన్నారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదని, కేంద్రం ఎవరినైనా నియమించొచ్చని తెలిపారు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం సరైంది కాదన్నారు. తద్వారా విద్యార్థులకు సరైన బోధన అందదన్నారు.డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు మూడుసార్లు సమావేశాలను నిర్వహించామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి యూనివర్సిటీలకి పంపిస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా.. ఉపాధి అవకాశాలు ఉండేలాగా సిలబస్‌ను రూపొందిస్తున్నట్టు ప్రొఫెసర్ బాలికిష్టా రెడ్డి తెలిపారు.

## అల్ప్రాజోలం తయారీదారుడి రూ.30 కోట్ల ఆస్తుల జప్తు

### వివరాలు వెల్లడించిన టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** కల్తీ కల్లు తయారీలో వాడే అల్ప్రా జోలంను తయారుచేస్తూ దానిని తనకు పరిచయమున్న కల్లు కాంపౌండ్లకు విక్రయిస్తున్న గుడికాడి లింగంగౌడ్ (38)కు సంబంధించి రూ. 30 కోట్ల ఆస్తులను తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) జప్తు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సోమవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్‌లోని కొండాపూర్‌కు చెందిన లింగం గౌడ్‌ను గత ఏడాది మార్చి నె లలో అల్ప్రాజోలం విక్రయిస్తున్న కేసులో మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. అప్పట్లో అతని వద్ద భారీగా అల్ప్రాజోలం పట్టుబడింది. కాగా ఉస్మానియా యూని వర్సిటీ నుంచి ఆర్గనిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి పట్టా అందుకున్న లింగం గౌడ్ సమాజానికి మేలు చేయాల్సింది పోయి ద్రోహం తలపెట్టాడు. విజయవాడలో ఏకంగా అల్రా ప్జోలం ఫ్యాక్టరీని 2021లో ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లో తనకు తెలిసిన కల్లు కాంపౌండ్ల నిర్వాహకులకు కల్తీ కల్లు తయారీ కోసం అమ్మేవాడు. కాగా అల్ప్రాజోలం విక్రయించే క్రమంలో ఇతను తన కంపెనీ భాగస్వామి కిరణ్ కుమార్‌తో పేట్ బషీరాబాద్ పోలీసులకు దొరికిపోయాడు. అంతకు ముందే లింగం గౌడ్ పలుమార్లు అరెస్టయి వుండడంతో అతని ఆస్తుల జప్తుకు చెన్నైలోని కేంద్ర నార్కోటిక్ విభాగానికి టి.నాబ్ లేఖ రాయగా అక్కడి నుంచి అనుమతి లభించింది.

దీంతో టి.నాబ్ లింగం గౌడ్‌కు సంబంధించి శంకరంపేట్‌లోని 5.950 ఎకరాల పట్టా భూమి, సూరారంలోని 142 చదరపు గజాల విస్తీర్ణం గల 7.20 లక్షల రూపాయల ఇల్లు, కొండాపూ ర్‌లోని 28.76 లక్షల రూపాయల ప్లాట్ శంకరంపేట్‌లో గల వ్యవసాయ పొలం 0.0300 ఎకరాల పొలాన్ని దీంతో పాటు రామాయం పేట, చేగుంటలో గల రెండు ఓపెన్ ప్లాట్లు రామాయం పేటలోని వ్యవసార పొలం, మహారాష్ట్రలోని ఔరంగా బాద్‌లోని 1.20 ఎకరాల వ్యవసాయ పొలం, బ్యాంకులలో గల కొంత నగదును జప్తు చేశారు. వీటి విలువ 30 కోట్ల రూపాయలుగా తేలింది.

## హైదరాబాద్‌లో అగ్రి, హార్టికల్చర్ మేళా

### 30వ తేదీ నుండి ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** అగ్రికల్చర్, హార్టీకల్చర్ ఉత్పత్తులతో 17 వ గ్రాండ్ నర్సరీ మేళా పేరుతో ఆల్ ఇండియా హార్టీకల్చర్ మేళాను నిర్వహిస్తున్నట్లు మేళా ఇన్‌ఛార్జీ ఖలీద్ అహ్మద్ తెలిపారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని మంత్రులు నివాసంలో గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హార్టీకల్చర్ డైరెక్టర్ యాస్మీన్ బాషా ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 3 తేదీ వరకు 5 రోజుల పాటు ప్రదర్శన ఉంటుందన్నారు. టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ వంటి కొత్త పద్ధతులను షోలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మేళాను ప్రదర్శిస్తామన్నారు.

## ఎల్ఐసిలో రిపబ్లిక్ డే వేడుకలు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రిపబ్లిక్ డేను పురస్కరించుకుని హైదరాబాద్ ఎల్ఐసి జోనల్ కార్యాలయలో జెడ్ఎం పునీత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్ఐసిలో సాంకేతిక పురోగతి పాలసీదారులకు ఉత్తమ సేవలను అందించడంలో సహాయ పడుతోందన్నారు. కస్టమర్ సాధ్య మైనంత తక్కువ సమయంలో సేవ లను పొందేం దుకు వీలు కల్పిం చే అనేక సౌకర్యాలు వచ్చా యని చెప్పారు. మారుతున్న సామాజిక, ఆర్థిక దృ ష్టాంతంలో, జాతీ య ప్రయోజనాల ఎజెండా ఎక్కువగా వర్కింగ్ గ్రూపుల క్రియాశీల భాగస్వామ్యం ద్వారా నిర్ణయించబడుతుందని తెలిపారు. ఏజెంట్లు మరియు ఉద్యోగులు నిజాయితీ మరియు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఇది దేశాన్ని బలోపేతం చేయడా నికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.సతీష్, భరద్వాజ్, జోసెఫ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ.569 కోట్లు జమ

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో రూ.569 కోట్లు జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని 4,41,911 మంది రైతులకు సంబంధించి 9,48,333 ఎకరాల భూమికి సోమవారం జమ చేసినట్లు ఒక ప్రకటనలో చెప్పారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని ఇస్తున్నామన్నారు. ఒక్కో జిల్లాలో ప్రతి మండలానికి ఒక్కో గ్రామం చొప్పున మొదట విడుదల చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.14.49 కోట్లు, కొత్తగూడంలో రూ.39.07 కోట్లు, హన్మకొండలో రూ.14.30 కోట్లు, జగిత్యాలలో రూ.39.07 కోట్లు, జనగామలో 15.91 కోట్లు, భూపాలపల్లిలో రూ.8.67 కోట్లు, గద్వాలలో రూ.12.47 కోట్లు, కామారెడ్డిలో రూ.8.35 కోట్లు, కరీంనగర్‌లో రూ.15.96 కోట్లు, ఖమ్మంలో రూ.28.42 కోట్లు, ఆసిఫాబాద్‌లో రూ.8.62 కోట్లు, మహబూబాబాద్‌లో రూ.18.14కోట్లు, మహబూబ్‌నగర్‌లో రూ.17.27 కోట్లు, మంచిర్యాలలో రూ.8.72 కోట్లు, మెదక్‌లో రూ.14.06 కోట్లు, మేడ్చల్‌లో రూ.14 కోట్లు, ములుగులో రూ.8.26 కోట్లు, నాగర్ కర్నూల్‌లో రూ.23.05 కోట్లు, నల్లగొండలో రూ.46.93 కోట్లు, నారాయణపేటలో రూ.13.87 కోట్లు, నిర్మల్‌లో రూ.10.56 కోట్లు, నిజామాబాద్‌లో రూ.46.93 కోట్లు, పెద్దపల్లిలో రూ.10.14 కోట్లు, సిరిసిల్లలో రూ.12.26 కోట్లు, రంగారెడ్డిలో రూ.20.32 కోట్లు, సంగారెడ్డిలో రూ.24.15 కోట్లు, సిద్దిపేటలో రూ.36.76 కోట్లు, సూర్యాపేటలో రూ.37.84 కోట్లు, వికారాబాద్‌లో రూ.11.18 కోట్లు, వనపర్తిలో రూ.12.25 కోట్లు, వరంగల్‌లో రూ.12.86కోట్లు,భువనగిరి జిల్లాలో రూ.26.95 కోట్ల విడుదల చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పంట పెట్టుబడి సహాయాన్ని పెంచి రైతు భరోసా పథకాన్ని కూడా మొదలు పెట్టడం జరిగిందని, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసాని అందచేస్తామని చెప్పారు.

## సైబర్ నేరాల నివారణకు ఫిబ్రవరి 18, 19వ తేదీల్లో ఉన్నతస్థాయి సదస్సు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** దేశంలో నానాటికి పెరిగిపోతున్న సైబర్ నేరాలను పటిష్టంగా నివారించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వచ్చే నెల 18, 19వ తేదీలలో హైఐసిసిలో ఉన్నతస్థాయిలో సదస్సు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన కర్టన్‌రైజర్ కార్యక్రమం కమాండ్ కంట్రోల్‌లోని సైబర్ సెక్యూ రిటీ బ్యూరో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించారు.

ఈ విభాగం డిజి శిఖా గోయల్ నేతృత్వంలో ఈ కార్యక్రమంజరిగింది.



# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో ఉండను

### వేరే వారికి అవకాశం ఇవ్వాలని నా అభిప్రాయం -౹ నారా లోకేష్ స్పష్టీకరణ

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** పార్టీ నియమావళిని అనుసరించి త్వరలోనే జాతీయ కార్యవర్గ ఏర్పాటు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీకి ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనకు ఏ బాధ్యతలు ఇచ్చినా, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పుకొచ్చారు. తాను పార్టీకి ఏ రోజు చెడ్డ పేరు తీసుకురాలేదని, పాదయాత్రలో కూడా పార్టీకి చెడ్డపేరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నానని లోకేష్ చెప్పారు. క్రమశిక్షణతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని తన లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. పార్టీని సంస్థగతంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నానని, ఈ నేపథ్యంలో తాను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో ఉండబోనని లోకేష్ స్పష్టం చేశారు. త్వరలోనే పొలిటి బ్యూరోలో కూడా ఈ అంశాన్ని తీసుకువస్తానని, తన స్థానంలో వేరే వారికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని నారా లోకేష్ వివరించారు. పార్టీలో గ్రామస్థాయి నాయకులు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలన్నది తన ఆకాంక్ష అని లోకేష్ పేర్కొన్నారు.



## యువగళం పాదయాత్రలో.. ఇచ్చిన హామీలను

# నిలబెట్టుకుంటా..!

- పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో పనిచేస్తా!
- ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4.10 లక్షల ఉద్యోగాలు
- వచ్చే 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల ఐటీ ఉద్యోగాలు
- పరువునష్టం కేసు ఆలస్యమైనా నిజం గెలుస్తుంది
- టీసీఎస్ 90 రోజుల్లో వస్తుంది
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సాక్షి పత్రికపై పరువు నష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో క్రాస్ ఎగ్జామినేషన్ కు మంత్రి హాజరయ్యారు. వ్యక్తిగత కారణాలతో సాక్షి తరపు న్యాయవాది కోర్టుకు హాజరుకాకపోవడంతో విచారణ ఫిబ్రవరి 28కి వాయిదా పడింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ 2019లో బ్లూమీడియా పత్రిక సాక్షిలో తనపై అసత్య కథనాలతో వార్త ప్రచురించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో చిరుతిళ్లకు రూ.25లక్షలు ఖర్చుపెట్టారని దుష్ప్రచారం చేశారు. దీనిపై తాను సాక్షి పత్రిక యాజమాన్యానికి లీగల్ నోటీసులు ఇచ్చానన్నారు. సాక్షి పత్రిక పదేపదే అబద్దాలు చెబుతూ దానిని నిజం చేయాలని చూస్తోంది. అందుకే ఐదేళ్ళుగా న్యాయ పోరాటం చేస్తున్నానని లోకేష్ తెలియజేశారు. ఎన్నిసార్లైనా తాను కోర్టుకు వస్తానని, మంత్రి హోదాలో వచ్చిన తాను పార్టీ ఆఫీసులో బస్సులో నిద్రించి, తన సొంత డబ్బునే ఖర్చుచేస్తున్నానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఒక్క వాటర్ బాటిల్ కూడా ప్రభుత్వ డబ్బుతో కొనలేదని, ప్రభుత్వంపై ఆధారపడకూడదని తన తల్లి నేర్పించారుని లోకేష్ వివరించారు. 'ఈ కేసును లాజికల్ ఎండ్ కు తీసుకెళ్తాను. ఎన్నిసార్లు వాయిదా వేసినా వస్తాను. ఎందుకంటే నేను తప్పుచేయలేదు. ఆలస్యమైనా నిజం గెలుస్తుందని నేను బలంగా నమ్ముతున్నాను.' అని లోకేష్ స్పష్టం చేశారు. తాను ప్రజలకు దగ్గరంగా ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నానని, యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతిహామీ నిలబెట్టుకుంటానని లోకేష్ తెలియజేశారు.

**చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేదిలేదు**

తల్లి, చెల్లిపైనే జగన్ రెడ్డికి నమ్మకం లేదు. ఇక పార్టీలో ఉన్న నాయకులకు ఏం నమ్మకం ఉంటుంది? డబ్బుల కోసం పార్టీనే అమ్మేస్తారు. అది నిజం అవుతోంది. వైసీపీలో ఒక్కొక్కరు రాజీనామా చేస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన నేతలు, అధికారులను వదిలిపెట్టేదిలేదు. అని మంత్రి లోకేష్ హెచ్చరించారు. కాకినాడ పోర్టును అడ్డగోలుగా, తుపాకీ పెట్టి లాక్కున్నారు.

తరువాయి 8లో..



## 'పర్యాటక' అవకాశాలను

# వినియోగించుకోవాలి

### పర్యాటక అభివృద్ధికి కొన్ని నిబంధనలు సడలించాలి

### శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచన

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని నియోగించుకోలేకపోతున్నామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం నగరంలో జరిగిన రీజనల్ ఇన్వెస్టర్ సమితిలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు పర్యాటకానికి అనువుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల





పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. లంబసింగి భద్రాచలం మధ్య దట్టమైన అటవీ ప్రాంతం ఉందని ఈ ప్రాంతానికి అనుకూలంగా పర్యాటక ప్రాజెక్టును రూపొందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాగా గిరిజన ప్రాంతాలలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటుకు కేవలం గిరిజన ప్రజలకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారని, వివిధ కారణాలవల్ల వారు ప్రాజెక్టు చేయలేకపోతున్నారని, దీనికి సంబంధించి ఉన్న చట్టాన్ని సవరిస్తే గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని

తరువాయి 8లో..





## విశాఖలో మంత్రి లోకేష్

# ప్రజాదర్బార్

అర్జీలు పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

- వార్త 8లో..

## పర్యావరణ హిత కట్టడాలకు

# ప్రాధాన్యతనివ్వాలి

### ప్రముఖ ఆర్కిటెక్ట్ చిత్ర విశ్వనాథ్



**విశాఖపట్నం, జనవరి 27 ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగంలో అనవసర వ్యయాన్ని తగ్గించడంతో పాటు సహజ సిద్దమైన నిర్మాణ సామగ్రిని ఉపయోగిస్తూ పర్యావరణ హిత కట్టడాలకు ప్రాధాన్యతనివ్వాలని బెంగళూరుకు చెందిన బయోమ్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ ఆర్కిటెక్ట్ చిత్ర విశ్వనాథ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో సోమవారం తేది:27%-01-%2025న జరిగిన వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. భారత్‌తో సహ న్కెజీరియ వంటి దేశాలలో తాము దాదాపు 700 కు పైగా భవనాలను కేవలం మట్టితో నిర్మించామని దానివల్ల నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు

తరువాయి 8లో..



## యువగళం పాదయాత్ర

# రెండేళ్ళు పూర్తి

కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు

## బాలికపై యువకుడి

# అత్యాచారం

పోక్సో , ఐటీ,చట్టం కింద అరెస్టు



8 లో..

## గాజువాక శ్రీవైభవ వేంకటేశ్వరస్వామిని

# దర్శించుకున్న మంత్రి లోకేష్

పెద్దఎత్తున తరలివచ్చిన స్థానికులు, కూటమి ప్రజాప్రతినిధులు

విశాఖ ఉక్కును కాపాడినందుకు ధన్యవాదాలు సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శన



9 లో..

## జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



వివరాలు 8లో..

## ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని

# ప్రజలకు వివరించాలి

- సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది
- ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ సమావేశం



**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికి వెళ్లి నేతలు వివరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సోమవారం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నాయకులతో లోకేష్ సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు సంస్థాగత అంశాలపై దాదాపు రెండున్నర గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను

తరువాయి 8లో..



## సకాలంలో అర్జీలను

# పరిష్కరించండి

అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ జాహ్నవి

వివరాలు 8లో..

# విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

## అర్జీలు పరిష్కారానికి కృషిచేస్తామని హామీ

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలుస్తున్నారు. సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం విశాఖ వచ్చిన మంత్రి లోకేష్.. ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 57వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన మూడేళ్ల కుమార్తెకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరమని, ఇప్పటికే రూ.10 లక్షలు ఖర్చయ్యాయని అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కన్నురుపాలెంకు చెందిన రుత్తల ప్రభాకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న తమకు ఎటూ పాలుపోవడం లేదని, తమ కుమార్తెకు వైద్యసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీఎంఆర్డీయేలో 20 సంవత్సరాలు ఎన్ఎంఆర్ ఎలక్ట్రీషియన్ గా పనిచేసిన తన భర్త సర్వీసులో ఉండగానే అనారోగ్యంతో మరణించారని, కారుణ్యనియామకం కింద తనకు ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విశాఖకు చెందిన పి.ధనలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన భర్తతో పాటు సేవలందించిన వారికి వీఎంఆర్డీయే క్రమబద్ధీకరించిందని, తన భర్త మరణించి 17 ఏళ్లు గడిచినప్పటికీ తనకు ఎలాంటి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి సంపాదించిన భూమి, ఇంటిని బత్తిన అప్పల్ల, బత్తిన సూరిబాబు, బత్తిన దేవి, మైనపు గణపతి, మైనపు ఈశ్వరమ్మ కలిసి కబ్జా చేశారని, విచారించి న్యాయం చేయాలని విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలం ఖాశాపేటకు చెందిన అంగటి లక్ష్మి మంత్రి లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన తల్లిదండ్రులిద్దరూ మరణించారని, వారు సంపాదించిన ఆస్తి తనకు దక్కకుండా వేధిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. ఆర్టిస్టిక్ స్కేటింగ్ లో రాణిస్తున్న తనకు శిక్షణ కోసం ఆర్థిక సహకారం అందించాలని విశాఖపట్నం పెదవాల్తేరుకు చెందిన దొంతర గ్రీష్మ కోరారు. గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్ ను పునరుద్ధరించాలని విశాఖపట్నం సీతంపేటకు చెందిన అవ్వకాంతం విజ్ఞప్తి చేశారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టీఈ యాక్ట్ రూల్ 14 అనుసరించి ఫారమ్ నెం.1ను ఈ నెల 31లోగా సమర్పించాల్సి ఉందని, అయితే ఫారమ్ నెం.1ను సమర్పించేందుకు మరికొంత గడువు ఇప్పించాలని ఏపీ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్(ఏపీపీఎస్ఏ) ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విశాఖ మురళీనగర్ లో సబ్ పోస్టాఫీసు సౌకర్యం కల్పించాలని మురళీగనర్ రెసిడెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# సకాలంలో అర్జీలను పరిష్కరించండి

## అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ జాహ్నవి

**అనకాపల్లి, జనవరి 27, ప్రభాత వార్త :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలంటూ జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో 214 అర్జీలను ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై అందజేసారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. శ్రీనివాసరావు, ఎస్.డి.సి. మనోరమ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల సమస్యల గూర్చి సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి అర్జీల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారునితో మాట్లాడి సకాలంలో చర్యలు తీసుకోవాలని, అర్జీలు తిరిగి ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు తెలిపారు. అధికారులు అర్జీదారునితో మాట్లాడాలని, అర్జీదారుని అర్థమయ్యేవిధంగా సమస్య పరిష్కారం గూర్చి తెలియజేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్న విషయాన్ని గ్రామ స్థాయిలో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకి అందుబాటులో ఉండే సీఎం చంద్రబాబే: పల్లా, శ్రీ భరత్

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:**

గత ప్రభుత్వంలో సీఎం ఎవ్వరికీ అందుబాటులో వుండేవారు కాదు, ఇపుడు సీఎం చంద్రబాబు అందరికీ అందుబాటులో వున్నారు అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్ అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఎం శ్రీ భరత్ మాట్లాడుతూ దావోస్ లో చంద్రబాబు పెద్దన్న పాత్ర పోషించారు చంద్రబాబు రాష్ట్రానికే కాకుండా దేశం గురుంచి మాట్లాడ్డం సంతోషదగ్గ విషయమని అన్నారు దావోస్ ఫలాలు తప్పనిసరిగా రాష్ట్రానికి ఉంటాయని చెప్పారు యువగళం ద్వారా లోకేష్ ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన తెచ్చుకున్నారు.మంగళగిరిలో ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారు. తాము కూడా ఆయన్ని స్ఫూర్తితో తీసుకుని ప్రజా దర్బార్ నిర్వహిస్తాం అని చెప్పారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ దావోస్ లో అగ్రిమెంట్ లు అవ్వవు, అది చర్చా వేదిక మాత్రమే రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి దావోస్ ఉపయోగపడుతుందని అన్నారు. పారిశ్రామికవేత్తలు పెట్టుబడి పెట్టేలా చంద్రబాబు చేశారు కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా చంద్రబాబు చేస్తున్నారు అని అన్నారు. వైసీపీ హయాంలో అందరిని ఇబ్బందులకు గురి చేయటం వలన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు పారిపోయేలా చేశారు అని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లను ముంచేయాలని జగన్ చూసాడు అని ఆవేదన వ్యక్తం చేశారు .రెడ్ బుక్ ఇంకా ఓపెన్ చేయకుండానే విజయసాయిరెడ్డి రాజీనామా చేశారని ఆయన అన్నారు. సాయి రెడ్డి రాజీనామా చేసినా రెడ్ బుక్ పని ఆగదు అని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి సీతం రాజు సుధాకర్ ,వెల్లంకి భరత్, పీలా శ్రీనివాసరావు, గొంప కృష్ణ పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర 2 ఏళ్ళు పూర్తి

## కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు , గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు,వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ , తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ సేవ చైర్మన్ సీతం రాజు సుధాకర్, ఉత్తర నియోజకవర్గం టిడిపి నాయకులు వెల్లంకి భరత్ పీలా శ్రీనివాసరావు, బత్తుల తాతయ్య బాబు, కోరాడ రాజబాబు, చింతకాయల విజయ్, గంటా రవితేజ, లోడగల కృష్ణ , పట్టాభి, గొంప కృష్ణ ,ఈతలపాక సుజాత, కోయిలాడ వెంకటేష్, దాసన సత్యనారాయణ, అక్కిరెడ్డి జగదీష్, పొడుగు కుమార్, కోట నరేష్, సర్వసిద్ధి అనంతలక్ష్మి , తమ్మిన విజయ్ కుమార్ , సనపల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై యువకుడి అత్యాచారం

## పోక్సో , ఐటీ,చట్టం కింద అరెస్టు

**ఎలమంచిలి, జనవరి 27 ప్రభాతవార్త:**

స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వివరాలను డిఎస్పి సోమవారం వెల్లడించారు. 8వ తరగతి చదువుతున్న 13 సంవత్సరాల బాలికపై. మళ్ళరూపేష్ (27) అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రాథమిక దర్యాప్తు చేసిన అనంతరం ముద్దాయిని ఆదివారం అదుపులోకి తీసుకున్నామని ఫోక్సో చట్టం ఐటీ చట్టం కింద అరెస్ట్ చేసి కోర్టులో హాజరపరిచామని డిఎస్పి తెలియజేశారు. ఫిర్యాదు అందిన వెంటనే మళ్ల రూపేష్ ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. రూపేష్ కి సంబంధించిన రెండు సెల్ ఫోన్లు కూడా సీజ్ చేసి,వాటిని ఐటి విభాగానికి పంపించి సమగ్ర సమాచారాన్ని తీసుకుంటామని తెలిపారు. ఇది ఇలా ఉండగా మళ్ళ రూపేష్ సంపన్నమైన కుటుంబానికి చెందిన వ్యక్తి అని, హాకీ క్రీడాకారులతో అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలో పలుకుబడి ఉపయోగించి సంఘటనలను కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

# పర్యావరణ హిత కట్టడాలకు ప్రాధాన్యతనివ్వాలి

పర్యావరణ కట్టడాలుగా అవి గుర్తింపు పొందాయని ఆమె తెలిపారు. ఇంటి నిర్మాణం జరిగే సమయంలో అక్కడి నేలతో పాటు నీటి వనరుల లభ్యత, గాలి, వెలుతురు వంటివి పరిగణలోకి తీసుకుని నిర్మాణం చేపట్టడం వల్ల పర్యావరణానికి హాని కలగని విధంగా కట్టడాలు పూర్తి చేయవచ్చునన్నారు. వాన నీటి సంరక్షణ పద్ధతులను, ప్రకృతి వనరులను విరివిగా నిర్మాణంలో వాడటం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తాము నిర్మించిన ఈ తరహ భవనాలలో ఫ్యాన్లు, ఎసిలు వాడనవసరం ఉండదని సహజ సిద్ధమైన గాలి వెలుతురుతో పాటు చల్లదనం ఉంటుందన్నారు. ఆర్కిటెక్ట్లు కార్బన్ ఫుట్ప్రింట్ తగ్గించేలా నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ వీభూతి సత్యదేవ్ అధ్యక్షత వహించారు.

# ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

బలోపేతం చేయడంపై నేతలు దృష్టిసారించాలి. కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది. కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలవాలని సూచించారు. పార్టీ సుప్రీం. పార్టీ వల్లే ఈ స్థాయిలో ఉన్నామని నాయకులు గుర్తుంచుకోవాలి. పార్టీ వల్లే నేను యువగళం పాదయాత్ర చేయగలిగా. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోడీ సహకరిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని లోకేష్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి లోకేష్ నేతలకు దిశానిర్దేశం చేశారు. రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలు 7 నెలల్లోనే పరిష్కరించాం. అనేక ఐటి కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఉతరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను

# నిలబెట్టుకుంటా!

రూపాయికి ఆరుపైసలు పెట్టి విజయసాయిరెడ్డి కొట్టేశారు. దీనిపై కేసు నమోదు అయింది .ఈడీ కూడా విచారిస్తోంది. చూద్దాం ఏం జరుగుతుందో.. అని లోకేష్ అన్నారు

**విశాఖలో భూకబ్జాలపైనా చర్యలు తీసుకుంటాం**

గత ప్రభుత్వ అక్రమాలపై ఒకేసారి దర్యాప్తు చేస్తే లా అండ్ ఆర్డర్ నిర్వహణకు పోలీసులు సరిపోరు. గత గత ప్రభుత్వ నాయకులు గాలిని కూడా అమ్మేశారు. విచారణ పకడ్బందీగా చేయాల్సి ఉంది. అందుకే ఒక్కో కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నామని, ఇది కక్షసాధింపు కాదని లోకేష్ వివరించారు. ఇదిలా ఉండగా అమర్ నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు దావోస్ నుంచి ఎన్ని పెట్టుబడులు తీసుకువచ్చారో చెప్పాలి? ఎన్డీయే ప్రభుత్వం 7 నెలల్లో రూ.6,33,568 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చింది. 4,10,128 మందికి ఉద్యోగాలు వస్తాయి. చంద్రబాబు 1997 నుంచి దావోస్ కు వెళ్తున్నారు. దావోస్ లో ఎప్పుడూ ఒప్పందాలు చేసుకోరు. చర్చిస్తాం. వారి ఆసక్తిని బట్టి ఒప్పందాలు చేసుకుంటాం. ఆర్సెలార్ మిట్టల్ తో మేం ఒప్పందం చేసుకోలేదు. ఎంవోయూ ఎందుకు.. డైరెక్ట్ గా వర్క్ లోకి వెళ్దామని వారు చెప్పారు. దీనికి మమ్మల్ని తప్పుబడతారా? వారికి అన్ని అనుమతులు ఇచ్చాం. భూమి కేటాయింపులు చేస్తాం. 6,7 నెలల్లో పనులు ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలియజేశారు. ఇవన్నీ వైసీపీ హయాంలోనే వస్తే ఎందుకు శంకుస్థాపనలు చేయలేదు? వైఎస్ వల్లే కియా మోటార్స్ వచ్చిందని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ క్రెడిట్ తీసుకునేందుకు కూడా ప్రయత్నించారు. తాను వెళ్లి మాట్లాడి టీసీఎస్ తీసుకువచ్చానని లోకేష్ చెప్పారు. మహారాష్ట్రలో స్థిరమైన ప్రభుత్వం ఉండడం వల్ల వారికి పెట్టుబడులు వస్తున్నాయి. స్థిరమైన ప్రభుత్వం వల్ల పారిశ్రామికవేత్తల్లో ఆత్మవిశ్వాసం నెలకొంటుంది. గతంలో దావోస్ లో జగన్ రెడ్డిని కలిసేందుకు ఓ పారిశ్రామికవేత్త ప్రయత్నిస్తే కలవబోమని చెప్పారు అంటే గత ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలకు నమ్మకం లేదని అర్థం అవుతోందని లోకేష్ అన్నారు. తాను మంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారి ఐటీ కంపెనీలతో సమావేశం పెట్టాను. ప్రజలు కూడా ఆలోచించాలి. గుజరాత్ లో ఐదుసార్లు ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల, మహారాష్ట్రలో కూడా అదే ప్రభుత్వం రావడం వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. 2014 నుంచి 2019వరకు స్పీడ్ గా వెళ్లాం. తర్వాత బ్రేక్ పడింది. పీపీయేలను రద్దు చేశారు. ఒక రాజధాని కాదు.. మూడు రాజధానులని గేమ్ ఆడారు. దీనివల్ల ఏపీ ప్రజలు నష్టపోయారని లోకేష్ పేర్కొన్నారు. ఏపీలోనే హయ్యస్ట్ టాక్స్ పేయర్ అమర్ రాజా. జగన్ రెడ్డి, అమర్ నాథ్ వారిని వేధించారు. అమర్ రాజా బ్యాటరీ వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదు. వారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు. అలాంటి వారిని ఇబ్బందిపెట్టారని లోకేష్ ఆరోపించారు. ఒక్కో పారిశ్రామికవేత్తను ఒప్పించడానికి కష్టపడాల్సి వస్తోంది. కాగ్నిజెంట్ ను వారి పెవిలియన్ కు వెళ్లి కలిశాను. మన పిల్లల కోసం వెళ్లాను. త్వరలోనే విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి న్యూస్ వస్తుంద.ని మంత్రి లోకేష్ వివరించారు. ఆర్కే రోజాకు దావోస్ కు, జ్యూరిచ్ కు తేడా తెలియదు. జ్యూరిచ్ లో తెలుగువారితో సమావేశమయినప్పుడు ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెడ్ బుక్ గురించి మాట్లాడాను. దావోస్ లో మాట్లాడలేదు. రెడ్ బుక్ గురించి ఎందుకు వారికంత భయం? అది లోకేష్ ప్రశ్నించారు. విశాఖలో టీసీఎస్ కు కావాల్సిన మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. రాయితీలు కూడా త్వరలోనే విడుదల చేస్తాం. త్వరలోనే భూములు కూడా కేటాయిస్తాం. సమస్యలు ఏమైనా వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తా. 90 రోజుల్లో టీసీఎస్ వస్తుంది. టెంపరరీగా ప్రారంభిస్తారు. బిల్డింగ్ కట్టేందుకు 2,3 ఏళ్లు పడుతుంది. 5 ఏళ్లలో విశాఖలో 5లక్షల మందికి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తాం. 2014 నుంచి 19 వరకు ఎందుకోగానీ ఒక రెసిస్టెన్సీ ఉంది. ఇప్పుడు చాలా పాజిటివ్ గా ఉన్నారు. ఐటీ రంగంలో ఇప్పుడు నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ వచ్చాయి. వీటిని అందిపుచ్చుకోవాలని భావిస్తున్నాం. ఇందులో భాగంగానే డేటా సిటీ గురించి చర్చించాం. ఇన్ఫోసిస్ వాళ్లు క్యాంపస్ వెతుకుతున్నారు. విప్రో వాళ్లు విస్తరణకు చూస్తున్నారు. టాప్ 100 కంపెనీలతో మేం మాట్లాడుతున్నాం. జీసీసీ(గ్లోబల్ కేపబిలిటీ సెంటర్) ఏర్పాటుకు కూడా కృషిచేస్తున్నాం. మొదటి 500 కంపెనీలకు దేశంలో ఎవరూ ఇవ్వని విధంగా అతి తక్కువ ధరకు భూములు ఇస్తామని దావోస్ లో హామీ ఇచ్చాను. గతంలో హెచ్ సీఎల్ కు కూడా ఇదే విధంగా ఇచ్చాం. ఇప్పుడు విస్తరణ దిశగా వెళ్తున్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్ లకు సహకారం అందిస్తాం. పాయకరావుపేట-తుని ఎయిర్ పోర్ట్ పై కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడాల్సి ఉంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వబోమనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే ప్రభుత్వం, ప్రజల దయ వలన తాము మాట్లాడగలుగుతున్నామని లోకేష్ చెప్పారు. దేశంలో అనేక ఉక్కు పరిశ్రమలు ప్రైవేటీకరణ జరుగుతుంటే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. ప్రజలిచ్చిన తీర్పు వల్లే ఇది సాధ్యమైంది. 7 నెలల్లో స్టెబిలిటీ కోసం రూ.1600 కోట్లు ఖర్చు పెట్టాం. ఇప్పుడు కేంద్రం నుంచి రూ.11వేల కోట్ల నిధులు తీసుకువచ్చాం. ఏపీ నుంచి రూ.2,500 కోట్లు ఇస్తున్నామన్నారు గతంలో వాజ్ పేయి గారు రూ.1300 కోట్లు ఇచ్చారు. దేశం కోసం మనం తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇదంతా ఈక్విటీ రూపంలో వస్తోంది అని ఆయన స్పష్టం చేశారు. . విశాఖ ఉక్కును సెట్ చేస్తాం. లాభాల్లోకి తీసుకువస్తాం అని మంత్రి ధీమా వ్యక్తం చేశారు..

**మూడు నెలల్లో ఋషికొండ భవనాలను అందుబాటులోకి తెస్తాం**

ప్రజల కోసం 3 నెలల్లో రుషికొండ భవనాలను ఓపెన్ చేస్తాం. విద్యాదీవెన విషయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదు. డైరెక్టుగా కాలేజీల యాజమాన్యాలకే నిధులు చెల్లిస్తాం. కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉంది. లింకింగ్ విషయంలో ఇబ్బందులు ఉన్నాయి. త్వరలోనే నిధులు విడుదల చేస్తాం. విద్యార్థులను ఇబ్బంది పెట్టే కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటాం అని లోకేష్ తెలియజేశారు. తనను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే చూడండి. చంద్రబాబు ఏబాధ్యతలు ఇచ్చినా అహర్నిశలు కష్టపడి పనిచేస్తా. పార్టీని బలోపేతం చేస్తా. పార్టీకి చెడ్డపేరు మాత్రం తీసుకురాను అని లోకేష్ చెప్పుకొచ్చారు.

# 5 లక్షల అమ్మకాల దాటిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350




**విశాఖపట్నం, జనవరి 27 (ప్రభాత వార్త )**

మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో (250cc-750cc) ప్రపంచ అగ్రగామిగా కొనసాగుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్, తన కాంపాక్ట్, స్టైలిష్ రోడ్‌స్టర్ హంటర్ 350 ఇప్పుడు 500,000 విక్రయాల మైలురాయిని దాటిందని సగర్వంగా ప్రకటించింది. ఆగస్టు 2022లో విడుదలైన హంటర్, ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల మంది సంతోషకరమైన యజమానులను కలిగి ఉన్న, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మోటార్‌సైకిల్ మోడళ్లలో ఒకటిగా నిలిచింది. పట్టణ అన్వేషకులు, నూతన తరం రైడర్ల కోసం తయారు చేసిన హంటర్ 350, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీఎన్ఏతో చురుకుదనాన్ని, శైలిని, వినోదాన్ని మిళితం చేస్తుంది. దాని కూల్ స్టైలింగ్, డైనమిక్ పనితీరు మరియు ఆధునిక-రెట్రో ఆకర్షణతో, హంటర్ 350 నేటి యువ రైడర్లకు ప్రాధాన్యతనిచ్చే ఎంపిక. పట్టణ రద్దీ ప్రదేశాలలో ఇరుకైన ప్రదేశాలలో ప్రయాణించినా, లేదా నగరంలోని చల్లని పరిసరాల్లో తిరుగుతున్నా, లేదా బహిరంగ రోడ్ల మార్గంలో ప్రయాణించినా, యువ రైడర్లు దాని వేగవంతమైన చురుకుదనం మరియు నమ్మకమైన యుక్తి కోసం హంటర్ 350ని ఎంచుకుంటున్నారు. ఈ కీలక సందర్భంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యద్వీందర్ సింగ్ గులేరియా మాట్లాడుతూ, "హంటర్ 350 పట్టణ, డైనమిక్ వాతావరణాలలో ప్రయాణించడం అంటే ఏమిటో నిజంగా పునర్నిర్వచించింది. తక్కువ సమయంలోనే 500,000 అమ్మకాల మైలురాయిని చేరుకోవడం హంటర్ 350 పట్ల మా వినియోగదారులకు ఉన్న అపారమైన ప్రేమ, నమ్మకానికి ప్రతిబింబం. హంటర్ 350 నిరంతరం పెరుగుతున్న ఉత్సాహభరితమైన రైడర్ల సంఘం మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో దీనిని అన్నింటి కన్నా ముందంజలో నిలిపింది. అన్వేషణ, స్వీయ వ్యక్తీకరణ మరియు రైడింగ్ ఆనందాన్ని ప్రేరేపించే మోటార్‌సైకిళ్లను సృష్టించడంలో మమ్మల్ని నిరంతరం ప్రోత్సహిస్తున్న మా వినియోగదారులు అందరికీ మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ మైలురాయిని వేడుక చేసుకుంటూ, హంటర్ 350 వినియోగదారులతో కలిసి రైడ్‌లను నిర్వహిస్తూ, మరింత రైడ్ చేసేందుకు, మరియు స్వచ్ఛంగా రైడ్ చేసేందుకు మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది!" అని పేర్కొన్నారు. భారతదేశంతో పాటు, హంటర్ ఇప్పుడు APAC, యూరప్, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా మరియు న్యూజిలాండ్‌లోని అన్ని మార్కెట్లలో అందుబాటులో ఉంది.

# రాజ్యాంగ లక్ష్యాల సాధనకు అంతా కృషి చేయాలి

**గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త :**



రాజ్యాంగ లక్ష్యాలైన సార్వభౌమాధికారం, సామ్యవాదం, లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం, గణతంత్రత, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, వ్యక్తి ఆత్మగౌరవం, దేశ ఐక్యత మొదలైన వాటిని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణలో యువత పాత్ర అనే సదస్సు ముగింపు సమావేశంలో సోమవారం ఆమె ప్రధాన ప్రసంగం చేస్తూ - ఎవరు ఏ వృత్తిలో ఉన్నప్పటికీ అంతా రాజ్యాంగ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని అన్నారు. గత 75 సంవత్సరాల లో మహిళల జీవితంలో, అట్టడుగు వర్గాల అభివృద్ధిలో ఎంతో మార్పు కనబడిందని, అతి సామాన్యులు కూడా అత్యున్నత పదవులను అలంకరించగలిగే అవకాశం ఏర్పడిందని అన్నారు. మన చుట్టుపక్కల ఉన్న దేశాలు రాజ్యాంగాలను మారుస్తూ ఉంటే- భారతదేశం మాత్రం ఒక్క రాజ్యాంగాన్నే నిరాటంకంగా కొనసాగించడం, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. యువత - సేవ, త్యాగం, నిజాయితీ, పట్టుదల, క్రమశిక్షణ అలవరుచుకున్నప్పుడే భారతదేశం గొప్ప దేశం కాగలదని ఆమె అన్నారు. సదస్సుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించారు. సమావేశంలో అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం సదస్సులో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.

# 'పర్యాటక' అవకాశాలను వినియోగించుకోవాలి

స్పీకర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు చేసుకుంటే వాటిని అధికారులు సంవత్సరం వరకు పరిష్కరించడం లేదని, ఇకపై అలా కాకుండా నెల రోజుల్లో ఆ ప్రాజెక్టుకు అనుమతి వస్తుందో, రాదో తేల్చి చెప్పాలని అధికారులను ఆదేశించారు. అలాగే విశాఖ బీచ్ లో బీచ్ కబడ్డీ బీచ్ వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షించేందుకు కొన్ని నిబంధనలను సడలించాలని సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా విశాఖలో ప్రాంతీయ పర్యాటక సదస్సు ఏర్పాటు చేశామని చెప్పారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, టూరిజం రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని తెలిపిన మంత్రి దుర్గేష్ చెప్పారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 825 రూమ్ లు ఏర్పాటుకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని తద్వారా టూరిజం రంగంలో 2,567 ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సదస్సులో రూ.1,217 కోట్ల విలువైన 8 పర్యాటక ప్రాజెక్టుల ఎంవోయూలపై సంతకం చేశామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటు చేస్తామని, ఎంటర్ టైన్ మెంట్, టూరిజంకు రియల్ హబ్ గా విశాఖ మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఐదేళ్లలో రాష్ట్రంలో 50,000 రూమ్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా నేడు కుదుర్చుకున్న విలువైన 6 ఎంవోయూలను తొలిమెట్టుగా భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఎంవోయూ చేసుకున్న 8 పర్యాటక ప్రాజెక్టులు కీలకమైనవిగా తెలిపారు. ప్రధానంగా అట్మోస్పియర్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ 500 రూమ్ లను విశాఖపట్టణం, తిరుపతి, అమరావతిలో కట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. సునీయశ్రీ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైజాగ్ లో 75 రూమ్ లు కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. డాల్ఫిన్ ఓషియన్ క్రూయిస్ వాళ్లు వైజాగ్ పోర్టులో లగ్జరీ క్రూయిజ్ కు సిద్ధంగా ఉన్నారన్నారు. రిప్పిల్స్ అండ్ కంపెనీ అల్లూరి సీతారామరాజు జిల్లాలో మైస్ సెంటర్ అండ్ డెస్టినేషన్ వెడ్డింగ్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరెస్ట్ ఎంటర్ ప్రైజెస్, బ్లూబే ఇన్ ఫ్రా ప్రాజెక్టుకు సంబంధించిన యాజమాన్యం 100 రూమ్ లతో వైజాగ్ లో లగ్జరీ రిసార్ట్ లను కట్టేందుకు ముందుకు వచ్చారన్నారు. రాయల్ ఫామ్స్ బీచ్ రిసార్ట్స్, హోటల్ ఎస్ పార్క్ బాపట్ల జిల్లాలో 100 రూమ్ లను నిర్మించేందుకు ముందుకు వచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఇలా ఉండగా కొత్త టూరిజం పాలసీ ద్వారా జీఎస్టీ, పవర్, మున్సిపల్ కార్పొరేషన్ ఛార్జీల విషయంలో పరిశ్రమ రంగానికిచ్చే రాయితీలు పర్యాటక రంగానికి ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని దుర్గేష్ వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి ఇస్తున్నామన్నారు. ఇటీవలే నూతన పర్యాటక పాలసీ 2025-29 తీసుకువచ్చామని మంత్రి దుర్గేష్ తెలియజేశారు గతంలో టీడీపీ హయాంలో మాదిరిగా రాత్రి వేళ్లలో కొంత సమయం వరకు హోటళ్లను నడిపేందుకు అవకాశం కల్పించాలని హోటల్ అసోసియేషన్ వాళ్లు కోరారని మంత్రి గుర్తుచేశారు. ఈ అంశాన్ని కూడా పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. కొత్త పాలసీ ద్వారా జీఎస్టీ, పవర్ ఛార్జీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఛార్జీల విషయంలో పరిశ్రమ రంగానికిచ్చే రాయితీలు పర్యాటక రంగానికి ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇన్వెస్టర్లకు ఉన్న అడ్డంకులు అధిగమించి సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్పష్టమైన ప్రతిపాదనలతో ప్రాజెక్టులను తీసుకురావాలని, ఆచరణ సాధ్యం అనుకుంటే తక్షణమే అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. వేగవంతంగా పనిచేసే అధికారులు పర్యాటక శాఖలో ఉన్నారని, సింగిల్ విండో ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ఆచరణ సాధ్యం కాకుంటే వెంటనే చెప్పేస్తామన్నారు. దరఖాస్తులు సమర్పించిన నెలరోజుల్లోనే సాధ్యాసాధ్యాలను పూర్తిగా పరిశీలించి ఎస్ ఆర్ నో చెప్పేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.స్టార్ హోటళ్లలో రూ. 66 లక్షలు గా ఉన్న లిక్కర్ బార్ లైసెన్స్ ను కట్టడం భారంగా ఉందని, అది లాభసాటిగా నడవడం లేదని దాన్ని రూ.20 లక్షలకు తగ్గించాలని కోరామన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారని వెల్లడించారు.

**పీ4 విధానంలో పర్యాటకాభివృద్ధి**

గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలు, అనాలోచిత నిర్ణయాల వల్ల పర్యాటక రంగ అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక రంగానికి ఆదాయం వచ్చే హోటళ్లను కూలగొట్టి స్వంత అవసరాల కోసం రాజప్రసాదాల్లాంటి ప్యాలెస్ లు నిర్మించడం దారుణం అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా సీఎం సలహా మేరకు పీపీపీ విధానంలో అవసరమైతే పీ4 విధానంలో పర్యాటకాభివృద్ధి చేపడుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో టూరిజమే ప్రధానమవుతుందన్నారు. విశాలమైన సముద్రతీరం ఉన్న ఏపీలో క్రూయిజ్ టూరిజంను ఏపీలోనే డెవలప్ చేస్తే బాగుంటుందని భావిస్తున్నామన్నారు. గతంలో ఈ తరహా ఓ కార్యక్రమం చేపడితే పాండిచ్చేరి ప్రభుత్వంతో వచ్చిన సమస్య వల్ల ఆగిందని గుర్తుచేశారు. ఈ విషయమై ఇటీవల సౌత్ ఇండియా టూరిజం మినిస్టర్స్ కాన్ క్లేవ్ లో పాల్గొని పాండిచ్చేరి ప్రభుత్వం, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో మాట్లాడగా సూత్రప్రాయ అంగీకారం తెలిపారన్నారు. త్వరలోనే విశాఖ కేంద్రంగా క్రూయిజ్ హబ్ ఏర్పాటుకానుందన్నారు. ఎంటర్ టైన్ మెంట్, టూరిజంకు రియల్ హబ్ గా విశాఖపట్టణం నిలుస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరొందిన విశాఖను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో పిలిగ్రిం టూరిజమే కాదు అన్ని టూరిజం యాక్టివిటీస్ చేపట్టేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఇన్వెస్టర్లకు ప్రభుత్వం అండదండగా ఉంటుందని భరోసానిచ్చారు. సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తి స్థాయి సమాచారం ఇస్తామన్నారు. స్థానికంగా అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్ టూరిజంలు అభివృద్ధి చేస్తామన్నారు. త్వరితగతిన ప్రాజెక్టులను పట్టాలెక్కించి యాక్షన్ ప్రోగ్రాంగా చేద్దామన్నారు. సంకల్ప బలం ఉంటే సంకల్పశుద్ధి జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. పర్యాటక అభివృద్ధిలో మంత్రి కందుల దుర్గేష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని పర్యాటక సెక్రటరీ అజయ్ జైన్ అన్నారు. పర్యాటక శాఖ, కార్పొరేషన్ కు మంత్రి దుర్గేష్ అద్భుతమైన సహకారం అందిస్తున్నారని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ చెప్పారు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అరకు చలి ఫెస్టివల్ బ్రోచర్ విడుదల చేశారు. కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరీంద్రప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జీసీసీ ఎండీ, హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరాస్వామి, గిరిజన కో %-% ఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ కల్పన కుమారి, ఏపీ ట్రావెల్ అండ్ టూర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ మోహన్, ఏపీటీడీసీ బోర్డు మెంబర్స్, టూరిజం ఈడీ పద్మావతి, ఏపీటీడీసీ, ఏపీ టూరిజం అథారిటీ అధికారులు, ఇన్వెస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథయాత్రకు స్వాగతం



**అగనంపూడి ప్రభాత వార్త.**

79 వ వార్డ్ పరిధి జాబిలి హిల్స్ కాలనీలో శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో ఈరోజు ఉదయం గుజరాత్ నుండి సోమనాధేశ్వర వజ్ర లింగ దర్శనం దివ్య స్వర్ణిమ రథమును సుభాష్ గారి ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుండి గుజరాత్ రాష్ట్రం నుంచి రథయాత్ర బయలుదేరి వివిధ రాష్ట్రాల నుంచి అగనంపూడి చేరుకుంది బ్రహ్మకుమారి రామలక్ష్మి గారి ఆధ్వర్యంలో ఈ రథయాత్ర ప్రారంభోత్సవాన్ని ప్రత్యేక అతిధులు గాజువాక బ్రహ్మకుమారి ఇన్చార్జి మణి గారు, 79 మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని, ప్రధాన అర్చకులు ఆంజనేయులు గారు మరియు రామాలయం కమిటీ వారు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసినారు. అనంతరం రథయాత్ర శనివాడ, జాబిల్స్ హిల్స కాలనీ, వేప చెట్టు జంక్షన్ గల్వానిపాలెం శాంతినగర్ శ్రీనివాస్ నగర్ మీదుగా జరిగినది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో సోమవారం దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించినారు

## కృష్ణాపురం గ్రామంలో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడిన

# యువకుడు,మహిళ మృతి.

**పద్మనాభం,జనవరి 27, ప్రభాతవార్త :**





మండలంలో కృష్ణాపురం గ్రామంలో సోమవారం ఒక యువకుడు, ఒక మహిళ వేర్వేరు ప్రదేశాలలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడి మృతి చెందినట్లు పద్మనాభం సి.ఐ.సి.హెచ్.శ్రీధర్ చెప్పారు. ఈ సంఘటనపై పోలీసులు అందించిన వివరాలు ప్రకారం ఇదే గ్రామానికి చెందిన యువకుడు మొకర ఆదిత్య(21),గ్రామంలో స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల సమీపంలో మామిడి తోటలో ఉన్న గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కనకల లక్ష్మి (31), గ్రామంలో ఉన్న తన స్వగృహంలో ఫేనకి ఉరివేసుకొని మృతి చెందినట్లు సి.ఐ.చెప్పారు. మృతిరాలు లక్ష్మికి భర్త శంకర్, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. అయితే ఈ ఇద్దరు మృతి చెందిన విషయం గ్రామంలో సంచలనమైంది. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సి.ఐ.శ్రీధర్ చెప్పారు. అలాగే ఈ ఇద్దరు మృతి దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.



# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖపట్నం, జనవరి 27 ప్రభాతవార్త:**

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపడుతున్నామని చెప్పారు.. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

**ఎలమంచిలి జనవరి 27 ప్రభాతవార్త:**

గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర విజయకుమార్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన వారి వద్ద నుండి అర్జీలు సేకరించారు. వాటిని పరిశీలించి ఎమ్మెల్యే పలు సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు

మహా విశాఖ నగర పాలక సంస్థ

పబ్లిక్ నోటీసు

RC No. 1140/2014/L5, Dt.18-01-2025

[illegible] 10P, 20P & 27P [illegible] Govt Memo.No.2250050/M2/2023, dt. 30.10.2023 220 G.O.Ms.No.4 MA & UD(M), Dt.01- 09-2025 [illegible]

| PROPERTYNo | NAME | SURVEY NUMBER | Extent in Sq.Mts |
|---|---|---|---|
| L21C | V Suguna Kumari | 27/P of Yendada Village | 156.18 |
| L19 | A Venkat Rao & Others | 10/P of Yendada Village | 173.09 |
| L17A | K Vijaya mani | 10/8A of Yendada Village | 182.38 |

[illegible] NH-16 [illegible]

Sd/- కమిషనర్, జి.వి.ఎం.సి.

## హాకీ క్రీడకు మాయని మచ్చ. ఎంపీపీ బోదుపు గోవింద్



ఎలమంచిలి జనవరి 27 ప్రభాతవార్త:
ఎలమంచిలి పట్టణంలో హాకీ కోచ్గా ఉన్న యువకుడు మైనర్ బాలికపై అత్యాచారం చేసిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటనని ఇలాంటి సంఘటనను ప్రభావం కాకుండా పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ యువనేత ఎంపీపీ బోదుపు గోవిందు డిమాండ్ చేశారు. పట్టణంలోని బోదుపు గోవిందు క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బోదుపు గోవిందు మాట్లాడుతూ 100 సంవత్సరాలు చరిత్ర గల ఎలమంచిలి హాకీ క్రీడకు జాతీయస్థాయిలో ఎలమంచిలి పట్టణానికి గొప్ప పేరు ఉందని , ఇటువంటి చర్యలు వల్ల హాకీ కి మాయని మచ్చని అన్నారు. కోచ్ గా చలామణి అవుతూ ఉన్న మల్ల రూపేష్ ను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొల్లి త్రినాథ్, కౌన్సిలర్లు వెంకట్, సంతోష్,మరినేశ్వరరావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో బాలికలకు మహిళలకు రక్షణ లేకుండా పోతుంది.

### మాజీ ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు..



ఎలమంచిలి జనవరి 27 ప్రభాతవార్త:
పట్టణంలోని 13 సంవత్సరాల మైనర్ బాలికపై హాకీ కోచ్ అత్యాచార చేసిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసిందని ఇలాంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాలి అంటూ వైసిపి మాజీ ఎమ్మెల్యే యూవీ రమణమూర్తి రాజు డిమాండ్ చేశారు. మండలంలోని ఏటికొప్పాక మైనర్ బాలిక పై జరిగిన దుశ్చర్య మరవకముందే పట్టణంలోని 13 సంవత్సరాల మైనర్ బాలికపై అఘాయిత్యం పాల్పడిన మల్ల రూపేష్ ను కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. మల్ల రూపేష్ హాకీ కోచ్గా ఉండడం ఇలాంటి చర్యల వల్ల క్రీడలు కూడా బాలికలు దూరమయ్యే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. బాలికలకు ధైర్యాన్ని ఇచ్చేందుకు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

## .టౌన్ సీఐ విజయ్ కుమార్ కు అభినందనల వెల్లువ



అనకాపల్లి, జనవరి 27, ప్రభాత వార్త :
పట్టణంలో శాంతి భద్రతలు, క్రైమ్ రేట్ తగ్గించడంలో కృషిచేసిన అనకాపల్లి టౌన్ సిఐ టి.వి. విజయ్ కుమార్ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ విజయ్ కృష్ణణ్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ జాహ్నవి లు ఉత్తమ ప్రతిభ అవార్డును అందజేశారు. అవార్డు పొందిన సీఐ విజయ్ కుమార్ ను రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పోలీస్ శాఖ నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత అవార్డు పొందడం తనలో ఇంకా బాధ్యతను పెంచిందని అన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 ఫిర్యాదులు



అనకాపల్లి, జనవరి 27, ప్రభాత వార్త
: ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 32 ఫిర్యాదుల్లో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులన్నింటిపైనా చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

## సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్న గణేష్ మాస్టర్



మాకవరపాలెం జనవరి 27 ప్రభాతవార్త
: చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో సేవారత్న అవార్డు అందుకున్న గణేశ్వరరావు.అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కోసూరు గణేశ్వరరావు ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. మాకవరపాలెం మండల వినియోగదారుల ఫారం అధ్యక్షునిగా ఉపాధ్యాయ సంఘ మండల అధ్యక్షునిగా జిల్లా అధ్యక్షునిగా రాష్ట్ర కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తూ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడారు. ప్రభుత్వం చేపట్టిన వయోజన విద్యా కార్యక్రమాలలో క్లస్టర్ కోర్ పర్సన్ గా, మండల కోర్ పర్సన్ గా మండలలిటరసీ ఆర్గనైజర్ గా సీఎం ఇ వై గ్రూప్స్ కోఆర్డినేటర్ గా సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యుల శిక్షణలో కీలకపాత్ర పోషించారు.డ్వాక్రా గ్రూపులు సీఎం గ్రూపులు యువత శిక్షణ కార్యక్రమాలు కుటుంబ నియంత్రణ, అక్షరాస్యత ప్రచార కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన విధానం కోసం చైతన్య పరచడం సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వలన ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. విశ్రాంతి ఉపాధ్యాయుడిగా ఉంటూ అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ కమిటీ అధ్యక్షునిగా సేవలు అందించిన గణేశ్వరరావు సామాజిక కార్యక్రమాలలో అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో ఆయుర్వేద కంపెనీ కి సంబంధించిన అత్యుత్తమ మందులను ప్రజలకు అందేలాదేలా కృషి చేశారు. గణేశ్వరరావు సేవలను గుర్తిస్తూ సేవారత్న అవార్డును అందించడం జరిగింది.

## ఉత్తమ అధికారులకు సత్కారాలు



(నక్కపల్లి, ప్రభాత వార్త)
మండలంలోని ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భంగా ప్రజాప్రతినిధులు సాటి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన నక్కపల్లి ఎండిఓ సీతారామరాజు , తాసిల్దార్ ఆర్ నరసింహామూర్తి, ఎంఈఓ నరేష్, హ్యాపీ పదాల ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ నాయుడు మండల సర్వేయర్ కోదండ సత్తిబాబు లను టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఘనంగా సత్కరించారు . సత్కరించిన వారిలో ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు , సర్పంచులు, టిడిపి నాయకులు వైబోయిన వెంకటరమణ, కర్రి అంజలేయులు. వెలగ శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, సురకాసుల పెద్ద గోవింద, పెదపూడి శంకర్రావు లు ఉన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జన్మదినోత్సవం వేడుకలు



(నక్కపల్లి, ప్రభాతవార్త)
స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు మండలంలోని డొంకాడ గ్రామంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేక నంద మహారాజ్ స్వామి వివేకానంద బోధనలు ఆయన మార్గంలో ఏ విధంగా నడవాలి అనేది పలు సూచనలు చేశారు. ముందుగా భారీగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద చిత్రపటానికి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యువజన ఉత్సవాలకు ఉత్సవాలకు పెద్ద ఎత్తున యువకులు తరలివచ్చారు.

## అంతర్జాతీయ క్రీడాకారిణి నాగజ్యోతికి సన్మానం



నర్సీపట్నం, జనవరి 27,ప్రభాతవార్త:
గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నర్సీపట్నం లైన్స్ క్లబ్ నవ్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు, అంతర్జాతీయ క్రీడాకారిణి, సంఘ సేవకులు, సేవా తత్పరులు అయిన పీఏం. నాగజ్యోతిని ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవం రోజున వివిధ రంగాలలో అత్యున్నత ప్రతిభావంతులైన వారికి ప్రత్యేకమైన అవార్డును ప్రధానం చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రధానం ఈ సంవత్సరం విద్యా, క్రీడా, సేవా రంగాల్లో ప్రముఖ వ్యక్తి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన నాగజ్యోతిని లైన్స్ క్లబ్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గొలుసు శ్రీనివాసరావు, సెక్రటరీ సుతాపల్లి చైతన్య, ట్రెజరర్ పెనుగొండ వినోద్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి, నవ్య క్రీడాశ్రీ అనే బిరుదును ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సీపట్నంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, వైద్యులు, వివిధ రంగాల ప్రముఖులు, లైన్స్ క్లబ్ మెంబర్లు హాజరై నాగజ్యోతిని అభినందించారు.

## గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలి



ఎలమంచిలి జనవరి 27 ప్రభాతవార్త :
గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలని, జీవో నెంబర్ 13 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో గీత కార్మిక సహకార సంఘాలు సభ్యులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. .జీవో నెంబర్ 13కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా గీత సహకార సంఘాల సమైక్య కన్వీనర్ పెంకె మారేసు మాట్లాడుతూ జీవో నెంబర్ 13 వలన గీత కార్మికులకు ఉపయోగం లేదు అని అన్నారు. ఈ జీవో గీత కార్మికులకు అన్యాయం చేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో మూలంగా మరల మద్యం సిండికేట్లు, నాయకులు దొరికిన మద్యం షాపులను బినామీ పేర్లతో తరలించకపోవడం ప్రమాదం ఉందని, తక్షణం ఈ జీవో ని రద్దు చేసి గీత కార్మిక సహకార సొసైటీలకు మాత్రమే 10% మద్యం షాపులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యలమంచిలి గీత కార్మిక సహకార సొసైటీ అధ్యక్షుడు దొడ్డి రామకృష్ణ మాట్లాడుతూ యలమంచిలి మండలంలో లేని గౌడ కులస్తులకు మద్యం షాపులు కేటాయించడమే విచిత్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తులకు కాకుండా గీత కార్మిక సహకార సంఘాలకు మాత్రమే మద్యం షాపులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం యాత కుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ పిల్లి శ్రీవాసు, యాత సంక్షేమ సంఘం నాయకులు దొడ్డి వెంకటేష్, దుంగా బంగారి, రాంబిల్లి మండలం యాత సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగల నాగరాజు, దుంగ అప్పలరాజు, అనుమాల మోహన్ రావు, పూడి మారేసు, టీడీపీ మాజీ అధ్యక్షులు ఎల్లంకులు సూరిబాబు, దుంగ అప్పలనాయుడు, వాసంశెట్టి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు... పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామి..



ఎలమంచిలి జనవరి 27 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు యువ నాయకులు మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన విజయవంతం అయిందని, వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని, చంద్రబాబు నాయుడు విజినరీకి వారు అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షులై అనేక దేశ విదేశీ కంపెనీలు దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు క్యూ కడుతున్నారని అన్నారు, అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై నేటికీ రెండేళ్లు పూర్తయింది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు. ఉద్యోగాల్లేక నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు... ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే గ్యారంటీలేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంలో సంపూర్ణ విజయం సాధించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడం లో యువగళం కీలకపాత్ర పోషించింది అన్నారు.

## ఉత్తమ సర్వేయర్ గా "శోభ"



(నక్కపల్లి ,ప్రభాతవార్త)
జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ సర్వేయర్ గా నక్కపల్లి కి చెందిన శోభ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసిన సందర్భంగా ఆమెకు ఈ గౌరవం దక్కింది. ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రం అందుకున్న శోభను తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి, మండల సర్వేర్ సత్తిబాబు, డిటి లు అన్నాజీ రావు, నారాయణరావు, ఆర్ఐ కన్నబాబు, రెవెన్యూ కార్యదర్శి కామరాజు, తదితరులు అభినందించారు.

## ఘనంగా విద్యుత్ దినోత్సవం..!



(నక్కపల్లి, ప్రభాతవార్త )
విద్యుత్తు దినోత్సవ సందర్భంగా నూకాంబిక ప్రైవేట్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నక్కపల్లి పట్టణంలోని పలు సేవా కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు సంఘ రాష్ట్ర నాయకులు కొల్నాటి సాయి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ వీసం రాజు చేతుల మీదుగా పాలు రొట్లు పళ్ళు పంపిణీ చేశారు.

## దెందుకూరి సీతారామరాజుకి ఉత్తమ అధికారి అవార్డు..

### అభినందనలు తెలిపిన ప్రజా సంకల్ప వేదిక...

(నక్కపల్లి, ప్రభాతవార్త)



గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డు నక్కపల్లి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తీసుకోవడం పట్ల ప్రజా సంకల్ప వేదిక (ఆర్టిఐ ) రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహామూర్తి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహామూర్తి విలేకరులతో మాట్లాడుతూ మన్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు జరిపి ప్రజలను చైతన్యవంతులుగా తయారుచేసిన నాటి అల్లూరి సీతారామరాజు అటువంటి ప్రాంతాల్లో ఆయన పేరు పెట్టుకున్న సీతారామరాజు నేడు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఆధీనంలో నక్కపల్లి ఏవోగా పనిచేస్తూ ఎంపీడీవో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించడంతోపాటు జవాబుదారీగా పనిచేస్తున్న సీతారామరాజుకి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ల ద్వారా ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుచున్నాము అన్నారు. రోలుగుంట, కోటవురట్ల తదితర మండలాల్లో పని చేసిన చోట మండల ప్రజల అభిమానం పొందాలని నరసింహామూర్తి అన్నారు. ఆయనతోపాటు ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ మూర్తి ,సచివాల ఉద్యోగి అశోక్ ఉన్నారు.

## మా భూముల రికార్డులను అన్యాయంగా మార్చేశారు..

## న్యాయం చేయండి: ఆర్ డి ఓ కు వినతి...!



(నక్కపల్లి, ప్రభాతవార్త)
మా పూర్వీకుల నుంచి మాకున్న భూములను గుర్తించప్పుడు కాకుండా సంబంధిత రికార్డులను మార్చేసారని కోరుతూ మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధికి చెందిన బాధితులు ఆర్డీవో వివి రమణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 276/1 ఉన్న కల్లేపల్లి నాగరాజు, రామరాజు, సీతారామరాజు, గోపాలకృష్ణరాజు, వెంకటపతి రాజు, వెంకటపతి రాజు లకు చెందిన భూములను అన్యాయంగా అమలాపురం శివారు పాటిమీద గ్రామానికి చెందిన మడుగులు గోవింద అనే వ్యక్తి రికార్డుల్లో తన పేరు నమోదు చేయించారని ఆర్డీవో ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. మా పూర్వీకులు భూమి కదా అనుకోని పంపకాలు చేసుకోకుండా ఉంచేసామని, మా భూములు మాకే ఉన్నాయి అనుకునేసరికి ఒక్కసారిగా రికార్డుల పరిశీలించగా తన పేరు నమోదయ్యి ఉందని ఆయనకు తెలియజేశారు ఈ మడుగులు గోవింద అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన పంచాయతీ కి చెందిన ఒక పెద్ద మనిషికి రిజిస్ట్రేషన్ చేశారని గోడు వినిపించారు. స్పందించిన ఆర్డిఓ తక్షణమే విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ జిల్లా ఉండగా అక్రమంగా రికార్డులు మార్చిన మడుగులు గోవింద పైన తన ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తి పైన స్థానిక పోలీసులకు, నక్కపల్లి సబ్ రిజిస్టర్ కు, తాసిల్దార్ ఆర్. నరసింహుర్తులకు వినతి పత్రం అందజేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని వినతి పత్రాలు అందుకున్న అధికారులు హామీ ఇచ్చారు.

## ఏపీఐఐసీ భూములపై "అనిత "సమీక్ష..!



(నక్కపల్లి, ప్రభాతవార్త)
మండలంలోని భూ సేకరణ జరుగుతున్న ఏపీఐఐసీ భూములు విషయమై సంబంధిత అధికారులతో సోమవారం సాయంత్రం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత మాట్లాడారు. మండలంలో పరిశ్రమల నిమిత్తం అభివృద్ధి చేస్తున్న భూమి పనుల విషయమై తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిద్దామన్నారు. రాజయ్యపేటలో మత్స్యకారులకు అవసరమైతే ప్రత్యామ్నాయ స్మశాన స్థలం చూడాలని ఆదేశించారు. అర్హతలు కలిగి ఇంతవరకు డబ్బులు రాని రైతులు ఎవరైనా ఉంటే అటువంటి వారికి సకాలంలో చెల్లింపులు చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను తెదేపా నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బుజ్జి తదితరులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు.



స్పందనలో భాగంగా నక్కపల్లి తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తికి వేంపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 276/1 విషయమై తారు మారైన రికార్డులు పరిస్థితులపై విచారణ జరిపించాలని కోరుతూ సంబంధిత రైతులు వినతిపత్రం అందజేసిన దృశ్యం...
(నక్కపల్లి- ప్రభాతవార్త)

## తర్లువాడలో ఉచిత పశు వైద్య శిబిరం



ఆనందపురం జనవరి 27, ప్రభాతవార్త
ఆనందపురం మండలంలోని తర్లువాడలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బిఆర్ బి నాయుడు ప్రారంభించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు అందరూ పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో 25 పశువులుని తనిఖీ చేసి 40 లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో డా. పి. అనిల్ కుమార్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకూడదు

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త :
ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో పాటు, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ, హౌసింగ్ పి డి సత్తిబాబు వినతులు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 264 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 130 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 15, జీవీఎంసీ సంబంధించి 59 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 60 వినతులు వచ్చాయి.

## ప్రాథమిక విద్యాబోధన తప్పనిసరిగా తెలుగు భాలోనే జరగాలని కందుల దుర్గేష్‌కు వినతి



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త :
రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను విశాఖ నోవాటెల్ హొటల్ సాంస్కృతిక శాఖామాత్యులు కందుల దుర్గేశ్ ని "తెలుగు దండు" సభ్యులు.. ఉండవిల్లి సుజాత, కొచ్చెర్లకోట సత్యనారాయణ మూర్తి, శ్రీధర్, పరవస్తు సూరి.. తదితరులు కలిసి "ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్యాబోధన తప్పనిసరిగా తెలుగు భాలోనే జరగాలని" వినతిపత్రం అందజేశారు.

## లోకేష్ కు వీడ్కోలు పలికిన బుద్ద



అనకాపల్లి, జనవరి 27, ప్రభాత వార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ విశాఖపట్నం పర్యటన ముగించుకుని విజయవాడ ప్రత్యేక విమానంలో బయలుదేరుతున్న సందర్భంగా విమానాశ్రయంలో లోకేష్ కి మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ద నాగ జగదీశ్వరరావు పుష్ప గుచ్చం అందించి వీడ్కోలు పలికారు. దావోస్ పర్యటనను విజయవంతం గా ముగించి రాష్ట్రానికి పలు కంపెనీలు తీసుకువచ్చే విధంగా కృషి చేశారంటూ అభినందించారు.

## తీరు మారని చోడవరం ఖజానా తీరు

### చేయి తడపందే కదలని ఫైల్ - ప్రతి బిల్లుకు పర్సంటేజ్

### లభో, దిబో అంటున్న ఉద్యోగులు



చోడవరం, జనవరి 27, ప్రభాతవార్త:
చోడవరం ఉప ఖజానా కార్యాలయంలో అధికారి , సిబ్బంది తీరు మారడం లేదు. చేయి తడపందే ఫైల్లు కదలడం లేదు.ప్రతి బిల్లుకు పర్సంటేజ్ తప్పడం లేదు. దీంతో ఉద్యోగులు లబోదిబోమంటూ ఆందోళన చెపుతున్నారు. ఈ ట్రెజరీలో పరిస్థితి మారదా అంటూ ప్రశ్నిస్తున్నారు.అకౌంటెంట్ల పనితీరు దారుణంగా ఉందని వాపోతున్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లు తాలూకా ఎరియర్ బిల్లులు, లీవ్ బిల్లులు, జిపిఎఫ్ జిఐఎస్ పెన్షన్,సరెండరు లీవ్ ఎన్కాష్మెంట్ ఆఫ్ లీవ్ బిల్లులు చేయుటకు ప్రతి బిల్లుకి పర్సంటేజ్ ప్రకారం ముందుగానే సంబంధిత వ్యక్తులను పిలిపించుకుని డబ్బులు వసూలు చేసుకున్న తర్వాతే క్లైములు చేసుకున్నాని చెబుతున్నారు.అలా చేయితడపని వారి బిల్లులు సమర్పించుట వారి బిల్లులు చేయుట%శీ%లో చాలా జాప్యం చేస్తూ ఇబ్బందికీ గురి చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్లను ఎస్ టి ఓ తమ ఆధీనంలో ఉంచుకొని ముందుగానే బిల్లుల కోసం వచ్చిన వారితో మంతనాలు జరుపుతూ వారి దారికి వస్తేనే ఫైలు కదులుతున్నాయని లేకపోతే జాప్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన మార్పు రాలేదని చెప్తున్నారు. అంతే కాకుండా మరింత ఒత్తిడి అధికమవుతుందని చెబుతూ.. ఇందులో భాగంగానే ఇక్కడ పనిచేస్తున్న ఒక సీనియర్ ఎకౌంటును ఈమధ్యనే పాడేరు సబ్ ట్రెజరీ ఆఫీస్ కి డిప్యూటేషన్ పై పంపించారన్నారు. పై అధికారులు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకున్న వీరిలో మార్పు రాక పోవుట గమనార్హం. దీనిపై ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పెన్షనర్లు ఉద్యోగులు కోరుతున్నారు. ఎస్ టి ఓ ను వివరణ అడుగుజా అలాంటివి ఏమీ జరగలేదని ఉద్యోగులు పెన్షనర్లు సంతోషంగానే ఉన్నారని వివరణ ఇచ్చారు.

## ఈ నెల 29 న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా.

చోడవరం,జనవరి27, ప్రభాతవార్త:
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏపీ ఎస్ ఎస్ డి సి, స్థానిక స్కిల్ హబ్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా మెగా ఈ నెల 29 న ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వి అప్పలనాయుడు సోమవారం తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళా లో మెడ్ ప్లస్,టీ జాయ్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ కంపెనీలు ఈ ఈ జాబ్ మేళా లో పాల్గొంటున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ కోఆర్డినేటర్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా లో పాల్గొంటున్న విద్యార్థులు అర్హత కలిగిన వారు ఆన్లైన్ ఆఫ్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరని మాడుగుల చోడవరం నియోజకవర్గం నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలియజేశారు.మరిన్ని వివరాలుకు కళాశాల ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్ ఈ నెంబర్ ద్వారా 9494791935 సంప్రదించవచ్చు అన్నారు.

## గాజువాక శ్రీవైభవ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్

### పెద్దఎత్తున తరలివచ్చిన స్థానికులు, కూటమి ప్రజాప్రతినిధులు

### విశాఖ ఉక్కును కాపాడినందుకు ధన్యవాదాలు సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శన






విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:
స్థానిక వీపీయల్ గ్రీన్ సిటీ కాలనీలోని శ్రీలక్ష్మి ఆండాళ్ సమేత శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక ప్రజానీకం, కూటమి ప్రజానిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి నారా లోకేష్ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్థానికుల నుంచి మంత్రి లోకేష్ వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. విశాఖ ఉక్కును కాపాడినందుకు ధన్యవాదాలు సార్ అంటూ ఈ సందర్భంగా విశాఖ వాసులు ప్లకార్డులు ప్రదర్శించారు.

## నేడు రాజవొమ్మంగిలో కూటమి సమావేశం

**రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాత వార్త**

28 తెదీ మంగళవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు కూటమి శ్రేణులు తో సమావేశం జరుగు తుందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత నియోజక అధ్యక్షులు ఎం. విజయ్ భాస్కర్ వస్తున్నారని ప్రజాప్రతినిధులు, అందరూ పాల్గొనాలని పెద్దిరాజు కోరుతున్నారు..

## అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు, రేంజర్ ఉషారాణి



**రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త**

రాబోయే వేసవి నేపథ్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేయడం జరిగిందని రాజవొమ్మంగి అటవీ క్షేత్రాధికారి ఉషారాణి తెలిపారు. అడవులకు నిప్పు పెట్టడం, కిరోసిన్, అగ్గి పెట్టెలు తీసుకొని వెళ్లడం, అడవుల్లో వంటలు చేసుకోరాదన్నారు. అలా చేస్తే అటవీ చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాలు నివారణకు పనులను చేయడం జరిగిందని వివరించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే రాష్ట్ర ఫైర్ మోనటరింగ్ విభాగం నుండి సమాచారం వస్తుందని ఆమె వెల్లడించారు. కొండపోడు సాగు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు, అడవుల్లో భూసార, నీటి సంరక్షణకు 150 కందకాలను త్రవ్వారన్నారు. బడదనాంపల్లి బీటు పరిధిలో 15 ఎకరాల్లో టేకు వనాలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. ఉపాధిహామీ పథకంలో పాపంపేట వద్ద అటవీ నర్సరీ కొనసాగించ నున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్స్ రాము, సుబ్బయ్యమ్మ, బాలాజీ, అర్జునుడు, సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా**

28 తేదీన రాజవొమ్మంగి మండల పరిషత్ లో జరగాల్సిన సర్వసభ్య సమావేశం ఐటి డి ఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ ఆదేశాలతో వాయిదా వేయడం జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వర రావు తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్ వస్తున్నారన్న నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యంలో భాగంగా వాయిదా వేయమైనదన్నారు..

## ఇన్నోవోసార్స్ సర్వీసెస్‌లో ఉద్యోగ అవకాశాలు: నేడు పాడేరులోఇంటర్వ్యూ లు:

**పాడేరు,జనవరి27, ప్రభాతవార్తజి**

అల్లూరి జిల్లా పోలీస్ ఆద్వర్యం లో ఇన్నోవోసార్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారం తో టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ లో ఉద్యోగాలు నిమిత్తం 10వ తరగతి, ఇంటర్ మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ చదివిన 18సంవత్సరం నుండి 26సంవత్సరాలు కలిగిన గిరిజన యువతి, యువకులు ఈ నెల 28 తేదీన పాడేరు శ్రీ మోదమాంబ కళ్యాణ మండపం వద్ద ఇంటర్వ్యూ లు నిర్వహించి ఉద్యోగం అవకాశాలు కల్పించనున్నట్లు పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ.దీనబందు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున అర్హులైన పాడేరు, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకు, అనంతగిరి, జి.మాడుగుల, ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలుకు చెందన అభ్యర్థులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ డీ.దీనబందు కోరారు.

## వార్డు మెంబర్ పదవికి రాజీనామా. రీమల ఝాన్సీ రాణి.

**చింతపల్లి జనవరి 27 ప్రభాత వార్త.**



వ్యక్తిగత కారణాలతో పంచాయతీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వార్డు సభ్యురాలు రీమల ఝాన్సీ రాణి తెలిపారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని తన తండ్రి తెదేపా పట్టణ నాయకుడు విమల ఆనందరావుతో కలిసి చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావుకు అందించడం జరిగిందన్నారు. ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల స్థానిక గ్రామపంచాయతీ నాలుగవ వార్డు సభ్యురాలు పదవికి శనివారం రాజీనామా చేయడం జరిగిందని తెలియజేశారు తన రాజీనామాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆమోదించడం కూడా జరిగిందని ఆమె తెలిపారు.

## ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సిఐటియు డిమాండ్

**అరకులోయ, జనవరి 27, ప్రభాత వార్త :-**



అరుకు ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలన్నారు. 2019 లో అప్పటి వైసిపి ప్రభుత్వం 16 వేల రూపాయల వేతనం జీవో విడుదల చేశారని, నేటికీ అది అమలు కావడం లేదని అన్నారు. ప్రస్తుతం 11 వేల 200 రూపాయలు జీతం ఇస్తున్నారని తెలిపారు. విధుల్లో నూతనంగా చేరిన కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీతంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, ప్రతి నెల జీతం చెల్లించాలని తెలిపారు. రెస్ట్ రూమ్ లు ఏర్పాటు చేయాలని, జీతాల్లో కోతలు విధించరాదన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ కార్యదర్శి రఘు, కాసులమ్మ, రామచంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు పలు ప్రజా సమస్యలు పై పెసా కమిటీ సబ్ కలెక్టర్‌తో చర్చలు

**పాడేరు,జనవరి27, ప్రభాతవార్త:**



పాడేరు సబ్ కలక్టర్ సౌమ్యమాన్ తో పాడేరు బైపాస్ రోడ్ సమస్య పరిస్కారం కోసం చర్చించిన పాడేరు పంచాయతీ పెసా కమిటీ సభ్యులు. పాడేరు మేజర్ పంచాయతీ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన బైపాస్ రోడ్ వల్ల పలు సమస్యలు డ్రైనేజీ, డైవర్షన్, రైతులు పొల్లలో నూతనంగా నిర్మాణం లో మట్టి పడకుండా చూడాలని, కొందరి రైతులు కు నష్ట పరిహారం అందలేదని పలు సమస్య లు పెసా కమిటీ సభ్యులు తెలియజేసారు. దీనికి సబ్ కలెక్టర్ స్పందించి ఫిబ్రవరి 4 వ తేదీన పెస కమిటీ సభ్యులు ఫీల్డ్ విసిట్ చేసి ఎక్కడ ఏమిటి అవసరం అనేదానిపై సమగ్రమైన నివేధికతో రండి అన్ని అదే రోజు సంభందించిన అధికారులుతో సమావేశం ఏర్పాటు చేస్తామని సబ్ కలక్టర్ పెసా కమిటీ సభ్యులు కు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాడేరు పంచాయతీ పెసా కమిటీ సభ్యులు సల్ల రామక్రిష్ణ, బోనంగి వెంకట రామణ, కిల్లు రాధాకృష్ణ నాయుడు, కొత్తగూల్లి సింహాచలం నాయుడు పెద్ద పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన తాసిల్దారు

**రంపచోడవరం, జనవరి 27: ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గం నుండి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్టర్ గా ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ విజయనంద్ వారి చేతులు మీదుగా అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందని రంపచోడవరం తాసిల్దార్ పి. రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఉత్తమ అసిస్టెంట్ ఎలక్ట్రాల్ రిజిస్టర్ గా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ వారి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వారి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ వారి ప్రోత్సాహంతో ఓటర్ల జాబితాలో కొత్తవారిని ఓటర్లుగా గుర్తించడం అదేవిధంగా ఓటర్ల జాబితాలో తప్పులున్న వాటిని మార్పులు చేర్పులు జరిగిందని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటర్లు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి నిబంధనల ప్రకారం అప్లోడ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవార్డు తీసుకున్నందుకు జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ వారికి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి, రంపచోడవరం సబ్ కలెక్టర్ వారికి , ఈ ప్రాంత ఓటర్లకు, తదితరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ అధికారికి కూటమి నాయకుల సన్మానం

### పేదలందరికీ ప్రభుత్వ గృహాల లక్ష్యంగా కృషి చేయండి :నాయకులు

**గూడెంకొత్తవీధి జనవరి 27 ప్రభాతవార్త :**



మండలంలో ఆదివాసి నిరుపేదలందరికీ సొంతింటి కల సహకారానికి కృషి చేయాలని గృహ నిర్మాణ శాఖ మండల అధికారి సెగ్గే సూరిబాబును కూటమి నాయకులు కోరారు. 26వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఆయనను కూటమి నాయకులు శాలువతో సన్మానించారు. ఉత్తమ అధికారిగా ప్రశంసలు పొందడం మండలానికి గర్వకారణమని మరింత ఉత్సాహంగా వీధులు నిర్వహించి మండల ప్రజలందరికీ మరెన్నో సేవలందించాలని కోరారు. మారుమూల గ్రామాలలో ప్రభుత్వ గృహాల మంజూరు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి పేదవాని సొంతింటి కల సాకారానికి కృషి చేయాలన్నారు. గృహాల మంజూరు అంశాలపై గ్రామాల సందర్శనకు వెళ్ళినప్పుడు కూటమి నాయకులకు తెలియజేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, వరుణ్,త్రినాథ్, సుబ్బారావు, వర్క్ ఇన్స్పెక్టర్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమ్మేళనం విజయవంతం

**చింతూరు- జనవరి 27 ప్రభాతవార్త.**



జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చింతూరు ఆధ్వర్యంలో, ఆదివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనం విజయవంతమైంది. నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, నాలుగు రాష్ట్రాల క్రీడాకారులకు వివిధ పోటీలను జమాల్కంచారటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ఆదివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై బహుమతి ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు బేబీ షో మ్యాజిక్ షో, చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెకె సి ట్టి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, తనయుడు ఇమ్రాన్ ఖాన్, అబ్రార్ ఖాన్, అటవీ శాఖ అధికారి తిమ్మ సాయి, సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, బిజెపి మండలాధ్యక్షులు దాసరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ సుధాకర్ చిన్ని, టిడిపి నాయకులు పి సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, పొదిలి రామారావు, నరసింహారావు, సిపిఐ నాయకులు ఎస్.కె రంజాన్. సురేష్ చౌదరి, జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, కూనవరం మండలాధ్యక్షుడు చందు, రసూల్, విఆర్ పురం మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న మాణిక్యం. సోడే నారాయణ, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్, జీవన్ కుమార్, ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాజవొమ్మంగిలో కూటమి సమావేశం

**రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాత వార్త**

28 తెదీ మంగళవారం రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు కూటమి శ్రేణులు తో సమావేశం జరుగు తుందని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, తెలుగు యువత నియోజక అధ్యక్షులు ఎం. విజయ్ భాస్కర్ వస్తున్నారని ప్రజాప్రతినిధులు, అందరూ పాల్గొనాలని పెద్దిరాజు కోరుతున్నారు..

## ప్రక్క రాష్ట్రాల్లో మావోయిస్టులు కదలికలు

### నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**పాడేరు,జనవరి27, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆద్వర్యంలో పాడేరు జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీసు అధికారులు తో నెలవారీ నేర సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకొని తగు సూచనలు సలహాలను ఎస్పీ చేసారు, వెంట వెంటనే ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జి షీట్లు కోర్టులో సమర్పించాలని, పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్యూ వెంటనే అమలు చేయాలని ఎస్పీ సూచించారు. గంజాయి కేసుల్లో తప్పించి తిరుగుతున్న ముద్దాయిలను అరెస్ట్ చెయ్యాలని, గంజాయి సాగు పై అనుమానం ఉన్న ప్రాంతంలో డ్రోన్ విస్తృతంగా వినియోగించి పంటలను ధ్వంసం చెయ్యాలని ఎస్పీ ఆదేశించారు. మత్తు పదార్థాలపై సైబర్ నేరాల గురించి విశృత్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రక్క రాష్ట్రాల్లో మావోయిస్టులు కదలికలు ఎక్కువగా ఉన్నందున పోలీస్ స్టేషన్ల భద్రత పెంచాలని, అలాగే మావోయిస్టులు కదలికలు గురించి ఇన్ఫర్మేషన్ సేకరించాలని, గంజాయి రవాణా జరగకుండా డైనమిక్ తనిఖీలు చెయ్యాలని, త్వరలో జరిగే అరకు చలి ఉత్సవాలు లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయాలను ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు.ఈ సమీక్షకలో ఎడిషినల్ ఎస్.పి కూనిబిల్లి ధీరజ్, ఏ.ఎస్.పి, పంకజ్ కూమార్ మీనా, చింతూరు, డి.ఎస్.పి, నవజ్యోతి మిశ్రా, చింతపల్లి, డి.ఎస్.పి, జి.సాయి ప్రశాంత్, రంపచోడవరం, డి.సి.ఆర్.బి ఇస్పేక్టర్ సంజీవరావు, ఎస్.బి ఇన్సెక్టర్ బి.అప్పలనాయిడు మరియు జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందించిన ఎంఎల్ఏ

**రంపచోడవరం, జనవరి 27:- ప్రభాతవార్త.**



ఏజెన్సీలోని కొత్తగా నియమితులైన అంగన్వాడి ఆయాలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలలోని బాలబాలికలకు, గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు వేడి వేడి పదార్థాలు తయారుచేసి అందించాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో 37 మంది అంగన్వాడి కేంద్రాల ఎంపికైన ఆయాలకు నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు శిరీష దేవి మాట్లాడుతూ ఏజెన్సీలోని కొత్తగా మంజూరైన ఆయా పోస్టులకు నియామక పత్రాలు పొందిన ఆయాలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, బాల బాలికలకు ప్రభుత్వం ద్వారా పాలు, గుడ్లు తదితర రక్తహీనత లేకుండా ప్రతిరోజు లబ్ధిదారులకు అందజేయాలని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డి. సంధ్యారాణి మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో 39 ఆయా పోస్టులు కొత్తగా మంజూరైన వాటికి 77 మంది దరఖాస్తులు సమర్పించిన వారికి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ద్వారా ఎంపికైన వారికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టాసింహాచలం వారి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ వారి పరివేక్షణలో 37 మందికి ఎంపికైన ఆయాలకు శాసనసభ్యులు వారి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మటమ్ విజయభాస్కర్, స్థానిక నాయకులు అనంత మోహన్, అడబాల బాపిరాజు, బిజెపి నాయకులు వీరబాబు, సిడిపివోలు లక్ష్మి, ప్రసన్న, సుధా, సూపర్వైజర్లు పావని, ఈశ్వరి, రాఘవ, సత్యవతి, సీత, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహన లైసెన్సులు లేని 10 మందిపై కేసుల నమోదు.

### చింతపల్లి ఎస్. ఐ. వెంకటేశ్వరరావు.

**చింతపల్లి జనవరి 27 ప్రభాతవార్త.**



వాహనాలకు సంబంధించి దృపత్రాలు మరియు లైసెన్స్ లేని పదిమందిపై కేసులు నమోదు చేసినట్టు చింతపల్లి ఎస్. ఐ. వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన లైసెన్సులు లేని పదిమందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహనాలకు సైలెన్సర్ వంటివి తీసి వేసిన, ఎక్కువ శబ్దాలను వచ్చే సైలెన్సర్లను అమర్చిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శబ్దాలు ఎక్కువ రావడంతో శబ్ద కాలుష్యంతో పాటు ప్రజలు శబ్దాలను వినడానికి అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో లైసెన్స్ కలిగి ఉండాలని, శిరస్త్రాణం ధరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా నేషనల్ ఎలక్ట్రిషన్ డే

**పాడేరు,జనవరి27, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకంతేశ్వర ఎలక్ట్రిషన్ %డ% ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్వర్యంలో నేషనల్ ఎలక్ట్రిషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డి ఈ ఓ బాల మురళి, శ్రీ మోద ఉమా నీలకంతేశ్వర ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఆధ్యాత్మిక సేవ బృందం సభ్యులు ఉప్పల వెంకటరత్నం ,జిల్లా గౌరవ అధ్యక్షులు కోట్టగుల్లి రామారావు, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హనీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, జిల్లా కార్యదర్శి మఠం స్వామి నాయుడు, పాడేరు డివిజన్ అధ్యక్షులు పొట్లూరు బబ్లు, బంగురు ప్రకాష్ రావు, కోటా సన్యాసిరావు, అయ్యలి నరేంద్రనాథ్, లక్కీ గిరి పాత్రుడు, కులందర సత్యారావు, మరియు హుకుంపేట , ముంచంగిపుట్టు , జి మాడుగుల , పెద్దబయలు, చింతపల్లి, అన్నవరం మండలం ఎలక్ట్రిషన్ సభ్యులు పాల్గొనడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆడిటోరియం నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అమ్మవారి ఆలయం నుండి అంబేద్కర్ జంక్షన్ కూడలి మరియు ఆర్టీసీ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్, మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ జంక్షన్ నందు భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడీ కేంద్రాలకు హెల్పర్ల నియామకం

**కొయ్యూరు జనవరి 27 ప్రభాతవార్త**



కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొత్తగా మంజూరైన అంగన్వాడీ కేంద్రాలకు నూతనంగా ఎంపికైన హెల్పర్లకు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.వి ప్రవీణ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా దప్పులగుంట/ దవడ గొయ్యి అంగన్వాడీ కేంద్రానికి గెమ్మెల రోజా, అలాగే ఇర్లవాడ / బి. కొత్తూరు అంగన్వాడీ కేంద్రానికి రెల్లి మహాలక్ష్మి, అలాగే జోగంపేట అంగన్వాడి కేంద్రానికి వంతల కాంతమ్మ అంగన్వాడి హెల్పర్లుగా ఎంపిక అవడంతో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఇదిలా ఉండగా పోతురాజు గుమ్మలు/ రాజులపాడు అంగన్వాడీ కేంద్రానికి దరఖాస్తు చేసుకున్న ఒకే ఒక్క అభ్యర్థి గెమ్మెల లలిత స్థానికేతరాలుగా గుర్తించి, తిరస్కరించినట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా తమ రాజులపాడు మారుమూల గ్రామం కావడంతోనే కుల,నివాస ధ్రువీకరణ పత్రాలను సకాలంలో చేయించుకోలేకపోయామని, ఈ విషయాన్ని మానవతా దృక్పథంతో పరిగణలోకి తీసుకొని, ఒకేఒక్క అభ్యర్థిగా ఉన్న తనను రాజులపాడు అంగన్వాడీ కేంద్రం హెల్పర్ గా నియమించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతినివ్వనున్నట్టు గెమ్మెల లలిత ప్రభాతవార్తతో తన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్తమ కార్యదర్శిగా పాడేరు మేజర్ పంచాయితీ కార్యదర్శి అర్ వి రమేష్

**పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:**



పాడేరు మేజర్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అర్ వి ఎస్.రమేష్ కు ఉత్తమ కార్యదర్శిగా జిల్లా కలక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మేజర్ పంచాయితీలో అందిస్తున్న ఉత్తమ సేవలను గుర్తించి కార్యదర్శి రమేష్ ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, జెసి అభిషేక్ గౌడ,పాడేరు ఐ టీ డీ ఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్,పాడేరు సబ్ కలెక్టర్ సౌమ్యమాన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మర్యాద పూర్వకంగా కలిసిన జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారిశ్రావణ్:

**పాడేరు,జనవరి27, ప్రభాతవార్త:**



రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని మరియు రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ ని విశాఖ నోవోటెల్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం జి సి సి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో పర్యాటకంగా ఉన్న సమస్యలను వివరించారు.జీసిసి స్టాల్స్ ను పర్యాటక ప్రదేశాలలో ఏర్పాటు చేసే విదంగా చూడాలని మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ కోరారు.

## ఘనంగా18 వ సీఎంఆర్ టెన్నిస్ పోటీలు ప్రారంభం




**విశాఖపట్నం,జనవరి27, ప్రభాతవార్త:**

18వ సీఎంఆర్ అఖిలభారత సీనియర్ టెన్నిస్ పోటీలు సోమవారం సాయంత్రం ఆఫీసర్ క్లబ్ లో ప్రారంభమయ్యాయి ఈ పోటీలను విశాఖ పార్లమెంట్ సభ్యులు భరత్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా క్రమం తప్పకుండా 18 సంవత్సరాల పాటు టోర్నమెంట్ నిర్వహించడం అనేది చాలా ఆనందించాల్సిన విషయం అని దేశంలో నలుమూల నుంచి క్రీడాకారులు వచ్చి ఈ పోటీలో పాల్గొనడం అంటే అంత ఆషామాషీ కాదని, అలాగే ఈ టోర్నమెంట్ లో 35 సంవత్సరాల వయసు దగ్గర నుండి 75 సంవత్సరాల వయసు ఉన్న క్రీడాకారులు పాల్గొనడం అంటే మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా క్రీడలు ఆడుతూ ఉండాలని అప్పుడే ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉంటదని కనుక ప్రతి ఒక్కరు ఏదో క్రీడలో ఉండాలని అన్నారు కార్యక్రమంలో సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పులపర్తి వెంకట రామ ప్రశాంత్, మాజీ డిజిపి సాంబశివరావు, టోర్నమెంట్ డైరెక్టర్ కే సతీష్, ఆఫీసెస్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ శాంతా రావు, అయిష్ట అధ్యక్షులు ప్రేమ్చంద్, సెక్రెటరీ డి ఎస్ ఎన్ రాజు, చిల్డ్రన్ టోర్నమెంట్ ఆర్గనైజర నడింపల్లి కృష్ణంరాజు, అప్పలరాజు ఏ ఎస్ ఎన్ రాజు రాజు తదితరులు పాల్గొన్నారు

## బొంతల కొడూరులో పశు వైద్య శిబిరం

శ్రీకాకుళం, జనవరి 27 ప్రభాతవార్త



ఎచ్చెర్ల మండలం బొంతల కొడూరు పంచాయతీలో జిల్లా పశుసంవర్ధక శాఖ వారు పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు చికిత్స, చూడి పరీక్షలు, నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. అనంతరం పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్, విశాఖపట్నం వై.సింహాచలం, అసిస్టెంట్ డైరెక్టర్ రోణంకి ఆనందరావు, డాక్టర్ వై.సాయిప్రసాద్, డాక్టర్ అప్పారావు, విశాఖ డెయిరీ ఎంపీఏ ప్రెసిడెంట్ లావేటి అన్నారావు, గ్రామపెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## పెళ్లికి ఆర్థిక సాయం చేసిన గుమ్మడి

కంచిలి, జనవరి 27 ప్రభాతవార్త



మండలం కంచిలి పంచాయతీ పరిధిలో బల్యాపుట్టుగ కాలనీలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలు రాపాక మేఘన మరియు కళ్ల దేవరాజ్ కుటుంబంనకు పెళ్లి నిమిత్తం మండల వైఎస్సార్ పార్టీ నాయకుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గుమ్మడి రామదాస్ 5000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.

## పాఠశాలల విలీనం ఆపాలి : జెన్నాఘాయి, బొనమాళి గ్రామస్తులు

కంచిలి, జనవరి 27 ప్రభాతవార్త



కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ పరిధిలో గల పాఠశాలలు బొనమాళి, బాసుబంజిరి, కుమ్మరి పేట ప్రాథమిక పాఠశాలలను జెన్నాఘాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విలీనం చేయకుండా నిలుపుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారి సప్పటి శివరాం ప్రసాద్‌కు సోమవారం ఎంఈఓ కార్యాలయం వినతిపత్రం ద్వారా కోరారు. మోడల్ స్కూల్‌లో ఏర్పాటులో భాగంగా ఈ పాఠశాలలు మూడు నాలుగు ఐదు తరగతులు విలీన కార్యక్రమం చేస్తామని పేరెంట్స్ కమిటీ సమావేశంలో అధికారులు చెప్పడంతో గ్రామంలో గల మహిళలు ఆందోళనతో సమావేశం ఏర్పాటు చేసుకుని పాఠశాలలు విలీనం వల్ల తమ పిల్లల ఇబ్బందులు ఎదుర్కొంటారని, జెన్నాఘాయి, బొనమాళి గ్రామాలకు మధ్యన చెరువులు ఉండటం వలన పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. అధికారులు దీన్ని దృష్టిలో ఉంచుకుని విలీన ప్రక్రియ రద్దు నిలుపుదల చేయాలని కోరారు. అలాగే బొగాబెణి పాఠశాలను ఒకటి నుంచి 8 తరగతి వరకు అలాగే కొనసాగించాలని, జెన్నాఘాయి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మడి వెంకటరావు, మద్దిల ఆనంద్‌తో పాటు సింహాచలం, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ట్రైకార్ పథకాలు గిరిజనులు సద్వినియోగం చేసుకోండి

సీతంపేట, జనవరి 27 ప్రభాతవార్త



ట్రైకార్ పథకం కింద గిరిజనులకు అందజేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం సీతంపేట మన్యంలో పర్యటించిన ఆయన ఐటీడీఏ ఎస్ ఆర్ శంకర్ సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. గోకులం షెడ్లు, అటవీ సాగు పట్టాలు పంపిణీ, రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ డైరెక్టర్లు కె.కృష్ణారావు, పప్పల లావణ్య, ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పిహెచ్ఓ వెంకట గణేష్, ఏఓ సునీల్, పశుసంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడీలు సంతోష్, గోపికృష్ణ, ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరిరావు, వెలుగు డీపీఎం రమణ, ఎటిడబ్ల్యుఓ మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కేంద్రాలలో ఆధార్ కార్డు నమోదు

సీతంపేట, జనవరి 27 ప్రభాతవార్త

ఆధార్‌కార్డు లేని పిల్లలకు ప్రత్యేక కేంద్రాలలో ఆధార్ కార్డు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. సీతంపేట మండలంలో సోమగండి, మర్రిపాడు, అడ్డుబంగి, కుడ్డపల్లి, కుసిమి, కిసర జోడు సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్‌కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాల్లో ఆధార్‌కార్డు నమోదు చేసుకోవాలని కోరారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవడం విద్యార్థుల కర్తవ్యం

సీతంపేట, జనవరి 27 ప్రభాతవార్త




రాజ్యాంగాన్ని కాపాడుకోవడం విద్యార్థుల కర్తవ్యమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.అచల్ అన్నారు. సోమవారం సీతంపేటలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పట్టుకుని తమ సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని, రాష్ట్రం హక్కులు, లౌకిక ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి. అందులో భాగంగా రిపబ్లిక్‌డే సందర్భంగా జిల్లా అంతటా ప్రదర్శనలు జరిపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దిలీప్ మంజు, మండల నాయకులు సంజీవ్, గౌతమ్, అరుణ్, కవిత, సుకన్య విద్యార్థులు పాల్గొన్నారు.

## గెలాక్సీ ఎస్ 25 సిరీస్ విడుదల

ఎచ్చెర్ల, జనవరి 27 ప్రభాతవార్త

భారతదేశంలో పెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ నేడు వినియోగదారులు తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్ మరియు గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తు ఆర్డర్ చేయవచ్చని ప్రకటించింది. ఇవి సామ్‌సంగ్ ఇప్పటి వరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ కంపానియన్‌గా కొత్త ప్రయాణాన్ని నిర్దేశిస్తాయని సామ్‌సంగ్ ప్రతినిధి వెల్లడించారు. గెలాక్సీ ఎస్25 సిరీస్ ఏఐ ఏజెంట్లు మరియు మల్టీ మోడల్ సామర్థ్యాలను సజావుగా మిళితం చేయడం ద్వారా ప్రతి టచ్ పాయింట్‌లో వినియోగదారులు అనుసంధానించే విధానాన్ని మార్చాలనే సామ్‌సంగ్ లక్ష్యంలో మొదటి అడుగును సూచిస్తుందన్నారు. గెలాక్సీ చిప్‌సెట్ కోసం మొట్టమొదటిసారిగా అనుకూలీకరించిన స్నాప్ డ్రాగన్ ఆర్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్ గెలాక్సీ ఏఐ కోసం అత్యున్నత ఆన్-డివైస్ ప్రాసెసింగ్ శక్తిని మరియు గెలాక్సీ యొక్క తదుపరి తరం ప్రో విజువల్ ఇంజినత్‌తో ఉన్నతమైన కెమెరా పరిధి మరియు నియంత్రణను అందిస్తుందన్నారు.


## డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసిన డోర్ఫ్ కేటల్ కెమికల్స్

టెక్కలి, జనవరి 27 ప్రభాతవార్త

ఆర్అండ్‌డి ఆవిష్కరణ-కేంద్రీకృత ప్రపంచ తయారీదారు మరియు హైడ్రో కార్బన్‌లు మరియు పారిశ్రామిక సరఫరా గొలుసులలో చమురు మరియు గ్యాస్, రిఫైనింగ్ మరియు పెట్రో కెమికల్స్ పరిశ్రమలు మరియు విభిన్నమైన అప్లికేషన్‌లు కలిగిన కస్టమర్‌లతో సహా ప్రత్యేక రసాయనాల సరఫరాదారు సంస్థ డోర్ఫ్-కేటల్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)తో తన డ్రాఫ్టరెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని దాఖలు చేసింది. 1992లో స్థాపించబడిన డార్ఫ్-కేటల్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలోని ప్రత్యేక రసాయనాల అభివృద్ధి, వాణిజ్యకరణ మరియు అప్లికేషన్లలో ప్రధాన ఉత్పత్తిదారుల్లో ఒకటి. కంపెనీ రెండు వర్గాల్లో ఉత్పత్తులను అందిస్తుంది. హైడ్రో కార్బన్‌ల కోసం ప్రత్యేక రసాయనాలు మరియు పారిశ్రామిక ప్రత్యేక రసాయనాలు, హైడ్రో కార్బన్‌ల కేటగిరికి సంబంధించిన ప్రత్యేక రసాయనాలలో చమురు క్షేత్రం, రిఫైనరీ రసాయనాలు మరియు పెట్రో కెమికల్స్, ఇంధన సంకలనాలు మరియు సవరించిన ఆమ్లాలు కీలక ఉపవర్గాలుగా ఉంటాయి.

## రోటరీ ఆధ్వర్యంలో హైస్పీడ్ కుట్టుమిషన్లు పంపిణీ

ఇచ్ఛాపురం,జనవరి 27 ప్రభాతవార్త



కోల్ ఇండియా లిమిటెడ్ ఎసిఎస్ఆర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పది హైస్పీడ్ వాణిజ్య కుట్టుమిషన్లును పంపిణీ చేశారు. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ పర్యవేక్షణలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. రోటరీ మాజీ జిల్లా గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్.కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ నళినికాంత్, వి.సురేష్, మాజీ అధ్యక్షులు, కె.గోపిచౌదరి, డి.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌కు 65 వినతులు

సీతంపేట, జనవరి 27 ప్రభాతవార్త



సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజాగ్రీవెన్స్‌కు 65 వినతులు వచ్చినట్లు పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రజాగ్రీవెన్స్‌లో వచ్చిన ప్రతి ఒక్క వినతి పరిష్కారమయ్యే విధంగా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొర, ఈఈ రమాదేవి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కేశుపురంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త



కేశుపురం పంచాయతీ పరిధిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు విగ్రహాన్ని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆవిష్కరించారు. కేశుపురం, సన్యాసిపుట్టుగ, నీలాపుపుట్టుగ గ్రామాల కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, జనసేన నాయకులు దాసరి రాజు, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, పెదిని బాబ్జీ, బోర ప్రసాద్, దూపాన సూర్యనారాయణ, పి.చంద్రశేఖర్, లోహిదాసు, లోకనాథం, దుర్యోధన, సారధి, ధర్మారావు, శంకరనారాయణ, వాసు, ఎర్రయ్య, సూర్యనారాయణ, ప్రసాద్, లక్ష్మీ, నీలవేణి, భీమ రాజు, పురుషోత్తం, శ్యామసుందర్, జగన్నాథం, తిమ్మరాజు, నీలాద్రి, నరేంద్ర, కామరాజు, హేమ సుందర్, జోగారావు, తిరుపతి, నందేష్, జయపతి, వాల్మీకి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా సూర్య నమస్కారాలు

ఇచ్ఛాపురం,జనవరి 27 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రథసప్తమి కార్యక్రమాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వాడవాడలా సూర్యనమస్కారం కార్యక్రమం నిర్వహించారు. గాంధీపార్కులో కమిషనర్ ఎన్.రమేష్, సిబ్బంది సూర్యనమస్కారాలు నిర్వహించారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు చేపట్టారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.శంకరరావు ఆధ్వర్యంలో పతాంజలి యోగా సమన్వయకర్త కర్రి సంజీవరెడ్డి పర్యవేక్షణలో సామూహిక సూర్యనమస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రజనీకుమారి పాల్గొన్నారు.

## కరాపాడు టోల్‌ప్లాజాలో ఉచిత కంటి వైద్య శిబిరం

కవిటి, జనవరి 27 ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కరపాడు టోల్‌ప్లాజాలో ఉచిత కంటి వైద్య శిబిరం సోంపేట ఆరోగ్యవరం కంటి ఆసుపత్రి వారిచే రోడ్డు వినియోగదారులు, డ్రైవర్లు మరియు టోల్ సిబ్బంది సుమారు 157 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వాళ్లకు ఉచితంగా కంటి చుక్కలు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా బెరంపురం ఎన్‌హెచ్ఎఐ పీడీ ధర్సీ ప్రకాష్, ఆర్ఈ సాహు, ప్రాజెక్ట్ మేనేజర్ సెంథిల్ కుమార్ మరియు వివికెవి ప్రసాద్, టోల్‌ప్లాజా మేనేజర్ అనీష్‌జాన్ మరియు రవి కొప్పల, కిరణ్‌కుమార్, బండి చిన్ని, రమేష్‌బాబు, టోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు పెన్నులు, నోట్‌పుస్తకాలు పంపిణీ

కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త



మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు వంద మంది విద్యార్థులకు సోమవారం ఆ పంచాయతీ సర్పంచ్, మాజీ రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరావు, ధనలక్ష్మిలు పెన్నులు, నోట్‌పుస్తకాలు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని మన గ్రామానికి, తల్లిదండ్రులకు పేరును తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాఉలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త



మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న షన్ముఖ మాస్టర్ రూ.21 వేలు విలువ చేసే ఆహుజా కంపెనీకి చెందిన 55 వాట్స్ కలిగిన సౌండ్ సిస్టమ్, మూడు మైక్‌లు సోమవారం వితరణగా అందజేశారు. గత ఏడాది కూడా ఆరు వేల రూపాయలు విలువ చేసే పోర్టబుల్ వైట్ బోర్డు మరియు స్టాండ్‌లు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాఉలు గోవిందరావు అన్నారు. పాఠశాలకు, విద్యార్థులకు ఎంతో అవసరమైన ఈ వస్తువులు బహుకరించడంతో ఆయనకు గ్రామస్తులు, సహ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింహాచలం, సంతోష్, ఎస్ఎంసీ చైర్మన్ అల్లాడ రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.



## వంజంగి సర్పంచ్ సత్యవతి మృతి

ఆముదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని వంజంగి గ్రామ సర్పంచ్ బెండి సత్యవతి (45) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. సత్యవతి భర్త బెండి గోవిందరావు వైకాపా జెడ్పీటీసీగా ఉన్నారు. గోవిందరావు సహకార చక్కెర కర్మాగారం డైరెక్టర్‌గాను, గ్రామ సర్పంచ్‌గా మండల నాయకునిగా ప్రస్తుతం జెడ్పీటీసీగా కొనసాగుతున్నారు. సత్యవతి గతంలో కూడా రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పని చేశారు. బంధువులు, సన్నిహితులు సందర్శనార్థం గ్రామంలోని ఆమె పార్థివ దేహాన్ని ఉంచారు. మంగళవారం ఉదయం వంజంగి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కటుంబ సభ్యులు తెలిపారు.

## మదనాపురంలో దాహం కేకలకు స్పందించారు. ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు

బూర్జ, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని పెద్దపేట పంచాయతీ పరిధిలో ఉన్న మదనాపురం గ్రామం పొలిమేరల్లో ఉన్న తాగునీటి బావిలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడంతో తాగునీరు పూర్తిగా కాలుష్యంగా మారింది. ఆ బావిని పరిశుభ్రం చేసినా ఫలితం లేకపోయింది. ఆ ప్రాంత ప్రజలు ఆ బావిలో ఉన్న నీరు తాగడానికి ఇష్టపడలేదు. రోగాల బారిన పడతామని భయం వారిని వెంటాతుంది. తాగునీటి ఎద్దడి నెలకొంది. ఆ గ్రామంలో దాహం కేకలు వినిపించాయి. దీంతో పెద్దపేట సర్పంచ్ ప్రతినిధి ఆనెపు రామకృష్ణనాయుడు తక్షణమే స్పందించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడారు. ఆర్‌డబ్ల్యుఎస్, సచివాలయ సిబ్బంది సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణనాయుడుతో పాటు అక్కడికి చేరుకుని సోమవారం హ్యాండ్ బోర్ ఏర్పాటు చేశారు. దీంతో మదనాపురం, జగన్నాథపురం గ్రామాల ప్రజలు ఆనందించారు. సర్పంచ్‌ను అభినందించారు.



## మంచినీటి ట్యాంకు పరిశుభ్రం

ఆముదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త

కట్టాచార్యులపేట, హనుమంతపురం గ్రామాల్లో గల రక్షిత మంచినీటి పథకం ట్యాంకును సోమవారం క్లోరినేషన్ చేశారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు క్లోరినేషన్ చేయడం జరిగిందని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రజలందరూ మంచినీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచినీటిని క్లోరినేషన్ చేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవించవచ్చునన్నారు. పరిసరాల పరిశుభ్రతకు పంచాయతీ పరిధిలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వచ్ఛమైన పంచాయతీగా తయారు చేసేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నివాసితులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## పెద్ద తుంగం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం

సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తుంగాం గ్రామంలో సోమవారం జరిగిన ఉచిత పశువైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19 పశువులకు చూడు పరీక్షలు, 29 లేగ దూడలకు నట్టల నివారణ మందులు, 27 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 37 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ శిమ్మ గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టెక్కలి పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ జి.రఘునాథ్, సంతబొమ్మాళి పశువైద్యాధికారి కె.అప్పలసూరి, గ్రామపెద్దలు సాన గురుమూర్తి, సంతబొమ్మాళి మండలం పారా వెటర్నరీ సిబ్బంది, పశు సహాయకులు, అటెండర్స్ గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## మాకు 'దారి' చూపరు...!

### ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్న యల్లంకి వీధి ప్రజలు

వీరఘట్టం, జనవరి 27 ప్రభాతవార్త



తామంతా మెయిన్‌రోడ్డును అనుసరించే ఉన్నాం. పేరుకే మెయిన్‌రోడ్డుకు పక్కనే... కానీ తాము తమ ఇళ్లకు వెళ్లేందుకుమాత్రం 'దారే' లేదు. వీరఘట్టం రోడ్లు విస్తరణ అయినప్పటి నుంచి నడిచేందుకు దారి లేక తాము అష్టకష్టాలు పడుతున్నామంటూ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు యల్లంకి వీధి మహిళలందరూ వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వీరందరూ తమ గోడును వినిపిస్తూ ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. గతంలో తమ ఇళ్లకు వెళ్లేందుకు మెయిన్‌రోడ్డు నుంచి పెద్ద మెట్లు ఉండేవని, అయితే రోడ్ల విస్తరణ కారణంగా ఆ మెట్లును పూర్తిగా తొలగించి రోడ్డుకు సపోర్టుగా గుత్తేదారుడు రిటర్నింగ్ వాల్‌ను నిర్మించుకుని తమ వీధికి దారి లేకుండా చేశారని వారు వాపోయారు. తమ వీధిలో ఏ ఆపద జరిగినా, అంబులెన్స్ రాదు కాదు కదా, కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా దారి లేకపోవడంతో తామంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. తమ వీధిలో ఎవరైనా మరణిస్తే వారిని స్మశానానికి తీసుకు వెళ్లేందుకు అష్టకష్టాలు పడవల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. మెట్లు నిర్మించి తమకు రహదారి సౌకర్యం కల్పించాలని వారంతా కోరారు. అలాగే వీధిలో ఉన్న కాలువలపై పలకలు లేకపోవడంతో ఆ నీరు అంతా రోడ్లపైకి వస్తుందని దీని కారణంగా రహదారి అపరిశుభ్రంగా మారి రోగాలకు స్వాగతం పలుకుతున్నాయని, కాలువలపై పలకలు వేయించాలని వారంతా విన్నవించారు. ఇదే విషయంపై ఎమ్మెల్యే స్పందించి తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓకు ఆదేశించారు. 20 రోజుల్లో మెట్లు నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఎంపీడీఓ తెలిపారు.

## మెరుగైన పశువైద్యాన్ని అందించండి

వీరఘట్టం, జనవరి 27 ప్రభాతవార్త



మెరుగైన పశువైద్యాన్ని అందించి రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఎం.రాజపురం గ్రామంలో నిర్వహించిన పశువైద్య ఆరోగ్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం పశువైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని దీన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు వారి యొక్క పశువులు, పెరటి పెంపకం జాతుల ఆరోగ్యంలో శ్రద్ధ వహించాలని, పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమాలను అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మరియు తోటపల్లి ప్రాజెక్టు మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, పాలకొండ మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు బల్ల హరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షులు గొర్లె గౌరినాయుడు, బొడ్లపాడు మాజీ సర్పంచ్ పొన్నాడ నాగేశ్వరరావు, నియోజకవర్గ మండల తెలుగు యువత అధ్యక్షులు పారిసర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, కూటమి నాయకులు శంకరరావు, భాస్కరరావు, వాన జగన్నాథంనాయుడు, కార్యకర్తలు, ప్రజలు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎస్.మన్మధరావు, పాలకొండ సహాయక సంచాలకులు పి.మాణిక్యాలరావు, వీరఘట్టం పశువైద్యాధికారి డాక్టర్ పి.చైతన్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నమస్కారాలే ఆరోగ్యం

హిరమండలం, జనవరి 27 ప్రభాతవార్త



సూర్య నమస్కారాలతోనే ఆరోగ్యంగా జీవించగలమని ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాదరావు అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు మండలంలోని 13 సచివాలయాల్లోను ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సూర్యనమస్కారములు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది సోమవారం ఉదయం సూర్యనమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా యోగా, ఆసనాలు, వ్యాయామం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కాళీప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఉదయం సూర్యుడు ఉదయించిన వేళ సూర్యనమస్కారంలు యోగా వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించవచ్చని ప్రజలంతా ఈ విషయం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, హిరమండలం పంచాయతీ ఈఓ తంప హరికృష్ణ, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ శ్రీనివాసరావు, ఈఓపిఆర్‌డి గోవిందరావు, పాల్గొన్నారు.

## ఫిబ్రవరి చివరి వారంలో ఉత్తరాంధ్ర పాల పోటీలు

కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త



ఫిబ్రవరి చివరి వారంలో పాత శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల పరిధిలో గల పాడి పశువుల మధ్య పాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల పాడి రైతులు తనకు సంప్రదించాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు మూడు జిల్లాలకు చెందిన పాడి రైతులు తమ పశువులను పట్టుకుని విజయనగరం జిల్లా తోటపాలెం గ్రామానికి చేరుకోవాలని, అక్కడ మూడు రోజులు ఉండాల్సి ఉంటుందని పశువులకు రవాణా, వసతి, దాణా, నీటి సౌకర్యంతో పాటు రవాణా, వసతి, దాణా, నీటి సౌకర్యంతో పాటు రవాణా సమయంలో బీమా సదుపాయం ఉచితంగా కల్పించబడుతుందని ఆయన తెలిపారు. సాహివాల్ ఆవు జాతి పశువులు పూటకు 6 లీటర్లు, ఒంగోలు జాతి 5 లీటర్లు, జెర్సీక్రాస్ ఆవు 10 లీటర్లు, హెచ్‌ఎఫ్ క్రాస్ జాతి ఆవు 12 లీటర్లు, దీంతో పాటు గేదె పూటకు 8 లీటర్లు పాలు కనీసం ఇవ్వాల్సి ఉంటుందని, వీటిలో ఎక్కువ పాలు ఇచ్చిన పశువులకు ప్రథమ బహుమతి కింద రూ50వేలు, ద్వితీయ బహుమతి రూ.40వేలు, తృతీయ బహుమతి రూ.25వేలు పాడి రైతులకు అందజేయడం జరుగుతుందని ఆసక్తి గల పాడి రైతులు 768085477కు ఫోన్ చేసినా, నేరుగా అయినా సంప్రదించాలని డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

## కోటబొమ్మాళిలో కన్నీరు సినిమా షూటింగ్ సందడి

కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త



పీజే ప్రొడక్షన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కన్నీరు ఓటిటి మూవీ యూనిట్ సోమవారం కోటబొమ్మాళిలో షూటింగ్ నిర్వహించి సందడి చేశారు. రావివలస ఎండల మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నీరు ఓటిటి చిత్రం ముహూర్తం షాట్ ఘనంగా నిర్వహించామని చిత్ర దర్శకులు కాళ్ల అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనది కోటబొమ్మాళి మండలం కన్నెవలస గ్రామమని, ఈ సినిమా షూటింగ్ కోటబొమ్మాళి మండలంలో చేయడం జరుగుతుందని, ఈ ప్రాంతానికి చెందినవారు ఇందులో నటించనున్నారని ఆయన తెలిపారు. ఈ చిత్రానికి ప్రొడ్యూసర్‌గా పీజే ప్రొడక్షన్, ప్రొడక్షన్ మేనేజర్‌గా పంగా త్రినాథ్, డిఓపిగా రాజేష్ మేడిశెట్టి, నారా ప్రసాద్‌లు వ్యవహించారని ఆయన తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years

## నేడే పోలమాంబ సిరిమానోత్సవం



మక్కువ, జనవరి 27 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత శంబర పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా నేడు సిరిమానోత్సవం జరగనుంది. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సిరిమానును గ్రామంలో తిప్పనున్నారు. ఈ ఏడాది ఉత్సవ కమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు గ్రామ పెద్దలు వడ్రంగులతో తయారు చేస్తున్నారు. ఈ ఏడాది సిరిమాను రథాన్ని పూజారి జన్ని పేకాపు రామారావు అధిరోహించనున్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి కాకుండా పక్క రాష్ట్రాల చత్తీస్‌గడ్, ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా సిరిమాను సంబరాన్ని తిలకించేందుకు భక్తులు తరలివస్తారు.

### ముగిసిన తొలేళ్ల ఉత్సవం ..

సోమవారం రాత్రి జరిగిన తొలేళ్ల ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో మొక్కులు చెల్లించుకున్న భక్తులు తొల్లేళ్ల ఉత్సవంలో పాల్గొని అక్కడ తొక్కిన ధాన్యాన్ని ఇంటికి తీసుకెళ్ళడం ఆనవాయితీగా వస్తోంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదురుగుడి వద్ద భారీ క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. దేవాదాయశాఖ ప్రత్యేక దర్శనానికి వంద రూపాయల శ్రీఘ్రదర్శనానికి 20 రూపాయలు, ఉచిత దర్శనం క్యూలైన్ ఏర్పాటు చేశారు. అలాగే అడిషన్ ఎస్పీ దిలీప్ కిరణ్ పర్యవేక్షణలో శంబర జాతరకు సంబందించి ఏడువందల మంది పోలీసుల తో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిరిమాను తిరిగే సమయంలో రూప్ పార్టీ ప్రత్యేకంగా భక్తులలో కంట్రోల్ చేయనున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు రూట్‌మ్యాప్‌ను, సీసీ కెమెరాలు పర్యవేక్షణ కూడా చేపట్టనున్నారు. స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో పోలీస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా శంబర జాతర సందర్భంగా అపారిశుద్ధ్యన్ని నిరోదించేందుకు 150 మంది పారిశుద్ధ్య కార్మికులను, 50 మంది మండల పరిషత్ సిబ్బందిని వినియోగించనున్నట్లు ఎంపిడివో డిడి స్వరూపారాణి తెలిపారు. సిరిమాను తిరిగే ప్రాంతంలో ఇంకా పూర్తికాని రహదారులలో వెట్ మిక్స్‌తో కప్పి వేయడం జరిగిందని పంచాయతీరాజ్ ఏఈ రజిత్ తెలిపారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఆరు చోట్ల ప్రత్యేక ట్యాంకర్లను ట్యాప్‌లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ కుటుంబ సమేతంగా అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.వి సూర్యనారాయణ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పికి అనంతరం దగ్గరుండి దర్శన ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖాధికారులు సమన్వయంతో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ప్రత్యేకంగా క్యూలైను వృద్దులకు చిన్న పిల్లలకు ప్రత్యేకంగా దర్శనంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. జాతరలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలగకుండా అలాగే సినిమాను తిరిగే ప్రాంతంలో కూడా ఇబ్బంది లేకుండా ఉండేందుకు తమ శాఖ 12 లక్షలు రూపాయలు వెచ్చించి తొమ్మిది ట్రాన్స్‌ఫార్మర్లను పలు విద్యుత్ స్తంబాలను ఏర్పాటు ఏయడంతో జరిగిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలరావు నాయుడు తెలిపారు. ఆరోగ్యశాఖ జాతరకి వచ్చే భక్తులకు వైద్య సదుపాయాలను మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగింది. శంబర ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం.నవి కిరణ్‌కుమార్ తెలిపారు.

## పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యం

చీపురుపల్లి, జనవరి 27 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల ద్వారా కేంద్రాలలో గల ప్రతి ఒక్క పిల్లవానికి పౌష్టికాహారాన్ని అందజేసి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా తీసుకున్నామని చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ ఎం.రాజేశ్వరి అన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలో గల కేంద్రాలన్నింటిలోనూ పిల్లల బరువులు ఎత్తులను పరిశీలిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోని చీపురుపల్లి పట్టణ పరిధిలో గల రామాంజనేయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువులు ఎత్తులను పివో సమక్షంలో పరిశీలించారు. వయస్సుకు తగ్గ బరువు ఎత్తు పిల్లలు సరిపడే విధంగా ఉండేందుకు కేంద్రాల వారీగా పౌష్టిక ఆహారం అందజేయుటకు లక్ష్యంగా తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తల బి.రాము పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రతోనే ఎన్నికల విజయానికి నాంది

### ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, జనవరి 27 ప్రభాతవార్త



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ గతంలో చేపట్టిన పాదయాత్రతోనే వైసిపిపాలనకు పాతరేసేందుకు శ్రీకారం చుట్టారని, కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు, ఎన్నికల గొప్ప విజయం సాధించేందుకు దోహదపడిందని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నారా లోకేష్ 2023లో చేపట్టిన యువ గళం పాదయాత్ర జరిగిన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నెల్లిమర్లలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మార్క్‌ఫెడ్‌చైర్మన్ బంగార్రాజు, టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌ల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో భారీకేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ ప్రజా స్వామ్య పద్దతిలో ,శాంతి యుతంగా నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను భగ్నం చేసేందుకు అప్పటి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో కుయుక్తులు పన్నిందని గుర్తుచేశారు. మైక్‌లు లాక్కోవడం టిడిపి కార్యకర్తలను, నాయకులను అరెస్ట్ చేయడం వంటి దుర్నీతిని అవలంబించిందని అన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రతోనే రాష్ట్రంలో వైసిపి పాలన విముక్తి జరిగి కూటమి పాలనకు శ్రీకారం జరిగిందని బంగార్రాజు పేర్కొన్నారు.యువగళం పాదయాత్ర ముగింపు కార్యక్రమం నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లిలో జరగడం శుభ పరిణామమని బంగార్రాజు పేర్కొన్నారు. అంతకు ముందు చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రానికి వచ్చిన పరి శ్రమలను సైతం అవినీతితో తిరిగి వెనక్కు వెళ్లేలా జగన్ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. గత మూడు రోజుల పాటు దావోస్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులో సిఎంచంద్రబాబునాయుడుకు, ఐటి మంత్రి నారా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారని, వందలాది కంపనీలు తిరిగి రాష్ట్రానికి వచ్చేందుకు దారులు తెరిచారని, ఇది శుభపరిణామమని బంగార్రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజ క వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పల నాయుడు, పార్టీ నాయకులు బయిరెడ్డి నాగేశ్వరరావు,అవనాపు సత్యనారాయణ,బొంతు వెంకట రమణ,రెడ్డి వేణు, గురాన అసిరినాయుడు, చక్రధర్,కాళ్ల రాజశేఖర్,వానపల్లి వీరభద్రరావు, మజ్జి ఆదినారాయణ ,కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## సమ సమాజ స్థాపనకు అంకితమవుదాం : లయన్ వి.విజయ్‌కుమార్‌రాజు



గజపతినగరం. జనవరి 27 ప్రభాతవార్త

లయన్స్ సభ్యులందరూ సమ సమాజ స్థాపనకు అంకితం కావాలని థర్డ్ ఇంటర్నేషనల్ లయన్స్ వైస్ ప్రెసిడెంట్ వి.విజయ్‌కుమార్‌రాజు పిలుపునిచ్చారు,. లయన్స్ క్లబ్ పూర్వ రీజనల్ చైర్మన్ లయన్ బెల్లాన లక్ష్మీ నరేంద్ర అధ్యక్షతన బెల్లాన కన్వెన్షన్ హాలులో జరిగిన మీట్ ఇంటరాక్ట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. లయనిజం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పునరంకితమైవుతూ ముందుకు వెళ్లాలని అన్నారు. లయనిజం ద్వారా శాశ్వత పథకాలు చేపట్టాలని అన్నారు. రాబోయే కాలంలో ప్రతి లయన్స్ క్లబ్ ద్వారా సమాజ అభివృద్ధికి శాశ్వతంగా చేపట్టబోయే కార్యక్రమాలు చర్చించి నిర్ణయాలను ఈ సందర్భంగా తీర్మానం చేశారు. వైద్య, విద్య, పర్యావరణ పరిరక్షణలో శాశ్వత కార్యక్రమలు చేపట్టలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెల్లాన కన్వెన్షన్‌హాలు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్ పాస్ట్ గవర్నర్‌లు పిటి కుమార్, ఎం.ఎస్ఎస్ శర్మ, డిఎస్ఎస్ వి వర్మ, డి.సూర్యప్రకాష్, కె.వి సుబ్బరాజు,డాక్టర్ ఎ.గోపాలరాజు, గజపతినగరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు గేదెల రమాదేవి, కార్యదర్శి ఎన్.లక్ష్మణరావు, కోశాధికారి శ్రీనివాసరావు,గేదెల జగదీష్,బొంతలకోటి శంకరరావు, టిఐఎస్‌కెబంగార్రాజు,చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కళాశాల ఇంటర్ విద్యార్థి అదృశ్యం



నెల్లిమర్ల. జనవరి 27 ప్రభాతవార్త :

మండలంలోని కొండవెలగాడ పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థి దత్తి చైతన్య(17) అదృశ్యమయినట్లు కుటుంబీకులు నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చైతన్య ఈ నెల 23న కళాశాల నుంచి బయటకు వెళ్లి ఇంటికి గాని, కళాశాలకు గాని తిరిగి చేరలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థి ఆచూకీ తెలిసిన వారు నెల్లిమర్ల ఎస్ఐ కు (9121109444) సమాచారం అందించాలని తెలిపారు.

ఫోటో రైటప్ : దత్తి చైతన్య

## ఎం.రావివలస ఇప్పలవలస గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు



మెరకముడిదాం, జనవరి 27 ప్రభాతవార్త

పశుఆరోగ్య శిబిరాల్లో ఎం.రావివలస, ఇప్పలవలస గ్రామాల్లో కలిపి 469 పశువులు, దూడలకు 197 సన్న జీవాలకు నట్టల మందులు పట్టడం జరిగింది. 12 పశువులకు గాను ఎద ఇంజక్షన్ చేయడం జరిగింది. 56 పశువులకు చూలు పరీక్షలు నిర్వహించడం జరిగింది. 66 పశువులకు గాను ఎదకు రాని, చూలు కట్టణి, గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం జరిగింది. వంద సన్నజీవాలకు గాను షిప్ పాక్స్, గోట్‌పాక్స్ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్‌మేళా నిరుద్యోగులకు శుభ పరిణామం

కురుపాం, జనవరి 27 ప్రభాతవార్త



కురపాం నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించడం వల్ల నిరుద్యోగ యువతి యువకులకు శుభపరిణామమని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంటు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖ 23 కంపెనీల ఆధ్వర్యంలో తన నియోజకవర్గంలో జాబ్‌మేళా నినర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సంస్థ ద్వారా శిక్షణ పొందిన పలువురు మహిళా లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. స్వయం ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు కొండయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు కోలా రంజిత్‌కుమార్, సుకేష్‌చంద్రపండాఉ, వెంపటాపు బారతమ్మ, వంశీ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్

రామభద్రపురం, జనవరి 27 ప్రభాతవార్త



వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి నెట్టి వేయబడిందన్నారు., మళ్ళీ నూతన వెలుగు తీసుకురావడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ రేయింబవళ్లు కష్టపడుతున్నారన్నారు. తెలుగు ప్రజలకు ఐటి రంగాన్ని పరిచయం చేసి, తెలుగువాడి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన ఘనత చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. మళ్ళీ మరో ఇన్నోవేషన్‌కు శ్రీకారం చుట్టారన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్‌ను మెచ్చుకుని పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారు. టీసీఎస్, బిపిసిఎల్, రిలయన్స్, గ్రీన్‌కో, అర్సెలార్ మిట్టల్, నిస్సాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయన్నారు.

## పలువురు అధికారులకు ప్రశంస పత్రాలు



పాచిపెంట, జనవరి 27 ప్రభాతవార్త

2024-25 సంవత్సరంలో వారి పరిధిలో విధి నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ పలువురు అధికారులకు పత్రాలను ప్రశంసా పత్రాలను అందించారు. మండలంలో పని చేస్తున్న మండల రెవెన్యూ తహశీల్దార్ డి.రవి, ఎంపిడివో జనార్ధన పట్నాయక్, అలాగే మండల ఐకెపి వెఉగు సిపి వడాల రామకృష్ణారావుకు జల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదివారం రిపబ్లిడ్ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న మండల స్థాయి అధికారులు సంబందిత సిబ్బంది అభినందనలు తెలిపారు.

## టిబి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

దత్తిరాజేరు, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని పెదమానాపురం గ్రామంలో వంద రోజులు టి.బి నిర్మూలన అగాహన సదస్సును దత్తిరాజేరు వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.బి సూపర్‌వైజర్ జి.రాము మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధి లక్షణాలను ప్రజలకు తెలియజేశామన్నారు. రెండు రోజుల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం ఛాతిలో నొప్పి రావడం కఫం రక్తం కనిపించడం వంటి లక్షణాలు ఉన్నవారికి 26 మందికి పరీక్షలు చేయించి పైకి పంపించమన్నారు. గ్రామ ప్రజల చేత టీబీ వ్యాధి అవగాహన పట్ల ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార ్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, సర్పంచ్ గొట్టివాడ దాసు, టిడిపినాయకురాలు గేదెల మంగ, వేణి జ్యోతి హెల్త్ సూపర్‌వైజర్ అర్జున్, ఎఎన్ఎం రవణమ్మ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ



గరివిడి, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని కాపుశంభాం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన టెన్త్ మోడల్ పేపర్‌లను సోమవారం అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సంఘ నాయకులు వల్లపురెడ్డి కృష్ణవేణి, రఘుమండ రూప పంపిణీ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సబ్ కమిటీ సభ్యుడు డి.రాము, యుటిఎఫ్ నాయకులు గోపాలకృష్ణ, సూరి శ్రీను, పి.శ్రీను, చల్లా సింహచలం తదితరులు పాల్గొన్నారు.

## గొల్జాం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

లక్కవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని గొల్జాం గ్రామంలో సోమవారం తులసి ఆయుర్వేద సిద్ధ వైద్యశాఖ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు. మొదటి ఈ శిబిరానికి తక్కువ మంది హాజరై వారికి గల దీర్ఘకాలిక నొప్పులకు, చికిత్స పొందిన వారు గ్రామంలో చాలా బాగా తగ్గిందని ఆ ఒకరితో ఒకరు చెప్పుకోగా గ్రామాలో నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా కీళ్ల నొప్పులు మొకాళ్ళ నొప్పులు ఇతర నరాల నొప్పులతో బాధపడే వారు అధిక సంఖ్యలో తరలి రావడంతో 180 మందికి మాత్రమే పేర్లు నమోదు ఏసి చికిత్స అందించారు. మిగిలిన వారికి వచ్చే నెలలో చికిత్స ఏస్తామని వైద్యులు తెలిపారు. చికిత్స ప్రాచీన సిద్ధ కల ద్వారా అప్పుడు వాడిన పరికరాల ద్వారా నిర్వహించగా ఎంత మంది తమ నొప్పులు తగ్గాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థన మేరకు గొల్జాం గ్రామంలో ఈ ఉచిత శిబిరాన్ని సత్యనారాయణ, తూర్పాటి కన్నబాబు, పిల్లా రాంబాబు తూర్పాటి కృష్ణ సచివాలయ సిబ్బంది తదితరులు సహకారాన్ని అందించారు.

## ఏబీవీపి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా సంపత్

మెరకముడిదాం, జనవరి 27 ప్రభాతవార్త :



జిల్లా కన్వీనర్‌గా బాద్యతలు నిర్వహిస్తున్న ముప్పిడి సంపత్‌ను రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ముప్పిటి సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన ఆర్గనైజేషన్ ఏదైనా ఉందంటే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని అన్నారు. విద్యార్థుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నూరు శాతం సఫలీకృతం చేస్తానని నన్ను నమ్మి నాకు ఈ బాద్యత ఇవ్వడం మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సమావేశంలో పలువురు పాల్గొనా న్నరు.

## శ్రమదానం చేసిన పోలీసులు



బొబ్బిలి, జనవరి 27 ప్రభాతవార్త

బొబ్బిలి -పార్వతీపురం రోడ్డులో సాయి నగర్‌కాలనీ కాలనీలో రోడ్డు గొంతలు పడడంతో ఆరహదారి నుండివెళ్ళేవాహనాలు తరుచుగా ప్రమాదానికి గురి అవ్వడం మనం చూస్తూన్నామం. అక్కడ మూడు ప్రాణాలు బలికావడం విదితమే. బొబ్బిలి పోలీసులు సిఐ కె సతీస్‌కుమార్, ఎస్సై జ్ఞాన ప్రసాదు, ఎస్సైఆధిత్యా అక్కడ ఉన్న పెద్ద గోతిని సిమ్మెంట్ కాంక్రెట్‌తో పద్చారు. తీనితో రహదారికి కొంత మేరకు ఉప సమనం కలుగుతుందని అన్నారు.ఆర్‌అండ్‌బివారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొకపోవడంతో ఒక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

## టి.బూర్జవలసలో ఉచిత కంటి పరీక్షలు

దత్తిరాజేరు, జనవరి 27 ప్రభాతవార్త



మండలంలోని టి.బూర్జువలస గ్రామంలో విజయ నగరం వైష్ణవ్ కంటి సంరక్షణ కేంద్రం చైర్మన్ చిట్టి రమణరావు ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసర మైన మందులను వారికి ఉచితంగా అందజేశారు. కంటి ఆపరేషన్ పడే వారికి ఉచితంగా కళ్లు ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతికుమార్, ఎంపిటిసి మంత్రి అప్పలనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆభూమి బొబ్బిలి రాజులదే పక్కాఆధారాలు ఉన్నాయ్



బొబ్బిలి, జనవరి 27 ప్రభాతవార్త

బొబ్బిలి ఐటిఐకాలనీపక్కని ఉన్న భూమి కొంతమంది బొబ్బిలి ఎమ్మెల్యేపై లోకాయుక్కకు పిర్యాధు చేసారని పత్రికలలో చదివాం. అక్కడ ల్యాండ్ సీలింగ్ అయన భూములు తిరిగి కోర్టులో గెలుచుకొన్నవి పక్కా ఆధారాలు ఉన్నయిని బొబ్బిలి సీనియర్‌న్యాయవ్యాది గంటి గోపాలకృష్ణ శర్మ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. గొల్లపల్లి సర్వేనెంబర్633, సర్వే నెంబర్‌గల ఎనిమిది ఎకరాలు తిరిగి కోర్టులో గెలుచుకున్నారు. ఇలాంటి అవాస్తవాలు వాస్త వాలు చేయలేరని దీనిపై వీరిపై చట్టపరంమైన చర్యలుతీసుకొంటామని అన్నారు.

## పశుగ్రాసాల సాగుతో రైతులకు మేలు

చీపురుపల్లి, జనవరి 27 ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు జరుపుతున్న ఉపాధిహామీ పథకం ద్వారా బహువార్షిక పశుగ్రాసాల సాగు పైన రైతులు దృష్టి సారించి లాభాలు పొందాలని పశువైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.శారద అన్నారు. పశువైద్యాల శిబిరాల నిర్వహణలో భాగంగా సోమ వారం నాడు చీపురుపల్లి మండల కర్లాం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పది నుంచి 15 సెంట్లు భూములలో రైతులు పశుగ్రాసాన్ని పండించి ప్రభుత్వం నుంచి ఏడు వేల రూపాయలు నుంచి 32 వేల రూపాయల వరకు లబ్ది పొందగలరని ఆమె సూచించారు. వైద్య శిబిరంలో భాగంగా 590 పశువులకు, 130 దూడలకు, 800 గొర్రెలకు మేకలకు వైద్య చికిత్సలు అందజేయడంతో పాటు నట్టల నివారణ మందు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి పశువైద్యశాఖ అధికారులు ఎల్.వాసుదేవారావు, కర్లాం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కనీస పింఛను పెంపుదలను కోరుతూ 28న సదస్సు



నెల్లిమర్ల, జనవరి 27 ప్రభాతవార్త

ఈపిఎఫ్, రిటైర్డు వర్కర్స్‌పింఛను దార్ల సదస్సు జయప్రదం చేయాలని ఈపిఎఫ్ పింఛను దారుల సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన ఈపిఎఫ్ పింఛను దారుల సదస్సుపై కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుఉల రామారావు మాట్లాడుతూ ఈపిఎఫ్, రిటైర్డు కార్మికులకు కనీస పింఛను ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28న కెఎల్ పురం ప్రజా సంఘాల కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దేశ వ్యాప్తంగా ఈపిఎఫ్ 95 పించనుదారుల సంఖ్య 78లక్షల 49వేల మంది ఉన్నారని తెలిపారు.కనీస పించను పెంపుదలకు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో లేదని ఆయన ఆరోపించారు. కనీస పింఛనును 9000 రూపాయిలకు పెంపుదల చేయాలని ఆయన డిమాండ్ చేవారు. ఈ సదస్సుకు పింఛను దారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రామారావు కోరారు

## అసత్య ప్రచారాలు మానుకోండి : టిడిపి నేత కొండపల్లి కొండలరావు



గజపతినగరం, జనవరి 27 ప్రభాతవార్త

వైకాపా నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపి కొండపల్లి కొండలరావు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో లోకేష్ యువగళం పేరిట నిర్వహించిన పాద యాత్ర రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దావోస్ పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ విజయవంతంగా పూర్తిచేసుకుని భారీ పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చే విధంగా ఒప్పందాలు కుదుర్చుకున్నారని అన్నారు. నిరుద్యోగులకు భారీ ఉద్యోగ అవకాశాలు పరిశ్రమల ఏర్పాటు ద్వారా లభిస్తాయని అన్నారు. దీనిపై వైకాపా నేతలు ఆ పార్టీ పత్రిక అసత్య ప్రచారాలు చేస్తున్నదని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో గత ఐదేళ్లలో రాష్ట్రం సర్వనాశనఅయిందన్నారు. పారిశ్రామిక వేత్తలు జగన్మోహన్ రెడ్డిని చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహంచూపుతున్నారని అన్నారు. అరాచక అక్రమాలతో రాష్ట్రాన్ని వైకాప ప్రభుత్వం అస్థవ్యస్థం చేసిందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని ఏ ఒక్కరు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, గంట్యాడ బొండపల్లి మండల కమిటిల అధ్యక్షులు కొండపల్లి భాస్కర్‌నాయుడు, కోరాడ కృష్ణ, రాంజీరాజు, వైకుంఠం ప్రదీప్‌కుమార్,జి.గోవింద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషియన్స్ దినోత్సవం

చీపురుపల్లి, జనవరి 27 ప్రభాతవార్త :



అంతర్జాతీయ ఎలక్ట్రికల్ వర్కర్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల్లో గల ఎలక్ట్రిషన్స్, ప్లంబర్లు, బారీ ఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. గరివిడి పట్టణంలోని రైల్వే బ్రిడ్జి నుంచి చీపురుపల్లిలోని మూడు రోడ్ల కూడలి వరకు సుమారు వంద మంది ద్విచక్ర వాహనాల పైన ర్యాలీ నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన శ్రీ కనకదుర్గ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. సంఘ అద్యక్షుడు శ్రీహరి, నాగరాజు, కమిటీ మెంబర్లు రమేష్ పాల్గొన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' విజయం ప్రేక్షకులదే

## బాక్సాఫీస్ సంబరం ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ భీమవరంలో బాక్సాఫీస్ సంబరం ఈవెంట్ నిర్వహించింది. భారీగా హాజరైన అభిమానులు ప్రేక్షకులు సమక్షంలో ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు ఈ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు.

బాక్సాఫీస్ సంబరం ఈవెంట్‌లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. సంక్రాంతికి వస్తున్నాం..వచ్చాం, కొట్టాం. ఇదంతా మీదే. భీమవరం ప్రేక్షకులు ఎప్పుడూ నా గుండెల్లో వుంటారు. ఇది మంచి హిట్ సినిమా చేస్తున్నాం అనుకున్నాం. కానీ దిన్ని మీరు ట్రిపుల్ బ్లాక్ బస్టర్ చేసినందుకు థాంక్ యూ. వంద, రెండు వందలు, మూడు వందలు కోట్లు అంటున్నారు. ఇది మీరు ఇచ్చారు. ఈ సినిమా క్రెడిట్ అనిల్ అండ్ టీంకి దక్కుతుంది. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్‌కి థాంక్ యూ. ఇలాంటి ఎంటర్టైన్మెంట్ మళ్లీ రాదు. ఐశ్వర్య, మీనాక్షికి మరిన్ని హిట్లు రావాలని కోరుకుంటున్నారు. అందరి హీరో అభిమానులకు థాంక్ యూ. మీ ప్రేమ ఇలానే వుంటే మళ్లీ సంక్రాంతి వస్తాం. మరో బ్లాక్ బస్టర్ ఇస్తాం. నిర్మాతలు దిల్ రాజు అండ్ శిరీష్‌కి థాంక్స్. అందరికీ పేరుపేరునా థాంక్ యూ' అన్నారు.

డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. భీమ్స్ గోదారి గట్టు పాటతో ఈ సినిమా సందడి మొదలైయింది. ఈ సినిమా పెద్ద హిట్ అయితే చాలు అనుకున్నాం. కానీ సినిమాని మీరు ఎక్కడితో తీసుకెళ్లి పెట్టారు. ఇంత పెద్ద విజయాన్ని ఆడియన్స్‌కి బిగ్ థాంక్ యూ. ఎస్వీసి బ్యానర్ నా ఫ్యామిలీ. ఇది వారితో ఆరో సినిమా. దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. టీం అందరికీ థాంక్ యూ. మా విక్టరీ వెంకటేష్‌కి చాలా థాంక్. ఈ సినిమా క్రెడిట్ ఆయనే దక్కుతుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాం. నేను వెంకటేష్ అభిమానిని. ఆయన సినిమాకు చూసి విజల్స్ వేశాను. ఆయనలా జుట్టుపెంచుకున్నాను. ఆయన సినిమాకి డైరెక్టర్ చేయడం గ్రేట్ హానర్. థాంక్ యూ సార్. పద్మభూషణ్ అవార్డ్ అందుకొనున్న బాలయ్యకి మా సినిమా తరపున బిగ్ కంగ్రాట్స్. ఈ సంక్రాంతిని మర్చిపోలేను. మీ ఆశీస్సులతో కుదిరితే ఇంకో సంక్రాంతి వస్తా అన్నారు.

నిర్మాత శిరీష్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్ యూ వెరీ మచ్ అన్నారు.

హీరోయిన్ మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. సంక్రాంతి ఇంత పెద్ద గిఫ్ట్ ఊహించలేదు. ఈ సినిమాని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్‌కి థాంక్ యూ' అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా సక్సెస్ ఈవెంట్ భీమవరంలో చేసుకోవడం ఆనందంగా వుంది. వెంకటేష్ మిస్ అయ్యాను. ముఖ్యంగా, దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. అనిల్ గారికి బిగ్ థాంక్స్. ఈ విజయాన్ని మర్చిపోలేను' అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద సక్సెస్ ఫుల్ సినిమాలో నన్ను పార్ట్ చేసిన అనిల్‌కి వెంకటేష్‌కి దిల్ రాజుకి శిరీష్‌కి థాంక్ యూ. ఈ సినిమాలో పాటలు రాసిన రచయితలకు థాంక్. ఇందులో పాటలు పాడిన సింగర్స్‌కి ముఖ్యంగా వెంకటేష్‌కి థాంక్ యూ. ఈ సినిమాని ఇంత పెద్ద విజయాన్ని చేసిన అందరికీ థాంక్' అన్నారు. మూవీ టీం అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

# 'గాంధీ తాత చెట్టు' టీమ్‌కు

## గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఉపాసన అభినందనలు

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది.



ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ విడుదల చేశారు మేకర్స్. కాగా ఈ చిత్రం విడుదలై మంచి ప్రశంసలు దక్కించుకుంటుంది. సినిమా అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

మంచి సామాజిక సందేశంతో కూడిన ఈ చిత్రంలో లీడ్ రోల్ పోషించిన సుకృతి వేణి నటనకు అందరూ ఫిదా అయిపోతున్నారు. 13 ఏళ్ల అమ్మాయిగా గాంధీ పాత్రలో ఆమె సహజ నటనకు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీమ్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ఆయన సతీమణి ఉపాసనలు ఈ చిత్రం టీమ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. సుకృతికి ఆమె నటనకు వస్తున్న రెస్పాన్స్ పట్ల రామ్‌చరణ్, ఉపాసనలు అభినందనలు తెలియజేశారు. గాంధీ తాత చెట్టు టీమ్‌తో కాసేపు ముచ్చటించారు. రామ్‌చరణ్, ఉపాసనలను కలిసిన వారిలో చిత్ర సమర్పకురాలు తబితా సుకుమార్, దర్శకురాలు పద్మ, నిర్మాత సింధు, రాగ్‌మయూర్, భాను ప్రకాష్, నేహాల్ తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 3న 'కన్నప్ప' నుంచి ప్రభాస్ లుక్..



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా కన్నప్ప ప్రమోషన్స్‌లో టీం గేర్ పెంచేసింది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లతో ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్న కన్నప్ప చిత్రానికి సంబంధించిన అసలు సిసలు అప్డేట్ రాబోతోంది. ఈ మేరకు చిత్రయూనిట్ తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఫిబ్రవరి 3న డార్లింగ్ ప్రభాస్ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లో ప్రభాస్‌ను అలా కొద్దిగాచూపించి ఊరించారు. ఈ పోస్టర్ లోని త్రిశూలం, ప్రభాస్ చూపులు, నుదుట విబూదిని చూస్తుంటే ఈ లుక్ కన్నప్ప చిత్రానికే హైలెట్‌గా నిలిచేలా ఉంది. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ఆడియెన్స్ ముందుకు రాబోతోన్న సంగతి తెలిసిందే. కన్నప్ప చిత్రంలో అక్షయ్‌కుమార్, మోహన్‌లాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

# పద్మభూషణ్ ప్రకటించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బాలకృష్ణ

పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా, ఈ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు నందమూరి బాలకృష్ణ. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న అందరికీ ధన్యవాదాలు.నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న తోటి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాతలకు, పంపిణీదారులకు, ఎగ్జిబిటర్లకు, కుటుంబ సభ్యులకు, యావత్ చలనచిత్ర రంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వర్గీయ నందమూరి తారక రామారావు నుండి ఆయన వారసుడిగా నేటి వరకు నా వెన్నంటి ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న నా అభిమానులకు, నాపై తమ విశేష ఆధారాభిమానాలు కురిపిస్తున్న అశేష ప్రేక్షక లోకానికి సదా రుణపడి ఉండగలనని తెలియజేస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా పద్మ అవార్డు గ్రహీతలందరికీ కూడా అభినందనలు తెలిపారు.





ఐశ్వర్య మేనన్

# 'హిట్ ది థర్డ్ కేస్'

## రిపబ్లిక్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్ : ది థర్డ్ కేస్, రిపబ్లిక్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని యూనిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ వేగంగా సాగుతోంది. పోస్టర్‌లో నాని నిటారుగా నిలబడి భారత జెండాకు సెల్యూట్ చేస్తూ, చేతిలో తుపాకీ పట్టుకుని, సైనిక సిబ్బంది పక్కన ఉన్నట్లు కనిపిస్తుంది. అతని రగ్గడ్ గడ్డంతో ఇంటెన్స్ లుక్‌లో కనిపించడం ఆకట్టుకుంది. ఇది సినిమాలోని యాక్షన్, దేశభక్తి బ్యాక్ డ్రాప్‌ని సూచిస్తుంది. ఈ పోస్టర్ రిపబ్లిక్ డే స్ఫూర్తికి తగిన ట్రిబ్యూట్ గా నిలిచింది.

ఈ చిత్రంలో నానికి జోడీగా శ్రీనిధి శెట్టి కథానాయిక పాత్రలో నటించింది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. హిట్ 3 మే 1, 2025న థియేటర్లలోకి రానుంది.

తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్) సౌండ్ మిక్స్: సురేన్ జీ, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాధవు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు. ఎస్ఎఫ్ఎక్స్, : సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ ఎక్స్‌డిటిఎమ్, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్.రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# త్రివిధ దళాల కుటుంబాల కోసం ముందడుగు వేసిన విష్ణు మంచు..



మోహన్‌బాబు విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలర్ శ్రీ విష్ణు మంచు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ బలగాల త్యాగాలను గౌరవించే లక్ష్యంతో ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా ప్రకటించారు. త్రివిధ దళాలలో పని చేస్తున్న తెలుగు వారిని గౌరవించుకునేందుకు, వారి పిల్లలకు 50 స్కాలర్‌షిప్‌ను అందించబోతున్నట్టుగా విష్ణు మంచు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు మాత్రమే పరిమితం కాకుండా భారతదేశంలోని అన్ని తెలుగు కుటుంబాలకు వర్తించనుంది. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో అందించే అన్ని కోర్సులకు ఈ స్కాలర్‌షిప్‌లను అందించనున్నారు.

ఈ మేరకు విష్ణుమంచు మాట్లాడుతూ, మన దేశాన్ని రక్షించడానికి సైనికులు ఎన్నో త్యాగాలు చేస్తారు. వారి సేవలకు గౌరవ సూచికంగా, వారికి కృతజ్ఞతలు తెలియజేసే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాను. దేశానికి నిస్వార్థంగా సేవ చేసే వారి సంక్షేమానికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాను. ఇతర విశ్వవిద్యాలయాలు, సంస్థలకు మా నిర్ణయం స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.

సమాజానికి తిరిగి అందించాలనే లక్ష్యంతో విష్ణు మంచు ఈ మహత్కర కార్యానికి శ్రీకారం చుట్టారు. ఇదే కాకుండా దాదాపు రెండేళ్ల క్రితం తిరుపతిలో 120 మంది అనాథ పిల్లలను విష్ణు మంచు దత్తత తీసుకున్నారు. వారందరికీ మెరుగైన విద్య, వైద్యం అందేలా విష్ణు మంచు అన్ని ఏర్పాట్లను చేశారు. ఇక ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఇలా సైనికుల పిల్లలకు యాభై శాతం స్కాలర్ షిప్‌ను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించి తన గొప్ప మనసును చాటుకున్నారు.

# 'విడి 14' సెట్ వర్క్ ప్రారంభం..



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ 'వీడీ 14'. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. 'వీడీ 14' సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కంప్లీట్ చేసుకుంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతున్నారు. ఈ రోజు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా సెట్ వర్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు రాహుల్ సంకృత్యన్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'వీడీ 14' సెట్ వర్క్ ప్రారంభించాం. బ్రిటీష్ పాలన కాలం నేపథ్యంగా వచ్చిన చిత్రాల్లో ఇప్పటిదాకా ఎవరూ తెరకెక్కించని కథాంశంతో 'వీడీ 14' ఒక పవర్ ఫుల్ మూవీగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభిస్తాం. అన్నారు.

19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. త్వరలో 'వీడీ 14' చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. నటీనటులు: విజయ్ దేవరకొండ, తదితరులు.

28-1pg10.qxd:28-1pg10.qxd 1/1/02 6:25 AM Page 1






# ఒకే ఓవర్లో అత్యధిక రన్స్

## టీమిండియాలో పరుగుల హీరోలు.. ఈ జాబితాలో అగ్రస్థానంలో శ్రేయస్




**ఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా బౌలర్లలో భారత బ్యాట్స్‌మెన్స్ భయం కనిపిస్తోంది. వన్డే క్రికెట్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్స్ ఎప్పుడూ ఎన్నో రికార్డులు సృష్టిస్తూనే ఉంటారు. వన్డేల్లో పరుగుల కురిపించే ఎందరో బ్యాటర్లు ఉన్నారు. అయితే, వన్డే ఫార్మాట్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్స్‌గా పలువురు రికార్డులకెక్కారు. ఈ జాబితాలో స్టార్ ప్లేయర్లు కూడా ఉన్నాయి. టీమిండియా బ్యాట్స్‌మెన్‌లో ఒకే ఓవరల్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో శ్రేయస్ అయ్యర్, సచిన్ టెండూల్కర్, జహీర్ ఖాన్, వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నారు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. 2019లో విశాఖపట్నం వన్డేలో వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ ఈ ఘనత సాధించాడు. రోస్టన్ చేజ్ వేసిన ఒక ఓవర్లో శ్రేయాస్ అయ్యర్ 31 పరుగులు చేశాడు. అందులో అతను 4 సిక్సర్లు, ఒక ఫోర్ కొట్టాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్ 32 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అలాగే అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసినవారిలో సచిన్ టెండూల్కర్ రెండో స్థానంలో ఉన్నాడు. సచిన్ 1999లో న్యూజిలాండ్‌తో హైదరాబాద్ వన్డేలో క్రిస్ డ్రమ్ వేసిన ఒకే ఓవర్‌లో ఫోర్లు, సిక్స్‌లు కొట్టి 28 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో సచిన్ 150 బంతుల్లో 186 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇక వన్డే క్రికెట్‌లో ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన టీమిండియా ప్లేయర్లలో జహీర్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. 2000లో జోధ్‌పూర్ జరిగిన వన్డే మ్యాచ్‌లో జింబాబ్వేపై జహీర్ ఖాన్ ఈ ఘనత సాధించాడు. హెన్రీ ఒలంగా వేసిన ఒక ఓవర్‌లో జహీర్ ఖాన్ 4 సిక్సర్లు బాది మొత్తం 27 పరుగులు చేశాడు. జహీర్ ఖాన్ ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడిగా పేరుగాంచాడు. కాగా వీరేంద్ర సెహ్వాగ్ ప్రపంచంలోని గొప్ప బ్యాట్స్‌మెన్‌గా పేరుగాంచాడు. అతను ప్రపంచంలోని ప్రతి మైదానంలో పరుగులు సాధించాడు. అతను చాలా దూకుడుగా బ్యాటింగ్ చేసేవాడు. ఒక ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన వారిలో వీరేంద్ర సెహ్వాగ్ నాలుగో స్థానంలో ఉన్నాడు. అతను శ్రీలంకపై ఒక ఓవర్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 పరుగులు చేశాడు. అతను 2005 సంవత్సరంలో కొలంబో మైదానంలో ఈ చరిష్మా చేశాడు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ స్టార్ సినర్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 టైటిల్‌ను యానిక్ సినర్ సాధించాడు. దీంతో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవడంలో సఫలమయ్యాడు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ ర్యాంక్ యానిక్ సినర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ మధ్య పురుషుల



ఫైనల్ మ్యాచ్ జరిగింది. యానిక్ సినర్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టైటిల్‌ను కూడా కాపాడుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గత రెండు వారాలుగా ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, ఇది అతని ఆటపై ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ మ్యాచ్‌లో యానిక్ సినర్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు ఘోర పరాజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో యానిక్ సిన్నర్ 63, 76 (4), 63తో వరుస సెట్లలో విజయం సాధించాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ మ్యాచ్ 2 గంటల 42 నిమిషాల పాటు సాగింది. గత 13 నెలల్లో యానిక్ సిన్నర్ తన మూడవ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. దీనికి ముందు, అతను యూఎస్ ఓపెన్ 2024, చివరి ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో కూడా గెలిచాడు. మరోవైపు ప్రపంచ నంబర్2 అలెగ్జాండర్ జ్వెరెవ్ మరోసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకోలేకపోయాడు. అలెగ్జాండర్ జ్వెరెవ్ 2015 నుంచి గ్రాండ్ స్లామ్ ఆడుతున్నాడు. ఈ కాలంలో అతను 3 సార్లు ఫైనల్స్‌కు చేరుకోవడంలో విజయం సాధించాడు. అయితే, ప్రతిసారీ ఓటమిని చవిచూడాల్సి వస్తోంది. ఈసారి ఫైనల్ చేరేందుకు జ్వెరెవ్ పెద్దగా ఇబ్బంది పడాల్సిన పనిలేదు. సెమీఫైనల్స్‌లో, అతను నోవాక్ జొకోవిచ్ సవాలును ఎదుర్కొన్నాడు.




# ఐసిసి వన్డేలో.. స్మృతి, బుమ్రాకు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు



**ఢిల్లీ:** భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానాకు ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024అవార్డు దక్కింది. అలాగే ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్-2024గా జస్ప్రీత్ బుమ్రా ఎంపికయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి సోమవారం వీటి వివరాలను ప్రటకన చేసింది. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో స్మృతి కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో స్మృతి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13 వన్డేల్లో 747 రన్స్ చేసిందామె. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమోంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షి ణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 30 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. ఇక పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ఐసీసీ మెన్స్ టెస్టు క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది. స్వదేశీతో పాటు విదేశీ పిచ్‌లపై 20204లో బుమ్రా సత్తా చాటాడు. తన స్పీడ్ బౌలింగ్‌తో భారత్‌కు కీలక విజయాలను అందించాడు. 2024లో అతను 13 టెస్టు మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లను తీసుకున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని మళ్లీ టెస్టులు ఆడిన బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 31 ఏళ్ల బుమ్రా గత ఏడాది 14.92 సగటుతో వికెట్లు తీసుకున్నాడు. ఐసీసీ తన ప్రెస్ రిలీజ్‌లో బుమ్రా బౌలింగ్ రికార్డులను విశేషంగా మెచ్చుకున్నది. ఇంగ్లండ్, బంగ్లాదేశ్‌తో జరిగిన స్వదేశీ సిరీస్‌లో భారత జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లోనూ అతను అత్యధికంగా వికెట్లను తీశాడు.

# పాక్ గడ్డపై విండీస్ తొలి విక్టరీ

**ఢిల్లీ:** ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. ఈ విజయం విండీస్ క్రికెట్ చరిత్రలో చారిత్రక విజయం. 21వ శతాబ్దం లో పాక్ గడ్డపైఆ జట్టుకు ఇది తొలి టెస్ట్ విజయం. విండీస్ చివరిసారి 1990లో పాకిస్తాన్ గడ్డపై టెస్ట్ విజయం సాధించింది. మళ్లీ 35 ఏళ్ల తర్వాత విండీసస్ వారి సొంత గడ్డపై పాక్‌ను మట్టి కరిపించింది. వెస్టిండీస్ 255 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ 133 పరుగులకే ఆలౌటై ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. స్పిన్నర్లు గోమెల్ వారికన్ (5/27), కెవిన్ సింక్లెయిర్ (3/61), గుడకేశ్ మోటీ (2/35) పాకిస్తాన్ పతనాన్ని శాసించారు. పాక్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ చేసిన 31 పరుగులే అత్యధికం కాగా, మొహమ్మద్ రిజ్వాన్ (25), కమ్రా న్ గులా మ్ (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ అఘా (15) రెండంకెల స్కోర్లు చేశారు. మూడో రోజు ఆట ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే మ్యాచ్ ముగిసింది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి పాక్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 76 పరుగులుగా ఉండింది. మూడోరోజు ఆట తొలి సెషన్లోనే పాక్ మిగిలిన 6 వికెట్లు కోల్పోయింది. విండీస్ స్పిన్నర్లు



పాక్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. అంతకుముందు విండీస్ రెండో ఇన్నింగ్స్లో 244 పరుగులకు ఆలౌటైంది. బ్రాత్‌వైట్ (52) అర్ధ సెంచరీతో రాణించాడు. అమీర్ జాంగూ (30) ఓ మోస్తరు స్కోర్ చేయగా, చివరి వరుస బ్యాటర్లు టెవిన్ ఇమ్లాచ్ (35), కెవిన్ సింక్లెయిర్ (28), గుడకేశ్ మోటీ (18), గోమెల్ వారికన్ (18) రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో సాజిద్ ఖాన్, నౌమన్ అలీ తలో 4 వికెట్లు, కషిఫ్ అలీ, అబ్రార్ అహ్మద్ చెరో వికెట్ దక్కించుకున్నారు. తొలి రోజు ఆటలోనే ఇరు జట్లు తమ తమ తొలి ఇన్నింగ్‌ను ముగించాయి.తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 163 పరుగులకే ఆలౌట్ కాగా, పాకిస్తాన్ 154 పరుగులకే కుప్పకూలింది.



# ఒడిశా వారియర్స్ ఛాంపియన్

## రన్నరప్‌గా సూర్మా హాకీ క్లబ్

**ఢిల్లీ:** మహిళా క్రీడాకారిణుల కోసం తొలిసారి నిర్వహించిన మహిళల హాకీ ఇండియా లీగ్ (డబ్ల్యూ హెచ్ఐఎల్) టోర్నమెంట్లో ఒడిశా వారియర్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. రాంచీలో జరిగిన ఫైనల్లో నేహా గోయల్ సారథ్యంలోని ఒడిశా వారియర్స్ 21 గోల్స్ తేడాతో జేఎస్‌డబ్ల్యూ సూర్మా హాకీ క్లబ్ జట్టును ఓడించింది. రుతుజా దాదా సోపిసాల్ (20వ, 56వ నిమిషాల్లో) రెండుగోల్స్‌చేసి ఒడిశా వారియర్స్ విజయంలో కీలకపాత్ర పోషించింది. సలీమా టెటె కెప్టెన్సీలో ఆడిన సూర్మా క్లబ్ జట్టుకు పెన్నీ స్క్విబ్ ఏకైక గోల్ అందించింది. విజేతగా నిలిచిన ఒడిశా వారియర్స్ జట్టుకు రూ.1 కోటి 50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. రన్నరప్ సూర్మా క్లబ్ జట్టు కు రూ.1 కోటి ప్రైజ్‌మనీదక్కింది.మూడోస్థానంలో నిలిచిన ప్రాచి రార్‌బెంగాల్ టైగర్స్ జట్టు రూ.50 లక్షల ప్రైజ్ మనీ లభించింది. కాగా బెస్ట్ గోల్‌కీపర్ ఆఫ్ ద టోర్నీఅవార్డు సవితాపూనియా (సూర్మా హాకీక్లబ్),అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ పురస్కారం సోనమ్ (సూర్మా హాకీక్లబ్), ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు జ్యోతి (సూర్మా హాకీ క్లబ్) గెల్చుకున్నారు. 5 గోల్స్‌చొప్పున సాధించినయిబ్బీ జాన్సెన్(ఒడిశావారియర్స్), చార్లోటి ఎంగ్లెబెర్ట్ (సూర్మా హాకీక్లబ్) టోర్నీ టాప్ స్కోరర్స్‌గా నిలిచారు.

# ఐపిఒకు డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్

**ముంబై, జనవరి 27:** ఐకేర్ సర్వీస్ ప్రొవైడర్ కంపెనీ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)ను ప్రకటించింది. టెమాసెక్ హోల్డింగ్స్ అండ్ టిపిజి సపోర్ట్‌తో ఈ కంపెనీ ఐపిఒ 29 జనవరి 2025న ఓపెన్ కానుంది అలాగే 31 జనవరి 2025న ముగుస్తుంది. ఇందుకోసం ఒక్కో షేరు ధర రూ.382 నుంచి రూ.402గా నిర్ణయించారు. యాంకర్ బుక్ భాగాన్ని జనవరి 28న ప్లాన్ చేసినట్లు తెలిపాయి. ఈ ఐపిఒ మొత్తం సైజ్ దాదాపు రూ.3,027 కోట్లు, ఇందులో రూ.300 కోట్ల కొత్త ఇష్యూ ఇంకా రూ.2,727.26 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. ఒఎఫ్ఎస్ కింద ప్రమోటర్లు ఇంకా వాటాదారులు ఆర్వాన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్లైమోర్ ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) ప్రైవేట్ లిమిటెడ్ అండ్ హైపెరియన్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్లను విక్రయిస్తాయి. కొత్త ఇష్యూ ద్వారా సమీకరించిన రూ.195 కోట్లను లోన్ తిరిగి చెల్లించేందుకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం అండ్ ఇతర కంపెనీలను కొనుగోలు చేసేందుకు ఉపయోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ ఆదాయాన్ని రూ.1,332.15 కోట్లు ఇంకా నెట్ ప్రాఫిట్ రూ. 95.05 కోట్లుగా నివేదించింది. ఐకేర్ రంగంలో కంపెనీ బలమైన ఉనికిని కొనసాగిస్తున్నట్లు ఈ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఐపిఒ కింద వేలం వేయడానికి కంపెనీ అర్హతగల ఉద్యోగులకు కూడా అవకాశం ఇచ్చింది. యాంకర్ (పెద్ద) పెట్టుబడిదారుల వేలం ప్రక్రియ జనవరి 28న ప్రారంభమవుతుంది, అంటే ప్రధాన ఇష్యూకి ఒక రోజు ముందు. కోటక్ మహీంద్రా కేపిటల్, జెఫరీస్, మోర్గాన్ స్టాన్లీ అండ్ మోతీలాల్ ఓస్వాల్ డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఇష్యూకి మర్చంట్ బ్యాంకర్లుగా ఉన్నారు.




# తగ్గిన పొదుపు..స్టాక్ మార్కెట్ కుదుపు: ఈక్విటీ సంక్షోభం

**ముంబై, జనవరి 27:** సునామీలా ముంచే స్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబ డులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక దాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో క్షీ ణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలత లుంటే అప్పుచేసయినా పప్పు కూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది? ఇన్వెస్టర్లను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షల కోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్ల ధమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద మటాష్. అమెరికా సుంకాల భయా నికి తోడు నెగెటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంప మొచ్చినట్లు



ఊగిపోతోంది. ఆ మధ్య కొత్త వైరస్ వార్తలొచ్చా యో లేదో కొన్నిరోజులు పడుతూనే ఉంది. కేవలం ఇండియా లోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తు న్నాయి. ఈ మధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షి ణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా, ఇన్వెస్టర్లకు ధైర్యం సరిపోవడం లేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకున్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్ల దాకా ఉపసంహరించుకున్నారు. డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరుగు తుండటంతో అమెరికా మార్కెట్ వైపు చూస్తున్నారు విదేశీ ఇన్వెస్టర్లు. పసిడి మార్కెట్ అన్నా పచ్చగా ఉందా అంటే.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తగ్గిపోతున్నాయి. పెరుగుట పెరుగుట కొరకే అన్నట్లు దూసుకుపోతోంది బంగారం రేటు. చూస్తుంటే తులం బంగారం రేటు లక్ష య్యేలా ఉంది. ఇప్పట్లో పసిడి సామాన్యులకు అందుబాటు వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ట్రంప్ గెలవగానే తగ్గుముఖం పట్టిన బంగారం, ఆయన ప్రమాణ స్వీకారం తర్వాత కూడా భారీ ర్యాలీ కొన సాగిస్తోంది. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలతో డాలర్ బలపడటంతో, బంగారం ధరలు తగ్గొచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. పెట్టుబడికన్నా అలంకరణకే పసిడిని వినియోగిస్తాం మనం. దీంతో రేటు తగ్గినప్పుడు చూసుకుందామనో, ఉన్న బడ్జెట్‌తో వచ్చినంతే కొందామనే ధోరణి కూడా గోల్డ్‌మార్కెట్‌ని ప్రభావితం చేస్తోంది. పోనీ రియల్ ఎస్టేట్ అయినా రొమ్మువిరుచుకుని నిలబడిందా అంటే అదీ సోసోనే.

# వాణిజ్యం

## ఇ-ఆధార్, ఎం-ఆధార్ ఉపయోగాలు!


**ముంబై, జనవరి 27:** భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డులను జారీ చేస్తోంది. భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ అత్యంత ముఖ్యమైన గుర్తింపు కార్డుగా పరిగణించబడుతుంది. ఆధార్ లేకుండా చాలా పనులు చేయలేని పరిస్థితి. అటువంటి ముఖ్యమైన పత్రాలలో ఆధార్ ఒకటి కాబట్టి, దాని గురించి కొన్ని ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకోవడం అవసరం. ఆ విధంగా ఇ ఆధార్, ఎం ఆధార్ అంటే ఏమిటో, వాటిని దేనికి ఉపయోగిస్తున్నారో వివరంగా చూద్దాం. ఇ-ఆధార్ అనేది మనం ఉపయోగించే ఆధార్ కార్డు ఎలక్ట్రానిక్ కాపీ తప్ప మరొకటి కాదు. మనం ఆధార్ కార్డులను మన చేతుల్లో పట్టుకున్నప్పుడు, అదే ఆధార్‌ను ఎలక్ట్రానిక్ కాపీగా ఉపయోగించడం ఈ ఇ-ఆధార్ కార్డ్. ఈ ఇ-ఆధార్ కార్డులను




యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ నుండి సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందుకే మీరు యుఐడిఎఐ వెబ్‌సైట్ నుండి ఆధార్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే మీకు పిడిఎఫ్ ఫార్మాట్‌లో ఆధార్ కార్డ్ లభిస్తుంది. మీరు అన్‌లాక్ చేయడానికి ప్రయత్నించిన ప్రతిసారీ పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా మాత్రమే ఇది అన్‌లాక్ చేయబడుతుంది. ఈ విధంగా, మీరు మీ ఆధార్‌కార్డును మరొకరు ఉపయోగించకుండా నిరోధించవచ్చు. ఈ ఇ-ఆధార్‌లో ఆధార్ కార్డ్‌లో ఉన్నట్లుగా మొత్తం సమాచారం ఉండదు. ముఖ్యంగా ఆధార్‌లోని 12 అంకెలలో 4అంకెలు మాత్రమే కనిపిస్తాయి. ఆధార్‌ను స్కాన్ చేయడం ద్వారానే ఇతర వివరాలు వెల్లడవుతాయి. ఎం ఆధార్ అనేది స్మార్ట్‌ఫోన్‌లలో అందుబాటులో ఉన్న యాప్. ఈ యాప్ వినియోగదారులకు ఆధార్ కార్డుకు సంబంధించిన అనేక ముఖ్యమైన సేవలను అందిస్తుంది. వినియోగదారులు దీన్ని ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఈ ఆధార్ యాప్‌ని ఉపయోగించి వినియోగదారులు తమ బయోమెట్రిక్ వివరాలను లాగ్ చేయవచ్చు.

# బడ్జెట్‌పైనే డ్రైఫ్రూట్ వ్యాపారుల నజర్!

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారతదేశంలో కరోనా తర్వాత ప్రజల్లో ఆరోగ్య అభిలాష పెరగడంతో డ్రైఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. అయితే డ్రైఫ్రూట్స్ ఎక్కువ భాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ ఉంటారు. అయితే ఇటీవల దేశంలోని డ్రై ఫ్రూట్స్ వ్యాపా రుల సంస్థ అయిన నట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎఫ్‌సీ) ఇటీవల వాల్‌నట్‌లపై కిలో ప్రాతిపదికన దిగుమతి సుంకాన్ని హేతుబద్ధం చేయాలని, జీఎస్టీను 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరింది. దాని ప్రీబడ్జెట్ ప్రతిపాదనలలో సెక్టార్ కోసం ప్రొడక్షన్‌లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరింది. భారత దేశానికి సంబంధించిన డ్రై ఫ్రూట్ మార్కెట్ 18 శాతం వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) వద్ద పెరుగుతోంది. 2029నాటికి యూఎస్‌డీ 12 బిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. దేశంలో మొత్తం వాల్‌నట్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా కశ్మీర్‌లోనే జరుగుతోంది. ఈ దృష్ట్యా ప్రస్తుతం 100 శాతం దిగుమతి సుంకం ఉన్నప్పటికీ స్థానిక రైతులను రక్షి ంచాల్సిన అవసరం ఉందని ఎన్‌డీఎఫ్సీ అధ్యక్షుడు గుంజన్ వి జైన్ తెలిపారు. ఫిబ్రవరి 1114 వరకు ముంబైలో జరగనున్న మేవా ఇండియా ట్రేడ్ షోకు సంబంధించిన రెండో ఎడిషన్‌ను ప్రకటించిన జైన్ ఆధారిత పన్నుకు బదులుగా వాల్‌నట్‌లపై కిలోకిలో దిగుమతి సుంకాన్ని కోరాలని నిర్ణయించా మని వివరించారు. వాల్‌నట్‌పై దిగుమతి సుంకాన్ని కిలోకు రూ.150గా నిర్ణయించాలని కౌన్సిల్ సూచించింది. బాదం పప్పుపై కిలోకు రూ.35 రేటుతో చేయాలని కోరింది. ప్రస్తుతం, భారతదేశం దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి చిలీ, యూఎస్ఏ నుంచి వాల్‌నట్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉంది. వాల్‌నట్‌లు, ఇతర డ్రై ఫ్రూట్స్‌లో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్పత్తి ప్రాంతాలను విస్తరించేందుకు సబ్సిడీలను పెంచాలని కూడా కౌన్సిల్ అభ్యర్థించింది. ఎన్‌డీఎఫ్‌సీ నట్స్‌పై 18 శాతం నుంచి 5 శాతానికి వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించాలని డిమాండ్ చేసింది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ తగ్గింపును ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ కౌన్సిల్ చిన్న, మధ్య తరహా ఆపరేటర్లను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి అనుసంధాన పథకాన్ని అమలు చేయాలని ప్రతిపాదిస్తుంది.




# వజ్రాల మార్కెట్‌కు ఊతం..

**న్యూఢిల్లీ, జనవరి 27:** భారత దేశంలో వజ్రాల మార్కెట్‌లో తగ్గుతున్న ఎగుమతులు, ఉద్యోగ నష్టాలను ఎదుర్కొంటున్న ఈ రంగాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ఏప్రిల్‌లో ఈ పథకం అమల్లోకి రానుంది. ఈ పథకం ఎగుమతిదారులకు పలు ప్రోత్సాహకాలను అందిస్తుంది. డీఐఏ స్కీమ్ 1/4 క్యారెట్ (25 సెంట్లు) కంటే తక్కువ ఉండే సహజ కట్, పాలిష్ చేసిన వజ్రాలను సుంకం రహితంగా దిగుమతి చేసుకోవచ్చు. ఎగుమతిదారులు కనీసం 10 శాతం యాడ్ ఆన్ అవసరాన్ని తీర్చగలరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలుపుతుంది. వార్షిక ఎగుమతి ఆదాయం 15 మిలియన్ల డాలర్లకు మించి ఉన్న టూ స్టార్ ఎగుమతి సంస్థలు, అంతకంటే ఎక్కువ ఉన్న సంస్థలు మాత్రమే ఈ ప్రయోజనాలను పొందవచ్చు. స్థానిక ప్రాసెసింగ్ తప్పనిసరి అయిన బోట్స్‌వానా, నమీబియా, అంగోలా వంటి వజ్రాలు అధికంగా ఉన్న దేశాల్లో కనిపించే గ్లోబల్ బెనిఫిసియేషన్ పద్ధతుల్లో భారత్‌ను నిలిచేలా చేస్తుందని చెబుతున్నారు. వజ్రాల వ్యాపారంలో అగ్రగామిగా ఉన్న భారతదేశం ప్రపంచంలోని 90% వజ్రాలను ప్రాసెస్ చేస్తుంది. అయినప్పటికీ ఈ మైనింగ్ దేశాల నుండి పెరుగుతున్న పోటీ, పెరుగుతున్న వ్యయాలు, ప్రపంచ ఆర్థిక అనిశ్చితితో పాటు, ఈ రంగాన్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించింది. డీఐఏ స్కీమ్ ఈ సవాళ్లను భారతీయ డైమంటెయిర్‌లకు ఒక లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కంపెనీలు విదేశాలకు తమ కార్యకలాపాలను మార్చకుండా ఉండేలా ఈ స్కీమ్ ఉపయోగపడుతుందని వివస్తున్నారు. ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, కటింగ్, పాలిషింగ్ టెక్నిక్‌లలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశపు వజ్రాల పరిశ్రమను మారుస్తుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ ఎగుమతిదారులకు మద్దతు ఇవ్వడమేకాకుండా ప్రపంచ అగ్రగామిగా భారతదేశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



ముఖ్యంగా ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహంతోపాటు ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందని వివరిస్తున్నారు. భారత దేశం ఎక్కువగా యూఎస్, హాంకాంగ్, యూఏఈతో సహా అనేక దేశాలకు వజ్రాలు, వజ్రాభరణాలను ఎగుమతి చేస్తుంది. భారత దేశ వజ్రాలు, వజ్రాభరణాల ఎగుమతులు 2024 ఆర్థిక సంవత్సరంలో మూడేళ్లకనిష్టస్థాయికి తగ్గాయి. అమెరికా, చైనా వంటి కీలక మార్కెట్ల నుంచి డిమాండ్ తగ్గడమే ఇందుకుకారణమని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.